జన్మభూమి వినతులకు తక్షణ పరిష్కారం


అవసరమైతే రేయింబవళ్లు పనిచేయండి

ఉత్తమ ప్రతిభ చూపిన అధికారులకు బహుమతులు

విశాఖ నుంచి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వీడియో కాన్ఫరెన్స్

- మెయిన్ ఎడిషన్





మోడల్ స్కూల్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం


ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి

తేగాడ (కశింకోట), జనవరి4 : మండలంలోని తేగాడ మోడల్ స్కూల్‌లో ఆరో తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి గురువారం తెలిపారు. ఈ నెల 10 నుంచి 16వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఏప్రిల్ 8న ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. మెరిట్ జాబితాను ఏప్రిల్ 16న, ఎంపికైన వారి జాబితాను 18న ప్రకటిస్తామన్నారు. ఏప్రిల్ 20, 22 తేదీల్లో సర్టిఫికెట్లను పరిశీలించనున్నట్లు చెప్పారు. జూన్ 12న తరగతులు ప్రారంభమౌతాయన్నారు. మరిన్ని వివరాలకు 81860 69433, 92932 44303 నంబర్లలో సంప్రదించాల్సిదిగా కోరారు.

జాతీయ రహదారిలో సౌరశక్తితో బ్లింకర్ల ఏర్పాటు

ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక చర్యలు


జలగలమదుం జంక్షన్‌లో ఏర్పాటైన బ్లింకర్లు

అనకాపల్లి టౌన్, జనవరి 4 : జాతీయ రహదారిలో వాహనాల వేగానికి కళ్లెం వేసేందుకు, ప్రమాదాల నివారణకు అనకాపల్లి ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా బ్లింకర్లు ఏర్పాటు చేశారు. విద్యుత్ సౌకర్యం అందుబాటులో లేకపోవడంతో సోలార్ సిస్టమ్ సహాయంతో వీటిని అమర్చారు. జాతీయ రహదారిలోని ఉమ్మలాడ జంక్షన్, తోటాడ జంక్షన్, జలగలమదుం జంక్షన్‌లలో వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు ఈ బ్లింకర్లు ఏర్పాటు చేశారు.

7న ఆంధ్రా బాడీ లిఫ్టింగ్ పోటీలు

విశాఖపట్నం (స్పోర్ట్సు), జనవరి 4: ఆంధ్రా బాడీ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల ఏడో తేదీన నగరంలోని వేమన మందిరంలో కిలాని అప్పలనారాయణ స్మారక ఓపెన్ ఆంధ్రా బాడీ లిఫ్టింగ్ పోటీలు నిర్వహించనున్నట్టు ఆంధ్రా బాడీ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ఎస్.శివ శంకర్ తెలిపారు. సీనియర్ కేటగిరిలో 55 నుంచి 85 కిలోలు పైబడిన క్రీడాకారులకు ఎనిమిది గ్రూప్‌లుగా పోటీలు జరుగుతాయన్నారు. మాస్టర్స్ కేటగిరిలో 40 నుంచి 55 ఏళ్లు పైబడిన వారికి నాలుగు గ్రూప్‌లలో పోటీలుంటాయని పేర్కొన్నారు. ఔత్సాహికులు దరఖాస్తుతో పాటు వయస్సు ధ్రువీకరణ పత్రాన్ని లేదా ఆధార్ జత చేయాల్సి ఉంటుందన్నారు.

టీడీపీలో టికెట్ల వేడి

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

జిల్లాలో చలి వణికిస్తోంది. రాజకీయ పరిణామాలు మాత్రం వేడి పుట్టిస్తున్నాయి. రాష్ట్ర మానవ వనరుల శాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు గురువారం చోడవరంలో చేసిన ప్రకటన రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు కుటుంబాన్ని పరామర్శించడానికి గురువారం అక్కడికి వెళ్లిన మంత్రితో విలేఖరులు మాటలు కలిపారు. ఈసారి ఎన్నికల్లో విజయనగరం నుంచి పోటీ చేస్తారట కదా? అంటూ ఓ విలేఖరి ప్రశ్నించగా...చోడవరంలో చేయకూడదా? అంటూ మంత్రి గంటా నవ్వుతూ ఎదురు ప్రశ్నించారు. ఆ సమాధానానికి ఆయన అనుచరులు చప్పట్లతో హర్షం వ్యక్తంచేశారు. ఇది జిల్లా అంతటా పాకడంతో చర్చ మొదలైంది. ఇక్కడ ప్రస్తావించాల్సిన విషయం ఏమిటంటే...గంటా కుమారుడు రవి తేజ కూడా గతంలో ఇలాంటి ప్రకటనే చేశారు. తాను రాజకీయాల్లోకి వస్తానని, తండ్రికి ఎక్కువ మంది అభిమానులున్న చోడవరం నుంచి పోటీచేస్తానని ప్రకటించారు. ఇప్పుడు మంత్రి గంటా కూడా చోడవరం నుంచి పోటీ చేసే ఆలోచన వున్నట్టు తన మాటల ద్వారా చూచాయిగా వెల్లడించినట్టయింది. అలాగైతే భీమిలి నియోజకవర్గం నుంచి ఆయన మారక తప్పదు. ఏ కారణాలతోనైనా భీమిలి సీటు ఖాళీ అయితే ఎంపీ అవంతి శ్రీనివాసరావు వచ్చే ఎన్నికల్లో అక్కడి నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇటీవల నూతన సంవత్సరంగా సందర్భంగా ఆయన అనుచరులు, అభిమానులు నియోజకవర్గంలో భారీగా ఫ్లెక్సీలు ఏర్పాటుచేశారు. ఒకవైపు మంత్రి గంటా, మరోవైపు ఎంపీ అవంతి శ్రీనివాసరావు ఫొటోలు వేశారు. ఎంపీ శ్రీనివాస్ కూడా జనవరి ఒకటిన భీమిలి వెళ్లి అనుచరులందరినీ కలిశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన గతంలో భీమిలి ఎమ్మెల్యేగా చేయడం వల్ల ఆ అభిమానంతో ఫ్లెక్సీలు వేశామని అభిమానులు చెబుతున్నా...లోలోపల ఎవరి ఏర్పాట్లు వారు చేసుకుంటున్నట్టు అర్థమవుతోంది. ఈ వ్యవహారాలన్నీ చూస్తుంటే...అధికార పార్టీ తెలుగుదేశంలో ఎన్నికల ఫీవర్ అప్పుడే వచ్చేసిన సూచనలు కనిపిస్తున్నాయి. నాయకులు నియోజకవర్గాలను ఎంపిక చేసుకునే పనిలో పడ్డారు. ఎక్కడైతే అనుకూలంగా వుంటుందో చూసుకుంటున్నారు. మొన్నటివరకు మంత్రి గంటా నియోజకవర్గమైన భీమిలికి పార్టీ ఇన్‌ఛార్జిగా ఉన్న పరుచూరి భాస్కరరావు ఈసారి నేరుగా ఎన్నికల బరిలోకి దిగుతానని, అనకాపల్లి నుంచి పోటీ చేస్తానని ఇటీవల ప్రకటించారు. మరోవైపు విశాఖ డెయిరీ ఛైర్మన్ ఆడారి తులసీరావు కుమారుడు ఆనంద్ ఈసారి ఎమ్మెల్యే/ఎంపీగా పోటీ చేయాలనే ఆలోచనలో ఉన్నారు. ఎలమంచిలిలో పంచకర్ల రమేశ్‌బాబు సిటింగ్ ఎమ్మెల్యేగా ఉండగా, అక్కడ టికెట్ సుందరపు విజయకుమార్, మాజీ ఎమ్మెల్యే కన్న బాబురాజు ఆశిస్తున్నారు. గతంలోను వీరిద్దరు టికెట్లు ఆశించి భంగపడ్డారు. ఈసారి మళ్లీ అదృష్టం పరీక్షించుకోవాలని చూస్తున్నారు. వీరందరినీ కాదని ఆడారి కుటుంబానికి పార్టీ టికెట్ ఇస్తుందా? అంటే అనుమానమే.

ఏజెన్సీలో వైఎస్ఆర్‌సీపీ నుంచి సిటింగ్ ఎమ్మెల్యేలు కిడారి సర్వేశ్వరరావు, గిడ్డి ఈశ్వరి వచ్చి చేరారు. దాంతో అక్కడ తెలుగుదేశం పార్టీ నేతల్లోను కొన్ని అనుమానాలు ఉన్నాయి. పార్టీ ఎవరికి టికెట్ ఇస్తుందోనని లోలోన కొంత ఆందోళన చెందుతున్నారు. ఎక్కడా బయటపడకుండా, విభేదించకుండా ముందుకు నడవడానికి ప్రయత్నిస్తున్నారు.

మళ్లీ భీమిలి నుంచే పోటీ: మంత్రి గంటా

చోడవరంలో చేసిన వ్యాఖ్యలపై మంత్రి గంటా శ్రీనివాసరావుతో 'ఆంధ్రజ్యోతి' మాట్లాడగా, విజయనగరం జిల్లా నెల్లిమర్ల నుంచి తాను పోటీ చేస్తానంటూ ఓ వర్గం ప్రచారం చేస్తోందని, అందుకే అలా మాట్లాడానన్నారు. వచ్చే ఎన్నికల్లోను తాను భీమిలి నుంచే ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని స్పష్టంచేశారు. వేరే ఆలోచన ఏమీ లేదన్నారు. అయితే పార్టీయే సుప్రీం అని, అధిష్ఠానం ఎలా చెబితే అలా నడుచుకుంటానన్నారు.

నేనెక్కడ పోటీ చేయాలన్నది బాబు నిర్ణయిస్తారు : మంత్రి గంటా

చోడవరం, జనవరి 4:

వచ్చే ఎన్నికల్లో తాను చోడవరం నుంచి పోటీ చేస్తే తప్పేమిటని మంత్రి గంటా ప్రశ్నించారు. గురువారం చోడవరం వచ్చిన ఆయన్ను వచ్చే ఎన్నికల్లో ఎక్కడి నుంచి పోటీ చేస్తారని విలేఖరులు ప్రశ్నించగా మంత్రి గంటా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను ఎక్కడి నుంచి పోటీ చేయాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్ణయిస్తారని, ఆయన ఆదేశాల మేరకు తాను నడుచుకుంటానన్నారు. ఈ సందర్భంగా కొందరు విలేఖరులు...'చోడవరం గతంలో మీ సొంత నియోజకవర్గం కదా, ఇక్కడేమైనా పోటీ చేస్తారా...' అని ప్రశ్నించగా చోడవరంలో పోటీ చేస్తే తప్పేమిటి అని అర్థం వచ్చేరీతిలో మంత్రి సమాధానం ఇచ్చారు.

వచ్చే ఎన్నికల్లో చోడవరంలో పోటీపై గంటా స్పష్టత ఇవ్వకపోయినప్పటికీ, ఆయన ఒకింత ఆసక్తితోనే వున్నట్టు పార్టీ వర్గాల్లో కొంతకాలంగా చర్చ జరుగుతున్నది. ఈ నేపథ్యంలో మంత్రి గంటా తాజాగా చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో అప్పుడే కలకలం రేపుతున్నాయి.

విద్యలో నంబర్ వన్‌గా ఏపీ

- పాఠశాలల్లో మౌలిక సదుపాయాలకు రూ.5 వేల కోట్లు
- డిజిటల్, వర్చువల్ క్లాస్ రూమ్స్
- వర్సిటీలకు రూ.440 కోట్లు
- మంత్రి గంటా శ్రీనివాసరావు


విలేకరులతో మాట్లాడుతున్న మంత్రి గంటా శ్రీనివాసరావు

చోడవరం, జనవరి 4:

విద్యారంగంలో రాష్ట్రాన్ని నంబర్ వన్‌గా నిలిపేందుకు పలు ప్రణాళికలను అమలు చేస్తున్నామని, ఇందుకోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నదని రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. గురువారం చోడవరం వచ్చిన ఆయన, టీడీపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు రెండు కీలక అంశాలపై ప్రభుత్వం దృష్టిసారించిందన్నారు. రూ.5 వేల కోట్లతో అన్ని పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్టు చెప్పారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 20 నుంచి 40 కోట్ల రూపాయలను కేటాయిస్తున్నామన్నారు. ఉపాధ్యాయుల ఖాళీలను ఎప్పటికప్పుడు భర్తీ చేస్తున్నామన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు ఉన్నత పాఠశాలలు, కస్తూర్బా బాలికల పాఠశాలలు, మోడల్ స్కూళ్లలో డిజిటల్, వర్చువల్ క్లాస్ రూమ్‌లను ఏర్పాటు చేస్తున్నట్టు గంటా చెప్పారు. టెక్నాలజీని ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులకు అందుబాటులోకి తీసుకుని వస్తున్నట్టు తెలిపారు. క్రీడలు, ఇతర కార్యక్రమాల్లో విద్యార్థులను ప్రోత్సహించేందుకు పీఈటీ, డ్రాయింగ్, క్రాఫ్ట్, డ్యాన్స్ టీచర్లను నియమిస్తామన్నారు. విశ్వవిద్యాలయాల్లో అధ్యాపకుల నియామకానికి చర్యలు చేపట్టామన్నారు. విశ్వవిద్యాలయాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు రూ.440 కోట్లు కేటాయించామన్నారు.

కార్పొరేట్ విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేందుకు చర్యలు

కార్పొరేట్ కళాశాలల్లో విద్యార్థుల ఆత్మహత్యలు ఎక్కువ అవుతున్న నేపథ్యంలో వారిపై ఒత్తిడి తగ్గించేందుకు తరగతుల సమయాన్ని కుదించి, అదనపు తరగతులు నిర్వహించకుండా చర్యలు చేపడుతున్నామని మంత్రి తెలిపారు. విలేకరుల సమావేశంలో గోవాడ షుగర్స్ ఛైర్మన్ గూనూరు మల్లునాయుడు, టీడీపీ నేతలు పినపోలు వెంకటేశ్వర్లు, సీతా వెంకటరమణ, చీపురుపల్లి సూర్యనారాయణ, సాలాపు నరసింహమూర్తి, సేనాపతి శ్రీనివాసరావు, జగదీశ్, సిరిపురపు రమేష్, రెవెన్యూ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నేత ఈర్లె శ్రీరామమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతికి ఆర్టీసీ స్పెషల్ బస్సులు

విశాఖపట్నం, జనవరి 4 : సంక్రాంతి సందర్భంగా దూర ప్రాంతాలకు రాకపోకలు సాగించేవారి డిమాండ్‌కు తగ్గట్టుగా ఆర్టీసీ విశాఖ రీజియన్ అధికారులు స్పెషల్ బస్సులు నడపాలని నిర్ణయించారు. ఈ మేరకు షెడ్యూల్ విడుదల చేశారు. హైదరాబాద్, విజయవాడ, చెన్నై, బెంగళూరు వంటి దూర ప్రాంతాల నుంచి విశాఖ వచ్చేవారి కోసం ఈ నెల 7నుంచి 12 వరకు ప్రత్యేక సర్వీసులు నడపనున్నారు. ప్రయాణికుల తాకిడి ఎక్కువగా ఉంటే మరిన్ని బస్సులు నడిపేందుకు సిద్ధంగా ఉన్నామని రీజనల్ మేనేజర్ జి.సుధేశ్‌కుమార్ తెలిపారు.

హైదరాబాద్ నుంచి విశాఖకు..

హైదరాబాద్ నుంచి విశాఖకు 7న నాలుగు, 8న పది, 9న పది బస్సులు ప్రత్యేక సర్వీసులుగా నడపనున్నారు. 10న హైదరాబాద్ నుంచి 13, బెంగళూరు నుంచి రెండు, చెన్నై నుంచి రెండు ప్రత్యేక సర్వీసులు విశాఖకు నడపనున్నారు. 11న హైదరాబాద్ నుంచి విశాఖకు 28, బెంగళూరు నుంచి రెండు, చెన్నై నుంచి రెండు స్పెషల్స్ విశాఖకు నడపనున్నారు. 12న హైదరాబాద్ నుంచి విశాఖకు రెండు ప్రత్యేక సర్వీసులు నడపనున్నారు.

విశాఖ నుంచి దూర ప్రాంతాలకు..

14న హైదరాబాద్ ఐదు, విజయవాడ మూడు, అమలాపురం, నర్సీపట్నం, భీమవరానికి ఒక్కొక్కటి చొప్పున నడపనున్నారు. 15న బెంగళూరుకు ఒకటి, చెన్నైకి ఒకటి, హైదరాబాద్ ఐదు, విజయవాడ మూడు, అమలాపురం, నరసాపురం, భీమవరానికి ఒకటి చొప్పున నడపనున్నారు. 16న బెంగళూరు, చెన్నై, అమలాపురం, నరసాపురం, భీమవరానికి ఒక్కొక్కటి చొప్పున, హైదరాబాద్‌కు పది, విజయవాడకు మూడు ప్రత్యేక సర్వీసులు నడపనున్నారు. 17న బెంగళూరు, చెన్నై, అమలాపురం, నరసాపురం, భీమవరానికి ఒక్కొక్కటి, హైదరాబాద్‌కు పది, విజయవాడకు మూడు సర్వీసులు, 18న హైదరాబాద్‌కు పది, విజయవాడకు మూడు, నరసాపురం, అమలాపురం, భీమవరానికి ఒక్కొక్కటి చొప్పున సర్వీసులు నడపనున్నారు. 19న హైదరాబాద్‌కు పది, విజయవాడకు ఐదు, అమలాపురానికి రెండు, నరసాపురం, భీమవరానికి ఒక్కొక్కటి చొప్పున, 20న హైదరాబాద్‌కు పది, విజయవాడకు ఐదు, అమలాపురానికి రెండు, నరసాపురం, భీమవరం ఒక్కొక్కటి చొప్పున, 21న బెంగళూరు, చెన్నై, నరసాపురం, భీమవరానికి ఒక్కొక్కటి, హైదరాబాద్‌కు 25, విజయవాడకు పది, అమలాపురానికి మూడు చొప్పున ప్రత్యేక సర్వీసులు నడపనున్నారు.

జోనల్ పరిధిలో..


పండుగ ముగిసిన తరువాత విశాఖ నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లేందుకు 600 ప్రత్యేక బస్సులు నడపనున్నారు. ఈ నెల 8 నుంచే జోన్ పరిధిలో ప్రత్యేక సర్వీసులు ఆపరేట్ చేయనున్నట్టు ఆర్ఎం సుధేశ్‌కుమార్ వెల్లడించారు.

డీపీఎన్‌లో అమ్మకు వందనం


పాఠశాలలో అమ్మలకు వందన చేస్తున్న పిల్లలకు

కశింకోట, జనవరి 4 : ఇక్కడి డీపీఎన్ జడ్పీ హైస్కూల్‌లో గురువారం స్పందించే హృదయం సంస్థ ఆధ్వర్యంలో అమ్మకు వందనం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు తమ తల్లులకు పాదపూజ చేసి, ఆశీర్వాదం పొందారు. హెచ్ఎం ఎ.శ్రీధర్ రెడ్డి, స్పందించే హృదయం ప్రతినిధులు ఎస్.తమ్మిరాజు, కేవీ రమణ, ఉపాధ్యాయులు ఎం.రమణ, శశికళ, పీవీ సుబ్బారావు పాల్గొన్నారు.

కుటుంబం ఆత్మహత్య



ఇద్దరు పిల్లలకు విషం ఇచ్చి ఫ్యాన్‌కు ఉరి వేసుకున్న భార్యాభర్తలు

- కుటుంబ కలహాలే కారణం
- నగర శివారు ఆరిలోవలో ఘటన

... మెయిన్‌లో



మృతులు దేవిరెడ్డి రాజేష్‌రెడ్డి, సౌమ్య (ఫైల్)

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
విశాఖపట్నం
16
శుక్రవారం 5 జనవరి 2018





ధర్మసాగరంలో నేడు సీఎం సభ

జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి హాజరుకానున్న చంద్రబాబు

- రచ్చబండ వద్ద గ్రామస్థులతో ముఖాముఖి
- అనంతరం బహిరంగ సభ
- పటిష్ఠ బందోబస్తుతో విస్తృత ఏర్పాట్లు
- పరిశీలించిన జిల్లా అధికారులు



ధర్మసాగరంలో చురుగ్గా జరుగుతున్న సభా ప్రాంగణం ఏర్పాట్లు

... వార్త 11వ పేజీలో

ముఖ్యమంత్రి దృష్టికి మూడు సమస్యలు

- నర్సీపట్నం మెయిన్‌రోడ్డు విస్తరణ
- గురుకుల కళాశాల ఏర్పాటు
- మున్సిపల్ శివారు ప్రాంతాల అభివృద్ధి
- మంత్రి అయ్యన్నపాత్రుడు

11



నర్సీపట్నం సబ్ కలెక్టర్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతున్న మంత్రి అయ్యన్నపాత్రుడు

ఆధార్ అస్తవ్యస్తం!




దిద్దుబాటులో జిల్లా యంత్రాంగం

- సరైన ధ్రువీకరణ పత్రాలు లేకుండానే మార్పులు, చేర్పులు చేసినట్టు అధికారుల గుర్తింపు
- తప్పుల సవరణ తాత్కాలికంగా నిలిపివేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు
- అడ్డగోలు వ్యవహారాలపై ఆరా
- అక్రమాలకు పాల్పడిన కేంద్రాల నిర్వాహకులపై క్రిమినల్ కేసులు

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

జిల్లాలో ఆధార్ కార్డుల్లో దిద్దుబాట్లు తాత్కాలికంగా నిలిపివేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ఉత్తర్వులు జారీచేశారు. మీ-సేవా కేంద్రాలు, ఆధార్ కేంద్రాల్లో బోగస్ కార్డులు మంజూరవుతున్న వైనాన్ని 'బోగస్ ఆధారం' శీర్షికన బుధవారం 'ఆంధ్రజ్యోతి' వెలుగులోకి తెచ్చిన సంగతి తెలిసిందే. ప్రభుత్వం ... మిగతా 6వ పేజీలో

ఇది కన్నీటి కథ అంతులేని వ్యథ



గణపతిరావు, అప్పలనర్సమ్మ

వృద్ధ దంపతులకు పుత్రశోకం

- ప్రమాదాల్లో ముగ్గురు కొడుకులూ మృతి
- పెళ్లిడుకొచ్చాక ఒక్కొక్కరినీ కబళించిన మృత్యువు
- తలకొరివి పెట్టాల్సిన వారికే చితి పేర్చాల్సిన దుస్థితి
- ముదిమి మీదపడగా మిగిలిన కడుపుకోత
- మౌనంగా కుమిలిపోతున్న దంపతులు
- ఇక మాకా దేవుడే దిక్కని నిర్వేదం
- ఆయన నిర్ణయం ఎలా ఉంటే అలాగే జరగనీ అని వ్యాఖ్యానం

... సెంటర్‌స్ప్రెడ్‌లో

టీడీపీలో టిక్కెట్ల వేడి

రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైన గంటా వ్యాఖ్యలు



- చోడవరంలో పోటీ చేస్తే తప్పేమిటన్న మంత్రి
- భీమిలిపై అనకాపల్లి ఎంపీ ముత్తంశెట్టి చూపు
- నూతన సంవత్సరం సందర్భంగా నియోజకవర్గంలో భారీగా ఫ్లెక్సీలు... కేడర్‌లో చర్చ
- అనకాపల్లి నుంచి పోటీ చేస్తానంటున్న పరుచూరి
- మళ్లీ భీమిలి నుంచే పోటీ చేస్తానని 'ఆంధ్రజ్యోతి'కి గంటా వివరణ

2

నేనెక్కడ పోటీ చేయాలన్నది బాబు నిర్ణయిస్తారు

చోడవరంలో పోటీ చేస్తే తప్పేమిటి? మంత్రి గంటా...

2

జన్మభూమి సభను అడ్డుకున్న కేవీకే నిర్వాసితులు

భూసేకరణ పరిహారం పంపిణీలో జాప్యంపై నిరసన

... వార్త 10వ పేజీలో

విద్యలో నంబర్ వన్‌గా ఏపీ

పాఠశాలల్లో మౌలిక సదుపాయాలకు రూ.5 వేల కోట్లు

... వార్త 2వ పేజీలో



అత్యాచారానికి పాల్పడ్డ వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

అనంతగిరిరూరల్: విశాఖపట్టణం దువ్వాడ ప్రాంతంలో దివ్యాంగురాలిపై అత్యాచారం చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్, స్థానిక శాసన సభ్యులు కిడారిసర్వేశ్వరరావు డిమాండ్ చేశారు. అరకులోయ మండలం లోతేరు ప్రాంతానికి చెందిన బాలికపై జరిగిన లైంగిక దాడిపై కేవలం నిర్భయ వంటి కేసుమాత్రమే కాకుండా విదేశాలలో అమలవుతున్న కఠిన చట్టాలను వర్తింపచేయాలన్నారు.

ఎల్ఈడీ లైటింగ్ పనులకు శ్రీకారం



వీధి లైట్ల పనులను ప్రారంభిస్తున్న పెదలబుడు సర్పంచ్ ఎస్ గులాబీ

అరకులోయ, జనవరి 4: అరకులోయను ముఖ్యమంత్రి దత్తత తీసుకోవడంతో పెద్ద ఎత్తున నిధులు మంజూరవుతున్నాయని.. పెదలబుడు సర్పంచ్ సమర్ది గులాబీ అన్నారు. తాజాగా టూరిజం శాఖ ద్వారా పట్టణంలో ప్రధాన రహదారిలో అధునాతన ఎల్ఈడీ లైటింగ్‌కు రూ.50 లక్షలు మంజూరు చేశారన్నారు.

గురువారం.. గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట మెయిన్‌రోడ్డులో ప్రత్యేక లైటింగ్‌కు సంబంధించిన పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పర్యాటకంగా ఎంతో ప్రాచుర్యం పొందుతున్న అరకులోయ పట్టణాన్ని మరింత సుందరీకరణలో భాగంగా ఈ లైటింగ్ ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు.

టూరిజం ఇంజినీరింగ్ అధికారి ఏఈఈ రాంప్రసాద్ మాట్లాడుతూ.. అల్లూరి సీతారామరాజు పబ్లిక్ స్కూల్ మొదలు పద్మాపురం జంక్షన్ (రాజధాని జంక్షన్) వరకు 70 విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి ఎల్ఈడీ లైటింగ్ సౌకర్యం కల్పిస్తామన్నారు. నెలాఖరునాటికి పనులు పూర్తి చేయ్యాలన్న లక్ష్యంతో ఉన్నామన్నారు.

అవినీతి కాంట్రాక్టర్‌లపై చర్యలకు డిమాండ్

అరకురూరల్, జనవరి 4: సుంకరమెట్ట పంచాయతీలో మరుగుదొడ్ల అవినీతికి పాల్పడిన కాంట్రాక్టర్లు కె. కనకరాజు, వెంకటశ్రీదర్ అల్లు, సుంకరమెట్ట వీఆర్‌పీ ప్రసాద్, సుధాకర్‌పై క్రిమినల్ కేసులు పట్టాలని.. గిరిజన సంఘం రాష్ట కార్యాదర్శి కిల్లో సురేంద్ర డిమాండ్ చేస్తున్నారు. దీనికి సంబంధించి సుంకరమెట్టలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో నోడల్ అధికారి, తహసీల్దార్ ఉప్పాడ అరుణకు వినతిపత్రం అందించారు. సుంకరమెట్ట పంచాయతీలో వ్యక్తిగత మరుగుదొడ్ల లబ్ధిదారులు 69 మంది కి సంబంధించిన రూ.6 లక్షల 55వేల 500 సంబంధిత కాంట్రాక్టర్లు స్వాహా చేశారని ఫిర్యాదు చేశారు. ఈ విషయమై స్పందించిన ఆమె మరుగుదొడ్ల ప్రోత్సాహకాలు రికవరీ చేయిస్తామని హామీ ఇచ్చారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గొల్లోరి గౌరమ్మ, కె.రామారావు, జి.చిన్నబాబు పంచాయతీ నాయకులైన నానిబాబు, ప్రసాద్, తదితరులు ఉన్నారు.

అభివృద్ధికి ఆమడ దూరంలో గిర్లిగుడ

● మౌలిక వసతులు లేకపోవడంపై స్థానికుల అసహనం

అరకురూరల్, జనవరి 4: మండలంలోని బస్కీ పంచాయతీ పరిధిలోని గిర్లిగుడ గ్రామం అభివృద్ధికి అమడ దూరంలో ఉంది. ప్రధానంగా తాగునీరు, రహదారి సమస్య వేధిస్తోందని స్థానికులు వాపోతున్నారు. టీడీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత గ్రామంలో సమస్యలు పరిష్కారం కావడంతోపాటు.. విద్యుత్ సౌకర్యం కూడా అందుతుందని ఆశించినా ప్రయోజనం లేదంటున్నారు. ప్రతీ సమావేశంలో గ్రామాభివృద్ధే ప్రధాన ధ్యేయమని నాయకులు మాటలు చెపుతున్నా.. వాస్తవ పరిస్థితి భిన్నంగా ఉందని అసహనం వ్యక్తం చేస్తున్నారు. తాగునీటి పైపులైన్లు ఉన్నప్పటికీ ఎప్పుడు చూసినా మరమ్మతులు తప్పడం లేదని చెపుతున్నారు. పైపులైన్ పనులను సక్రమంగా పర్యవేక్షించకపోవడంతో మరమ్మతులకు గురవుతున్నాయని అధికారుల వైఖరిని ఎండగట్టారు. నాణ్యతతో కూడిన పనులు చేయిస్తే తాగునీటి సమస్య ఏర్పడకుండా ఉండేదని చెపుతున్నారు. అలాగే గ్రామంలో ఒక్క ఎన్టీఆర్ గృహం కూడా మంజూరు కాలేదని, మరుగుదొడ్లు కొంత వరకు నిర్మించి వదిలేశారన్నారు. ఈ పరిస్థితిలో కొంత మంది సొంత డబ్బులతో మరుగుదొడ్డి నిర్మాణ పనులు చేపట్టారని పేర్కొన్నారు. అయినప్పటికీ బిల్లులు నేటికీ అందలేదని వాపోయారు.

ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి తమ గ్రామ సమస్యలు పరిష్కరించాలని స్థానికులైన.. కిల్లో కుర్సో, వంతల దుక్కు, వంతాల తబాస్, వంతాల బొడ విజ్ఞప్తి చేస్తున్నారు.



రాళ్లుతేలి అధ్వానంగా ఉన్న రోడ్డు



నిరుపయోగంగా ఉన్న మరుగుదొడ్లు

జెడ్పీ నిధులతో సాడా గ్రామానికి రహదారి

అనంతగిరిరూరల్, జనవరి 4: మండలంలోని కొండిబ పంచాయతీ సాడా గ్రామానికి జెడ్పీ నిదులతో రహదారి సౌకర్యం కల్పిస్తానని జెడ్పీ ఛైర్‌పర్సన్ లాలంభవాని హామీ ఇచ్చారు. ఆమె మండలంలో గురువారం విస్తృతంగా పర్యటించారు. జన్మభూమి కార్యక్రమం అనంతరం సాడా గ్రామంలో నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడారు. సింగర్భ రోడ్డు నుంచి సాడా గ్రామం వరకు రహదారి మంజూరుచేస్తానన్నారు. అలాగే అనంతగిరి ఎంపీడీఓ కార్యాలయం సమీపంలోని మండలపరిషత్ స్థలంలో పాఠశాల భవనానికి కొంత స్థలం కేటాయించే విషయమై స్థలాన్ని పరిశీలించారు. అవసరానికి అనుగుణంగా పాఠశాలకు స్థలం ఇవ్వాలని అధికారులకు ఆదేశించారు. మండల పరిషత్ సిబ్బంది క్వార్టర్లు, జెడ్పీ అతిథి గృహం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు మాట్లాడుతూ.. డముకు డీఆర్ డిపో మరమ్మతులకు రూ.2లక్షలు, సాడా గ్రామంలో రచ్చబండ నిర్మాణానికి రూ. లక్ష మంజూరు చేస్తున్నట్టు తెలిపారు.

జెడ్పీ ఛైర్‌పర్సన్ లాలంభవాని



మాట్లాడుతున్న లాలం భవాని

కరసాలిగుడ, పెదలబుడు గ్రామాల్లో సబ్‌కలెక్టర్ పర్యటన



విద్యార్థులతో మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్ బాలాజీ

అరకులోయ, జనవరి 4: ముఖ్యమంత్రి దత్తత గ్రామ పంచాయతీ పెదలబుడు పరిధిలో ఉండే కరసాలిగుడ, పెదలబుడు గ్రామాలను సబ్ కలెక్టర్ డీకే బాలాజీ సందర్శించారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా ప్రతీ రోజూ పలు అంశాలపై చర్చ జరిపి ప్రజలకు ఆ అంశాలపై అవగాహన కల్పించాల్సి ఉన్న నేపథ్యంలో గురువారం సబ్ కలెక్టర్ బాలాజీ, సర్పంచ్ గులాభీ, కార్యదర్శి అచ్చుతరావుతో కలిసి కరసాలిగుడ, పెదలబుడు గ్రామాలను సందర్శించారు. ముఖ్యంగా స్వచ్ఛ భారత్-స్వచ్ఛాంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ పెదలబుడులో పారిశుధ్య కార్యక్రమాలు అమలు తీరుపై పరిశీలన చేశారు. గ్రామాలు, గృహాలు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కుళాయిలు చుట్టూ మురుగు నిల్వ ఉండకుండా చూడాలని, దోమలు వ్యాప్తి చెందకుండా పరిసరాలు పరిశభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఆయన వెంట మండల ప్రత్యేక అధికారి ప్రభాకర్‌రావు, కార్యదర్శి అచ్యుతరావు, మాజీ సర్పంచ్, టీడీపీ సీనియర్ నాయకుడు రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న బెంగాల్ పర్యాటకుల తాకిడి

అరకులోయ, జనవరి 4: ప్రముఖ పర్యాటక కేంద్రం అందాల అరకులోయలో బెంగాలీ పర్యాటకులు గత పది రోజులుగా అధికంగా సందర్శిస్తున్నారు. వాస్తవానికి ప్రతీ దసరా సెలవుల నుంచి ప్రారంభమయ్యే బెంగాలీల తాకిడి... డిసెంబర్ నెలాఖరు వరకు ఉండేది. ఇటీవల సీజన్‌లో కేకే లైన్‌లో వంతెన దెబ్బతినడం, కిరండోల్ పాసింజర్ రైలు రాకపోకలు రెండు నెలలుపాటు నిలిచిన నేపథ్యంలో బెంగాలీ పర్యాటకులు పెద్దగా సందర్శించ లేదు. అయితే కేకేలైన్ పునరుద్ధరించడంతో బెంగాల్ పర్యాటకులు తరలివస్తున్నారు. బొర్రా గుహలు, అరకులోయతో పాటు మ్యూజియం, గార్డెన్, కాఫీ మ్యూజియమ్‌కు పర్యాటకుల తాకిడి అధికంగా ఉంది.



వైద్య సేవలు అందించలేకపోతున్నాం

లీలాప్రసాద్, వైద్యాధికారి, హుకుంపేట

ఇంటర్వ్యూ



ప్రశ్న: మండలంలో పీహెచ్‌సీలకు ప్రభుత్వం మందుల కోసం ఎంత బడ్జెట్ కేటాయించింది ?

జవాబు: పీహెచ్‌సీలకు 2014-15లో రూ.17 లక్షలు బడ్జెట్ వచ్చేది. 2015-16 ఏడాదిలో రూ.7 లక్షలు కేటాయించారు. 2017-18 ఏడాదిలో పూర్తిగా తగ్గించారు. కేవలం రూ. 3 లక్షలు మాత్రమే అందించారు.

ప్రశ్న: రూ. 3 లక్షల బడ్జెట్‌తో మందులు సరిపోతున్నాయా?

జవాబు: మండలంలోని జనాభా పెరుగడంతో ఓపీ కూడా ప్రతీ రోజూ పెరుగుతుంది. పూర్తిస్థాయిలో మందులు లేకవడంతో వైద్య సేవలు అందజేయలేకపోతున్నాం.

ప్రశ్న: గ్రామాలు, ప్రభుత్వ పాఠశాలల్లో వైద్యశిబిరాలు ఏర్పాటు చేస్తున్నారా?

జవాబు: మండలంలో 360 గ్రామాలు ఉండగా, 13 ప్రభుత్వ పాఠశాలు ఉన్నాయి. ప్రభుత్వం బడ్జెట్ పూర్తిగా తగ్గించడంతో వైద్యసేవలు పూర్తిస్థాయిలో అందించలేకపోతున్నాం. పాఠశాలలకు మందులు కూడా అందజేయలేని పరిస్థితి నెలకొంది.

ప్రశ్న: పీహెచ్‌సీల్లో పూర్తిస్థాయి సిబ్బంది ఉన్నారా?

జవాబు: హుకుంపేట పీహెచ్‌సీలో పూర్తిస్థాయి సిబ్బంది ఉన్నారు. ఉప్ప పీహెచ్‌సీలో వైద్యులు, సూపర్‌వైజర్‌తో పాటు సిబ్బంది కొరత ఉంది.

- హుకుంపేట

7న ముంచంగిపుట్టులో 5కె రన్

ముంచంగిపుట్టు, జనవరి 4: మండల కేంద్రంలో ఏడో తేదీన 5కె రన్ నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో ప్రభాకర్ తెలిపారు. ఉదయం 6 గంటల నుంచి 7.30 గంటల వరకు రన్ కొనసాగుతుందన్నారు. జన్మభూమిలో భాగంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

గిరిజన నేత కోటేశ్వరరావు అరెస్టు తగదు

అనంతగిరి, డిసెంబరు 4: జీకే వీధి మండలం గిరిజన సంఘం నాయకుడు కోటేశ్వరరావు అరెస్టు సరికాదని మండల గిరిజన సంఘం నాయకుడు గంగరాజు అన్నారు. స్థానిక గిరిజన సంఘం కార్యాలయం వద్ద గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గిరిజనుల కోసం పోరాడే వ్యక్తులపై సంఘ విద్రోహులుగా, మావోయిస్టులుగా ముద్రవేసి కేసులు నమోదు చేయడం పోలీసులకు తగదన్నారు. ఇటువంటి చర్యలు మానుకోకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. గిరిజనుల కోసం పోరాడే గిరిజన సంఘం నాయకులను ఏ విధంగా మావోయిస్టులుగా పరిగణిస్తారని ప్రశ్నించారు. ఈ సమావేశంలో గిరిజన సంఘం నాయకులు మొస్య, నాగులు, రాజు పాల్గొన్నారు.

సరిహద్దులో చలిపంజా



ముంచంగిపుట్టు, జనవరి 4: ఆంధ్రా ఒడిశా సరిహద్దు ప్రాంతంలో మూడు రోజులుగా చలితీవ్రత పెరిగింది. సాధారణంగా ప్రతీ ఏడాది చలి తీవ్రత ఎక్కువగా ఉంటుంది. అయితే ఈ సారి చలి ఎన్నడూ లేని విధంగా అధికంగా ఉంటోందని స్థానికులు చెపుతున్నారు. పగలు రాత్రులు తేడా లేకుండా చలిగాలులు వీచడంతో గజగజలాడుతున్నారు.

చిత్తశుద్ధితో పనిచేయండి

జన్మభూమిలో జడ్పీ చైర్‌పర్సన్ లాలం భవానీ పిలుపు



కొండిభలో నృత్యం చేస్తున్న హర్షిత (చిత్రంలో జడ్పీ చైర్‌పర్సన్ లాలం భవాని, ఎమ్మెల్యే కిడారి తదితరులు)



పద్మాపురంలో మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్ డీకే బాలాజీ



హుకుంపేటలో మాట్లాడుతున్న ఎస్‌డీసీ వేణుగోపాల్

అనంతగిరిరూరల్, జనవరి 4: ప్రభుత్వ ఫలాలు గ్రామస్థాయిలో అందాలంటే క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాలని.. జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ లాలం భవాని పిలుపునిచ్చారు. కొండిభ పంచాయతీ కేంద్రంలో గురువారం నిర్వహించిన 'జన్మభూమి'లో ఆమె మాట్లాడారు. తల్లి గర్భంలో శిశువు దశ నుంచి జన్మించడం, పెరగడం.. చివరకు చనిపోయేవరకు ప్రభుత్వం వివిధ పథకాల రూపంలో ఆదుకుంటోందన్నారు. ముఖ్యంగా చంద్రన్న బీమా, వెయ్యి రూపాయిల పింఛన్ పథకం ప్రతీ నిరుపేదకు భరోసాగా నిలుస్తోందన్నారు. ఈ క్రమంలో అధికారులు, సిబ్బంది సైతం ప్రజలకు సంక్షేమ పథకాలు సక్రమంగా అందే విధంగా విధులు నిర్వర్తించాలన్నారు.

ఎస్టీ జాబితాపై తీర్మానం మాత్రమే

బోయవాల్మీకులను ఎస్‌టీలో చేర్చవద్దని గిరిజన సంఘం నాయకులు గంగరాజు, మొస్య విజ్ఞప్తి చేశారు. దీనిపై ఎమ్మెల్యే కిడారి స్పందిస్తూ.. కేవలం తీర్మానం జరిగిందని, చట్టసభలో చర్చజరిగిన తరువాతే నిర్ణయం ఉంటుందని భరోశా ఇచ్చారు. ఒక వేళ గిరిజన హక్కులకు భంగం కలిగితే స్పందించే మొదటి వ్యక్తిని తానే అవుతానన్నారు. ఈ సందర్భంగా విశాఖపట్నం నుంచి వచ్చిన హర్షిత అనే బాలిక చేసిన కూడిపూడి నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జయప్రకాశ్, ఎంఈఓ వెంకటరావు, లాలంభాస్కర్, ఎస్‌ఎఫ్‌సీ డైరక్టర్ బూర్జలక్ష్మి, జడ్పీ ఉపాధ్యక్షుడు కొట్యాడ అప్పారావు, ఎంపీపీ గుజ్జలి పైడితల్లి, పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలుకు సాధికార మిత్రలు

అరకులోయ, జనవరి 4: ఇకపై ప్రతీ అర్హత కల్గిన కుటుంబానికి ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు సక్రమంగా అమలయ్యేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా సాధికారిక మిత్రలను నియమించిందని పాడేరు సబ్ కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. గురువారం పద్మాపురం గ్రామ పంచాయతీ కేంద్రంలో జన్మభూమి కార్యక్రమాన్ని పద్మాపురం పాఠశాల ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమానకి ప్రభుత్వం వందకుపైగా సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. అయితే ఈ పథకాల పై అనేక మంది ప్రజలకు తెలియడం లేదన్నారు. భవిష్యత్‌లో అలాంటి సమస్య తలెత్తకుండా సాధికారిక మిత్రలతో ఆ లోపాన్ని సరిచేసే అవకాశం కలిగిందన్నారు. అలాగే 5వ విడత జన్మభూమిలో నూతనంగా పాడేరు డివిజన్‌లో 3,035 రేషన్‌కార్డులు పంపిణీకి సిద్ధం చేశామన్నారు.

ఈ సందర్భంగా పంచాయతీ పరిధిలో ప్రజలు పలు రకాల సమస్యలపై సబ్‌కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. యండపల్లివలసలో విద్యుత్ స్తంభాలు ప్రమాదకరంగా ఉన్నాయని, హుద్‌హుద్ సమయంలో పాడైన స్తంభాలు నేటికి తొలగించలేదని, విద్యుత్‌వైర్లు ప్రమాదకరంగా వేలాడుతున్నాయన్నారు. ప పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. దీంతో స్పందించిన సబ్ కలెక్టర్‌కు విద్యుత్ శాఖ డీఈఈతో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటామన్నారు. కొండకాపులకు చెందిన 50 ఇళ్లు మంజూరు చేసి రద్దుచేశారని, దీంతో తమకు అన్యాయం జరిగిందని మహిళలు సబ్‌కలెక్టర్ వద్ద విన్నవించుకున్నారు. ఈ విషయంపై తగు విచారణ జరుపుతామన్నారు.

గ్రామ సర్పంచ్ లకోయ్ మహాదేవ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం.మల్లిఖార్జునరావు, మండల ప్రత్యేకాధికారి ప్రభాకర్‌రావు, ఎంపీపీ అరుణకుమారి, వైస్ సర్పంచ్ యాసిన్, మండల టీడీపీ అధ్యక్షుడు బాబూరావు, మహిళా అధ్యక్షురాలు, ఎంఈవో భారతీరత్నం, ఐసీడీఎస్ పీవో ఉమా, మాడగడ పీహెచ్‌సీ వైద్యాధికారి హారిక, పాల్గొన్నారు.

వాణిజ్య అంతర పంటలతో మేలు

డుంబ్రిగుడ, జనవరి 4 : సిల్వర్‌ఓక్‌తో పాటు వాణిజ్య అంతర పంటలను పండించుకోవాలని.. జన్మభూమి ప్రత్యేక అధికారి రాహుల్‌పాండే రైతులకు సూచించారు. కురిడి పంచాయతీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో. ఆయన మాట్లాడుతూ.. రైతులకు ఆర్థికంగా లాభాలు తెచ్చే కాఫీ, మిరియాలు మొక్కలను వేసుకుంటే బాగుంటుందన్నారు. అనంతరం.. కురిడి పంచాయయతీలో గతంలో దరఖాస్తు చేసుకున్న వారికి రేషన్‌కార్డులు, జాబ్‌కార్డులు, ఉచిత బీమాకార్డులను అందజేశారు. కాగా.. బోయ వాల్మీకులను ఎస్‌టీ జాబితాలో చేర్చవద్దని కోరుతూ కురిడి, కంద్రుం సర్పంచ్ గెన్ను, ఆనంద్ ఎంపీటీసీ మహాదేవ్ ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు.

ఇన్‌చార్జ్ ఎంపీడీవో మీనాకుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు టి.సుబ్బారావు, ఎస్‌టీ సెల్ జిల్లా కార్యదర్శి వి.నాగేశ్వరరావు, టీడీపీ మండల మహిళ అధ్యక్షురాలు లావణ్య, సర్పంచ్ ఆనంద్, ఎంఈవో వి.తినాథరావు, ఎన్ఆర్‌ఈజీఎస్ ఈసీ జగదీష్, పాల్గొన్నారు.

హుకుంపేటలో..

హుకుంపేట, జనవరి 4: మండలంలోని మఠం, శోభకోట పంచాయతీల్లో జన్మభూమి కార్యక్రమాన్ని తహసీల్దార్ శ్యాంబాబు, మండల ప్రత్యేకాధికారి కూర్మినాయుడు అధ్యక్షతన నిర్వహించారు. అలాగే ఎంపీడీవో రామచంద్రమూర్తి ఆధ్వర్యంలో చీకుమద్దుల, గన్నేరుపుట్టు పంచాయతీల్లో జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా సభల్లో ఎస్‌డీసీ వేణుగోపాల్, ఎంపీపీ సత్యమాధవిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రన్న కానుక సరుకులను గిరిజనులు అందజేశారు. అలాగే గర్భిణీలకు సీమంతలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మండల అధికారులు ఈవోపీఆర్డీ ఉషారాణి, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ రమేష్, ఎంఈవో రామచంద్రరావు, ఏపీఎం కృష్ణరావు, పారెస్టు సిబ్బంది కృష్ణరావు, కుమారి, కాఫీ, ఎస్‌ఎంఐ జేఈ, పశువైద్యాధికారి సునీల్, ఉమామహేశ్వరి, ఆర్‌ఐ పూర్ణయ్య, మూర్తి, సీడీపీవో నాగమణి, ఏపీడీ సుబ్బారావు, టీడీపీనాయకులు కె.రాంబాబు, కామేశ్వరరావు, శెట్టి లక్ష్మణుడు, రాజుబాబు, పాల్గొన్నారు.

సమస్యలపై నిలదీత

ముంచంగిపుట్టు, జనవరి 4: కిలగాడ, పనసపుట్టు పంచాయతీ కేంద్రాల్లో గురువారం నిర్వహించిన జన్మభూమి- మా ఊరు అధికారులకు ఆయా ప్రాంతాల ప్రజలు సమస్యల హారతి పట్టారు. కిలగాడలో ఎన్‌టీఆర్ గృహాలు మంజూరు చేయాలని ఎన్నిసార్లు వినతులు అందించినా ఎందుకు మంజూరు చేయడం లేదని, గతంలో నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్లకు నేటికీ పూర్తి స్థాయిలో సొమ్ము చెల్లింపులు జరగడం లేదని, అలాగే ఎన్‌ఆర్‌ఈజీఎస్ పనులకు సంబంధించి సొమ్ము చెల్లింపులు ఎందుకు సక్రమంగా చేపట్టడం లేదని, గతంలో నిర్మించుకున్న వ్యక్తిగత మరుగుదొడ్లకు నేటికీ సొమ్ము చెల్లింపులు జరగలేదని ఇప్పుడు నూతన మరుగుదొడ్లు ఎలా నిర్మించుకుంటారని ఆయా శాఖల అధికారులను గిరిజన సంఘం మండల కార్యదర్శి, వైస్ ఎంపీపీ కె.త్రినాథ్, ప్రజలు నిలదీశారు. అలాగే పనసపుట్టులో తాగునీరు, ఫించన్ తదితర సమస్యలపై అధికారులను నిలదీశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభాకర్, ఏపీవో రాజు, టీడీపీ మండల అధ్యక్షులు కె.బలరామ్, సర్పంచ్‌లు సీహెచ్ రాజేశ్వరి, జె.మొలియా పాల్గొన్నారు.

డుంబ్రిగుడలో..

డుంబ్రిగుడ :కురిడి పంచాయతీలో నిర్వహించిన జన్మభూమిలో అక్కడి మహిళలు సభలో పాల్గొన్న అధికారులను నిలదీశారు. గ్రతంలో ఉన్న పింఛన్లును రద్దు చేశారని అనేక మందికి రేషన్ కార్డులు ఇవ్వక పోగా మరోమారు దరఖాస్తు చేయాలని అధికారులు అంటున్నారని మహిళలు వాగ్వివాదానికి దిగారు. ఈ స్థితిలో ప్రత్యేక అధికారి జోక్యం చేసుకుని.. పథకాలు సక్రమంగా అందిస్తామని హామీ ఇవ్వడంతో పరిస్థితి సద్దుమణిగింది.



ముంచంగిపుట్టు మండలం కిలగాడలో అధికారులను నిలదీస్తున్న ప్రజలు



డుంబ్రిగుడ మండలం కురిడిలో అధికారులతో మహిళల వాగ్వివాదం

సంక్షిప్తం



ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

విద్యార్థుల ర్యాలీ

అరకురూరల్, జనవరి 4: జన్మభూమి కార్యక్రమంలో భాగంగా సుంకరమెట్ట మండల పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. సుంకరమెట్ట పాఠశాల నుంచి సుంకరమెట్ట సంతబజారు వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా 'బడిఈడు పిల్లలు బడిలో చేరాలి'.. 'చదువుకో విజ్ఞానం పెంచుకో'.. 'ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు'.. అంటూ విద్యార్థులు నినాదాలు చేశారు. హెచ్‌ఎం రంగారావు, ఉపాధ్యాయులు, నాగరాజు, రాంబాబు పాల్గొన్నారు.

వ్యక్తిగత మరుగుదొడ్లు తప్పక నిర్మించుకోవాలి

డుంబ్రిగుడ, జనవరి 4: ప్రతీ కుటుంబం వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం ప్రోత్సాహకాలను అందిస్తుందని.. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రమీల అన్నారు. ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లు తప్పని సరిగా నిర్మించుకోవాలని కోరారు. జన్మభూమిలో కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో పాటు కస్తూర్బా పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు స్వచ్ఛభారత్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మట్లాడుతూ.. ప్రభుత్వ ఆశయాలకు ప్రతీ ఒక్కరు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి జె.అప్పలనాయడు, కేజీబీవీ ప్రత్యేక అధికారి ఉమానాగేశ్వరి, ఉపాధ్యాయులు రాజేశ్వరి, జ్యోతి, అప్పలమ్మ, లత, ఎన్.ధర్మరావు, కె.సరోజిని అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టులో..

ముంచంగిపుట్టు, జనవరి 4: ప్రతీ ఒక్కరు వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కె.హైమావతి అన్నారు. మండలంలోని కరిముక్కిపుట్టు పంచాయతీ కేంద్రంలో గురువారం చెంబు శవయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మరుగుదొడ్ల నిర్మాణంతో ప్రయోజనం, వివరించారు. సర్పంచ్ పూలమొత్తి, ఉపాధ్యాయులు, ఎస్‌ఎస్‌జీ గ్రూప్‌లు, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

హుకుంపేటలో..

హుకుంపేట, జనవరి 4: ప్రతీ కుటుంబం వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకోవాలని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. కళాశాల నుంచి హుకుంపేట పురవీధులతో పాటు ప్రధాన రహదారిలో ర్యాలీ నిర్వహించారు. ప్రిన్సిపాల్ దొర, అధ్యాపకులు, పాల్గొన్నారు.



పార్టీ నాయకులతో మాట్లాడుతున్న సీఎం

నాయకుల్లో ఐక్యత తీసుకురావాలి

జిల్లా నేతలతో చంద్రబాబు

విశాఖపట్నం, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): 'ప్రజల్లో ప్రభుత్వంపై మంచి అభిప్రాయం వుంది. సంక్షేమ కార్యక్రమాల పట్ల సంతృప్తిగా వున్నారు. నాయకుల్లో ఐక్యత తీసుకురావల్సి ఉంది' అని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. శ్రీకాకుళం జిల్లాలో జన్మభూమిలో పాల్గొని గురువారంరాత్రి పోర్టుగెస్ట్‌హౌస్‌కు వచ్చిన చంద్రబాబును పార్టీ నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్సీ ఎంవీవీఎస్ మూర్తి, అర్బన్ పార్టీ అధ్యక్షుడు వాసుపల్లి గణేష్‌కుమార్, అనకాపల్లి ఎమ్మెల్యే పీలాగోవింద్ ఇతర నాయకులు కలిసిన వారిలో వున్నారు. ఈ సందర్భగా నగరంలో జన్మభూమి సభల నిర్వహణ, ప్రజల నుంచి స్పందనపై వాసుపల్లి ముఖ్యమంత్రికి వివరించారు. సాయంత్రం వరకు సభలకు ప్రజలు వస్తున్నారని, ప్రతి చోట స్పందన బాగుందన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలపై సంతృప్తి వ్యక్తంచేస్తున్నారని వివరించడంతో ముఖ్యమంత్రి జోక్యంచేసుకుని... ప్రజల నుంచి సానుకూల స్పందన వుందన్నారు. ప్రజల కోసం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ప్రతి పేదవాడికి ప్రయోజనం అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అయితే నాయకులు మధ్య సమన్వయం లేదని, వారి మధ్య ఐక్యత తీసుకురావాలని వ్యాఖ్యానిస్తూ వీడియో కాన్ఫరెన్స్‌కు వెళ్లిపోయారు.

జిల్లాలో మంత్రుల సందడి

జిల్లాలో శుక్రవారం ముఖ్యమంత్రి పర్యటన ఉండడంతో మంత్రుల సందడి నెలకొంది. జిల్లా ఇన్‌చార్జి మంత్రి నిమ్మకాయల చినరాజప్ప నగరానికి చేరుకున్నారు. కార్మిక శాఖ మంత్రి పితాని సత్యనారాయణ నగరంలోనే వున్నారు. దేవాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు గురువారం నగరానికి చేరుకున్నారు. ఆరోగ్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాసరావు, క్రీడల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర శుక్రవారం ఉదయానికి విశాఖపట్నం చేరుకుని సీఎంతో కలిసి ధర్మసాగరం వెళ్లనున్నారు.

ఆత్మహత్య చేసుకున్న రాజేష్‌రెడ్డి కిడ్నాపర్

- సొంత అన్న కూతురినే కిడ్నాప్ చేసి రూ.50 లక్షలు డిమాండ్
- ఫిర్యాదుతో కేసు ఛేదించిన పోలీసులు
- బెయిల్‌పై విడుదలై కుటుంబంతో విశాఖ రాక

విశాఖపట్నం, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): నగరంలోని ఆరిలోవ ముస్తాఫా కాలనీలో భార్యాపిల్లలతో కలిసి ఆత్మహత్య చేసుకున్న రాజేష్‌రెడ్డి వెనుక పెద్ద కథే ఉంది. ఆయన గతంలో తన సోదరుడి కుమార్తెనే కిడ్నాప్ చేసి డబ్బులు డిమాండ్ చేశాడు. ఆ కేసులో పోలీసులు అరెస్ట్ చేయడంతో బెయిల్‌పై విడుదలై విశాఖపట్నం వచ్చేశాడు. ఇక్కడ ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నాడు. చనిపోయే ముందు రాసిన లేఖలో తమ చావుకు ఎవరూ కారణం కాదని, ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ కలహాల వల్లే చనిపోతున్నామని పేర్కొన్నట్టు ఏసీపీ పి.రామచంద్రరావు తెలిపారు.

అప్పుడేమి జరిగిందంటే..?

ఏప్రిల్, 2016లో రాజేశ్‌రెడ్డి కనిగిరిలో ప్రభుత్వ టీచరుగా పనిచేస్తున్న సోదరుడు శ్రీనివాసులురెడ్డిని ఆర్థిక సాయం కోరాడు. ఆయన నిరాకరించడంతో అతని ఏడేళ్ల కుమార్తె సహస్రను కిడ్నాప్ చేశాడు. ఈ విషయంలో మిత్రుడైన సల్మాన్; షేక్ బషీరాల సాయం తీసుకున్నాడు. ఇంటి దగ్గర ఆడుకుంటున్న సహస్రను ఎత్తుకెళ్లిపోయారు. ఎవరూ గుర్తు పట్టకుండా ఉండడానికి రాజేశ్‌రెడ్డి, మిత్రుడు సల్మాన్ ఇద్దరు హెల్మెట్లు పెట్టుకున్నారు. పాప చేతులు, కాళ్లు కట్టేసి, నోటికి ప్లాస్టర్ వేసి విజయవాడ తీసుకుళ్లిపోయారు. అక్కడి నుంచి సల్మాన్ స్నేహితురాలు షేక్ బషీరాతో సోదరుడు శ్రీనివాసులురెడ్డికి ఫోన్ చేయించి రూ.50 లక్షలు డిమాండ్ చేశారు. ఈ విషయం సోదరుడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు మొబైల్ ఫోన్లపై నిఘా పెట్టి వీరిని టోల్‌గేట్ దగ్గర పట్టుకుని అరెస్ట్ చేశారు. ఆ కేసులో జైలుకు వెళ్లిన రాజేశ్‌రెడ్డి బెయిల్‌పై బయటకు వచ్చి, కనిగిరిలో తలెత్తుకు తిరగకలేక విశాఖపట్నం వచ్చేశాడు. ఎనిమిది నెలలుగా ఇక్కడే ఉంటున్నారు. ఆర్థిక సమస్యలు,పైగా కుటుంబ కలహాలతో ఇప్పుడు మొత్తం కుటుంబం ఆత్మహత్య చేసుకుంది.

ఆధార్ అస్తవ్యస్తం!

....3వ పేజీ తరువాయి

ఇచ్చే వృద్ధాప్య పింఛన్ కోసం జిల్లాలో వందలాది మంది బోగస్ కార్డులు తీసుకున్నారు. ఈ విషయమ్మై మంత్రి అయ్యన్నపాత్రుడు సైతం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో స్పందించిన కలెక్టర్ జిల్లాలో మీసేవ, ఆధార్ కేంద్రాల్లో సేవలను తాత్కాలికంగా నిలిపివేయాలని ఆదేశించారు. మొత్తం వ్యవహారంలో అక్రమాల నిగ్గు తేల్చేందుకు విచారణకు ఆదేశించారు. మీసేవ, ఆధార్ కేంద్రాల్లో గడిచిన ఏడాదికాలంగా జారీచేసిన కార్డుల వివరాలను సేకరిస్తున్నారు. యునిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా (యుఐఏఐ) కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఆధీనంలో పనిచేసే ఆధార్ కేంద్రాలు జిల్లాలో మండలానికి ఒకటి చొప్పున 43 వున్నాయి. నగరంలో మరో 16 కేంద్రాలు వున్నాయి. వీటిలో ప్రస్తుతం ఆరు మాత్రమే పనిచేస్తున్నాయి. వీటితోపాటు 336 మీ-సేవ కేంద్రాలు నడుస్తున్నాయి. ఆధార్ కేంద్రాలను కోనేరు రంగారావు కమిటీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పర్యవేక్షణలో ప్రతి మండలంలో తహసీల్దార్లు తనిఖీ చేయాల్సి వుంటుంది. అయితే వారి తనిఖీలు నామమాత్రం కావడంతో కొందరు ఆధార్, మీసేవా కేంద్రాల నిర్వాహకులు పెద్దఎత్తున అక్రమాలకు పాల్పడారు. ఆధార్ కార్డులో చిరునామాల మార్పు, వయస్సు, ఇతరత్రా దిద్దుబాట్లు గతంలో కోనేరు రంగారావు కమిటీ ఆధీనంలో వున్న కేంద్రాల్లో మాత్రమే చేసేవారు. ఇటీవల కాలంలో కొన్ని ప్రైవేటు నెట్ సెంటర్లకు కూడా ఆధార్ కార్డుల్లో సవరణకు అనుమతులు ఇవ్వడంతో పెద్దఎత్తున అక్రమాలు చోటుచేసుకున్నాయి. ఇటువంటి అక్రమాలు జిల్లాలో నర్సీపట్నం, అనకాపల్లి, పాడేరు రెవెన్యూ డివిజన్లలో పెద్దఎత్తున చోటుచేసుకున్నట్టు వెలుగు చూసింది. పాడేరులో కొన్ని మీ సేవా కేంద్రాలు, నెట్ సెంటర్లలో అడ్డగోలుగా ఆధార్ కార్డులలో మార్పుల, చేర్పులు చేయడంపై ఏడాది కిందటే కొందరు ఫిర్యాదుచేశారు. కేసులు కూడా నమోదయ్యాయి. అయితే నేటికీ ఒక్కరిపై కూడా చర్యలు లేవు. ఇదిలావుండగా ప్రస్తుతం జిల్లాలో అన్ని మీసేవ, ఆధార్ కేంద్రాలలో నిబంధనలకు వ్యతిరేకంగా వైద్యుల ధ్రువీకరణ పత్రాలను చూపి తప్పుల పేరిట ఎడాపెడా మార్పులు చేసేశారు. ఈ విధంగా తప్పుడు ధ్రువీకరణ పత్రాలు పొందిన అనేకమంది పింఛన్లు, రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. గతంలో ప్రభుత్వం నిర్వహించిన ప్రజాసాధికార సర్వే వెబ్‌సైట్‌లో పొందుపరిచిన వివరాలతో ఇవి సరిపోలకపోవడంతో పెద్దఎత్తున అక్రమాలు చోటుచేసుకున్నాయని నిర్ధారణకు వచ్చిన కలెక్టర్ సమగ్ర విచారణకు ఆదేశిచారు. ఆధార్‌లో తప్పుల సవరణ ముసుగులో మీసేవా, ఆధార్ కేంద్రాల్లో జరిగిన అక్రమాల వ్యవహారంలో కొందరు ప్రజాప్రతినిధుల హస్తం వున్నట్టు తెలిసింది. జిల్లాలో ప్రభుత్వ పర్యవేక్షణలో వున్న 49 ఆధార్ కేంద్రాల్లో మాత్రమే తప్పుల సవరణ చేయాల్సి వుండగా, ప్రైవేటు సెంటర్లకు యూఐఏఐ నుంచి అనుమతులు వచ్చేలా కొందరు ఎమ్మెల్యేలు ఒత్తిడి చేసినట్టు తెలిసింది.

క్రిమినల్ కేసులు పెడతాం: కలెక్టర్

జిల్లాలో ఆధార్‌లో తప్పుల సవరణ పేరుతో జరిగిన అక్రమాలపై కలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌ను వివరణ కోరగా ఆధార్ తప్పిదాలపై విచారణకు ఆదేశించామని తెలిపారు. అక్రమాలకు పాల్పడినట్టు రుజువైతే కేంద్రాల నిర్వాహకులపై క్రిమినల్ కేసులు తప్పవన్నారు. కొత్తగా మంజూరైన పింఛన్, రేషన్ కార్డులు ప్రజాసాధికార సర్వే వివరాల ఆధారంగా పంపిణీ చేస్తాన్నారు.

ఉపాధి ఆఫీసుల్లో మెరుగైన సేవలు

- మంత్రి పితాని సత్యనారాయణ

విశాఖపట్నం, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): ఉపాధి కల్పనా కార్యాలయాలను కంప్యూటరీకరించడం ద్వారా నిరుద్యోగులకు మరిన్ని మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం సిద్ధం గా వుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ, ఫ్యాక్టరీల శాఖ మంత్రి పితాని సత్యనారాయణ అన్నారు. విశాఖపట్నంలో హోటల్ ఫెయిర్ ఫీల్డ్ మారియట్‌లో గురువారం భారత ప్రభుత్వ విదేశీ వ్యవహారాల శాఖ, ఏపీ ఓవర్‌సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ ఆధ్వర్యంలో రెండు రోజుల వర్క్‌షాప్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏపీ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోషియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. జిల్లా ఎంప్లాయ్‌మెంట్ అధికారి ఈతకోట వెంకటరత్నం పాల్గొన్నారు.

7న లోకేష్ అనంతగిరి రాక

జన్మభూమి, 5కే రన్‌లో పాల్గోనున్న మంత్రి



టూరిజం రెస్టారెంట్ ఆవరణలో స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, సబ్ కలక్టర్

అనంతగిరి రూరల్, జనవరి 4: రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఏడో తేదీన అనంతగిరి రానున్నారు. పర్యాటకాభివృద్ధి సంస్థ అతిథి గృహం ఆవరణలో ఏర్పాటు చేయనున్న జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి హాజరవుతారు. ఈ నేపథ్యంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు ఏర్పాట్లను ప్రారంభించారు. అంతకుముందు వెయ్యి మంది విద్యార్థులతో నిర్వహించే 5కే రన్‌లో ఆయన పాల్గొంటారు. ఈ రన్‌ని బీసుపురం నుంచి అనంతగిరి వరకు లేదా అనంతగిరి నుంచి బొర్రా జంక్షన్ వరకు నిర్వహించేందుకుగల సాధ్యాసాధ్యాలను పాడేరు సబ్‌కలెక్టర్ బాలాజీ డీకే, ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు గురువారం ఇక్కడకు వచ్చి పరిశీలించారు. సీఐ వెంకునాయుడు, ఎస్ఐ వెంకన్న, తహసీల్దార్ జయప్రకాశ్, గిరిజన సంక్షేమ శాఖ డీఈఈ వంశీ, ఎంపీడీవో రమేష్‌రామన్, ఏఈ అప్పలనాయుడు, ఎస్ఎఫ్‌సీ డైరెక్టర్ భూర్జలక్ష్మి, జడ్పీ ఉపాధ్యక్షులు అప్పారావు, ఎంపీపీ పైడితల్లి తదితరులు వీరితోపాటు వున్నారు. అంతకుముందు జడ్పీ ఛైర్‌పర్సన్ లాలం భవాని, టీడీపీ నాయకులతో తహసీల్దార్ కార్యాలయంలో సమావేశమై, లోకేష్ పర్యటన ఏర్పాట్లపై చర్చించారు.

రేషన్ డిపోల్లో విజిలెన్స్ దాడులు



డిపోలో తనిఖీలు చేస్తున్న అధికారులు

చోడవరం టౌన్, జనవరి 4: పట్టణంలోని యడ్లవీధి, బోళ్ల వీధిల్లోని 4, 9 నంబర్ల రేషన్ డిపోల్లో గురువారం విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. చంద్రన్న సంక్రాంతి సరుకుల పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరగకుండా ఉండేందుకు విజిలెన్స్ తహసీల్దార్ సుమబాల, సీఐ నారీమణి, సిబ్బందితో కలిసి ఈ తనిఖీలు చేపట్టారు.

ఎనిమిది డిపోల్లో తనిఖీలు

మాడుగుల, జనవరి 4: మండల కేంద్రంలో గురువారం రేషన్ డిపోలపై విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. రెండు టీమ్‌లుగా ఏర్పడి మాడు ఎనిమిది రేషన్ డిపోల్లో తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో చంద్రన్న సంక్రాంతి సరుకులు వినియోగదారులకు ఏ విధంగా అందుతున్నాయి..? దాని క్రమంలో సమాచారం ఉందా? లేదా? అనే విషయంపై ఆరా తీశారు. అలాగే ఇప్పటి వరకూ రేషన్ లబ్ధిదారులకు అందించిన సరుకులు మినహా రేషన్‌డిపోల్లో ఉన్న సరుకుల నిల్వలను పరిశీలించారు. అన్ని డిపోల్లో రికార్డులను అనుసరించే సరుకులు ఉండడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ తనిఖీల్లో రెండు టీమ్‌ల విజిలెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.





మాట్లాడుతున్న డీఈవో బి.లింగేశ్వరరెడ్డి... హాజరైన ఉపాధ్యాయులు

సీఎం సభకు విద్యార్థులను సంసిద్ధం చేయండి

డీఈవో లింగేశ్వరరెడ్డి

నర్సీపట్నం రూరల్, జనవరి 4: ధర్మసాగరంలో శుక్రవారం జరగనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు సభకు విద్యార్థులను సంసిద్ధం చేయాలని జిల్లా విద్యా శాఖ అధికారి బి.లింగేశ్వరరెడ్డి సూచించారు. నర్సీపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (మెయిన్)లో మండలంలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులతో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సభా ప్రాంగణంలో వినూత్న విద్యా బోధన పరికరాల మేళా, విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు, కళా నృత్యాల ఏర్పాటుకు సన్నాహాలు చేయాలని సూచించారు. ఇంకా ఏమైనా వినూత్నమైన కార్యక్రమాలు ఉంటే తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా అప్రమత్తంగా ఉండాలని ఎంఈవో సాయిశైలజకు సూచించారు. అలాగే విద్యార్థుల సౌకర్యార్థం ప్రథమ చికిత్స పెట్టెలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్వశిక్షాభియాన్ ప్రాజెక్ట్ అధికారి శివరామ్‌ప్రసాద్, పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.జి.నాథ్, ప్రధానోపాధ్యాయులు సాల్మన్‌రాజ్, సిహెచ్.సత్యనారాయణ పాల్గొన్నారు.

శిశువు మృతి

చింతపల్లి వైద్యుల నిర్లక్ష్యం కారణమని కుటుంబ సభ్యుల ఆరోపణ

గూడెంకొత్తవీధి జనవరి 4: చింతపల్లి వైద్యుల నిర్లక్ష్యం కారణంగా శిశువు మృతి చెందినట్టు తల్లిదండ్రులు కుమారస్వామి, ఈశ్వరమ్మ ఆరోపించారు. బాధితుల కథనం ప్రకారం... గురువారం ఉదయం ఈశ్వరమ్మకు పురిటినొప్పులురావడంతో చింతపల్లి సీహెచ్‌సీకి తీసుకు వెళ్లారు. ఆస్పత్రికి వెళ్లిన సమయంలో నొప్పులు ఆగిపోవడంతో ప్రసవానికి ఇంకా సమయం ఉందని ఐరన్ పోలిక్‌యాసిడ్ మాత్రలను ఇచ్చి సిబ్బంఇకి ఇంటికి పంపించేశారు. మధ్యాహ్నం మళ్లీ నొప్పులు రావడంతో ఆస్పత్రికి తీసుకు వెళ్లారు. అయితే ఆస్పత్రిలో ప్రసవం పొందినప్పటికీ జన్మించిన మగ శిశువు క్షణాల వ్యవధిలో మృతి చెందిందన్నారు. వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే తన శిశువు మరణించందని, వైద్యులు సకాలంలో స్పందించి ఉంటే ఈ సమస్య వచ్చేదికాదని ఆమె భోరున విలపించింది.

అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి

ఆర్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు పాపారావు

నర్సీపట్నం టౌన్, జనవరి 4: అరకులోయ మండలం లోతూరు గ్రామంలో గిరిజన మూగ, చెవిటి బాలికపై అత్యాచారానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని రెల్లి హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు యర్రంశెట్టి పాపారావు డిమాండ్ చేశారు. గురువారం నర్సీపట్నంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ... అమాయకులైన మూగ, చెవిటి బాలికలపై దయ చూపించాల్సిందిపోయి ఆకృత్యాలకు పాల్పడడం దారుణమన్నారు. ఇటువంటి వారిని కఠినంగా శిక్షించాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. అలాగే సంఘటనను వెలుగులోకి రాకుండా దాచిపెట్టిన సెక్యూరిటీ అధికారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. బాధిత బాలికకు మెరుగైన వైద్యం, నష్టపరిహారం, ప్రభుత్వం ఉద్యోగం, సొంత ఇంటిని అందించాలని కోరారు. అలాగే విశాఖ మూడో పట్టణ పోలీసు స్టేషన్‌లో అత్యాచారం చేయబోయిన సీఐ వెంకటరావుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఎం.లోవరాజు, ఎస్.ధనార్జున్, ఆర్.నాగరాజు, ఎం.అప్పారావు, పాత్రుడు పాల్గొన్నారు.

మత్స్యకారుల సంక్షేమానికి రూ.3 కోట్లు

మత్స్య శాఖ జాయింట్ డైరెక్టర్ శంకరరావు



రాంబిల్లి, జనవరి 4: జిల్లాలోని మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం రూ.3 కోట్లు మంజూరు చేసిందని ఆ శాఖ సంయుక్త కార్యదర్శి పి.శంకరరావు చెప్పారు. మండలంలోని మామిడివాడ గ్రామానికి గురువారం వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడారు. అర్హత కలిగిన మత్స్యకారులకు వలలు, ఫైబర్ బోట్లు, జీపీఎస్ సెట్లు తదితర చేపల వేట సామగ్రిని 50 నుంచి 75 శాతం రాయితీపై అందిస్తామన్నారు. ఫైబర్ బోట్లను 50 శాతం రాయితీపై అందిస్తామన్నారు. ఈ యూనిట్ ధర రూ.5 లక్షలు కాగా, రూ.2.5 లక్షలు రాయితీ లభిస్తుందని చెప్పారు. జిల్లాలో 26 మందికి ఫైబర్ బోట్లు ఇవ్వాలని లక్ష్యంగా నిర్దేశించినట్టు చెప్పారు. అలాగే జీపీఎస్ సెట్లను 75 శాతం రాయితీపై అందిస్తామన్నారు. అలాగే వలలను 75 శాతం రాయితీపై 300 మందికి అందించాలని లక్ష్యంగా నిర్ణయించినట్టు ఆయన తెలిపారు.

- అర్హులందరికీ సంక్షేమ పథకాలు
- 15 వేల మొక్కలతో పరిఢవిల్లుతున్న పచ్చదనం
- వీధుల్లో ఎల్‌ఈడీ వెలుగులు
- ఇంకుడు గుంతలతో భూగర్భ జలాల పరిరక్షణ
- ఉపాధి నిధులతో సాగునీటి వనరుల అభివృద్ధి
- సశక్తీకరణ్ పురస్కారంతో జాతీయ స్థాయిలో గుర్తింపు
- రాష్ట్రస్థాయిలో ఉత్తమ పంచాయతీ అవార్డు



పంచాయతీలో శత శాతం మౌలిక సదుపాయాలు

వీధులన్నీ సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు

ప్రతి ఇంటికీ కుళాయి, వంట గ్యాస్ కనెక్షన్, మరుగుదొడ్డి

ఆంధ్రజ్యోతి ఫోకస్


ఆదర్శం: ధర్మసాగరం

- నేడు ధర్మసాగరంలో జన్మభూమి-మాఊరు... హాజరు కానున్న సీఎం చంద్రబాబు

మూడేళ్ల క్రితం వరకు అన్ని పంచాయతీల మాదిరిగానే ఆ పంచాయతీలో కూడా మౌలిక సదుపాయాలు అంతంతమాత్రంగానే వుండేవి. ప్రజలు నిత్యం సమస్యలతో సహజీవనం చేసేవారు. మట్టి రోడ్లు వర్షాకాలంలో బురదతో అధ్వానంగా వుండేవి. కొద్ది మంది ఇళ్లల్లోనే మరుగుదొడ్లు వుండేవి. తాగునీటి సరఫరా వున్నప్పటికీ సుక్షిత జలం కాదు. అర్హులైన వారిలో కొందరికే ప్రభుత్వ పథకాలు అందేవి...కానీ తరువాత ఆ పంచాయతీ రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. ప్రజాప్రతిథులు, అధికారులు కలిసి ఒక ప్రణాళిక ప్రకారం గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టారు. వీధులన్నీ సిమెంటు రోడ్లుగా మారాయి. ఇరువైపులా మొక్కలు నాటారు. ఇప్పుడవి చెట్లుగా ఎదిగాయి. ప్రతి ఇంటికి తాగునీటి కుళాయి కనెక్షన్, అన్ని ఇళ్లల్లో మరుగుదొడ్లు వున్నాయి. నిరుపేదలందరికీ పక్కా ఇళ్ల నిర్మాణం జరిగింది. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతున్నాయి. ఇంకుడు గుంతలు, పంటల కుంటల నిర్మాణం జరిగింది. ఎన్టీఆర్ సుజల ప్లాంట్ ఏర్పాటైంది. సాంకేతికతను అందిపుచ్చుకుని నగదు రహిత లావాదేవీలు నిర్వహిస్తున్నారు. మిగిలిన పంచాయతీలకు ఆదర్శంగా నిలిచి, 2016లో దీన్‌దయాల్ ఉపాధ్యాయ పంచాయత్ సశక్తీకరణ్ పురస్కారాన్ని అందింది నర్సీపట్నం మండలం ధర్మసాగరం పంచాయతీ. ఎంపీపీ, సర్పంచ్‌ల కృషితోపాటు పంచాయతీని దత్తత తీసుకున్న మంత్రి అయ్యన్నపాత్రుడు సతీమణి సహాయ సహకారాలతో ప్రగతి పథంలో దూసుకుపోతోంది. జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శుక్రవారం ధర్మసాగరంలో జరిగే గ్రామసభకు హాజరు కానున్న నేపథ్యంలో ఈ పంచాయతీపై 'ఆంధ్రజ్యోతి' ఫోకస్.

ధర్మసాగరం (నర్సీపట్నం టౌన్), జనవరి 4: నర్సీపట్నం ఎంపీపీ సుకల రమణమ్మ స్వగ్రామం ధర్మసాగరం. ఆమె గతంలో పంచాయతీ సర్పంచ్‌గా వ్యవహరించారు. గ్రామంలో నెలకొన్న సమస్యపై అధ్యయనం చేసి, అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రాధాన్యతాక్రమంలో ఒక్కొక్క సమస్యను పరిష్కరించుకుంటూ ముందుకు సాగారు. ఏడాది తరువాత తెలుగుదేశం అధికారంలోకి రావడం, స్థానిక ఎమ్మెల్యే అయ్యన్నపాత్రుడు మంత్రి కావడం, ఆయన భార్య పద్మావతి ధర్మసాగరం పంచాయతీని దత్తత తీసుకోవడంతో ఈ గ్రామం దశ ఒక్కసారిగా మారిపోయింది. అయ్యన్నపాత్రుడు గతంలో పంచాయతీరాజ్ శాఖను కూడా నిర్వహించడం మరింత ఊతమిచ్చింది.

- ప్రతి వీధిలో సిమెంట్ రోడ్డు వేశారు. రూ.3.11 కోట్లతో 47 సీసీ రోడ్ల నిర్మాణం జరిగింది.
- రహదారులకు ఇరువైపులా 15 వేలకు పైగా మొక్కలు నాటారు.
- ప్రతి ఇంటిలో మరుగుదొడ్డి వుంది.
- రూ.12.87 లక్షలతో 585 ఇంకుడుగుంతలు తవ్వారు.
- పంటకాలువల అభివృద్ధి, సీసీ ఛానెల్ లైనింగ్ పనులు, దుగ్గాడలో నాలుగు చెక్ డ్యాల నిర్మాణం, ఇతర ఇరిగేషన్ పనుల కోసం రూ.2.16 కోట్లు ఖర్చు చేశారు.
- గృహనిర్మాణ పథకంలో భాగంగా గ్రామంలో 70 ఇళ్లు మంజూరు కాగా మొదటి విడతలో రూ.51 లక్షలు, రెండో విడతలో రూ.54 లక్షలు లబ్ధిదారులకు అందజేశారు.
- 341 మంది రైతులకు రూ.1.22 కోట్ల పంట రుణమాఫీ జరిగింది.
- డ్వాక్రా సంఘాలకు రూ.51 లక్షల మేర స్త్రీ నిధి కింద జమ అయ్యింది..
- రూ.33.50 లక్షలతో ఎన్టీఆర్ సుజల పథకం, వాటర్‌ట్యాంకు, మినీ వాటర్‌ట్యాంకులను నిర్మించారు.
- పాఠశాలలో ఆర్వోప్లాంట్, డిజిటల్ క్లాస్ రూమ్‌లను ఏర్పాటు చేశారు.
- 448 మంది పింఛన్‌దారులు ప్రభుత్వం నుంచి నెలకు రూ.4.85 లక్షలు పొందుతున్నారు.
- ప్రతి ఇంటిలో వంటగ్యాస్ కనెక్షన్ వుంది.
- చంద్రన్న బీమా పథకంలో 2002 మంది చేరారు.
- వీధుల్లో ఎల్‌ఈడీ దీపాలు అమర్చారు.



రక్షిత మంచినీటి పథకం ట్యాంకు

పంచాయతీ	ధర్మసాగరం
జనాభా	3,084
నివాసాలు	722
మగవారు	1439
ఆడవారు	1645
జాబ్‌కార్డులు	915
ఉపాధి కూలీలు	1470
రేషన్ కార్డులు	1312
డ్వాక్రా సంఘాలు	72

గ్రామస్తుల సహకారం మరువలేనిది



ధర్మసాగరం పంచాయతీని నేను దత్తత తీసుకున్నప్పటికీ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి ప్రజలు ఎంతో సహకారం అందించారు. రాష్ట్రంలో ఏ పంచాయతీలో లేని విధంగా ఇక్కడ శతశాతం సీసీ రోడ్లు, వీధుల్లో ఎల్‌ఈడీ దీపాలు, ప్రతి ఇంటిలో వంట గ్యాస్ కనెక్షన్, మరుగుదొడ్డి, కుళాయి ఏర్పాటు చేయించాం. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయి.

- చింతకాయల పద్మావతి



సీసీ రోడ్లు... గ్రామంలో అన్ని రహదారులు ఇంతే...

మంత్రి సతీమణి సహకారంతోనే...



నా కృషితోపాటు మంత్రి అయ్యన్నపాత్రుడు సతీమణి పద్మావతి మా పంచాయతీని దత్తత తీసుకున్నారు. ఆమె సహాయ సహకారాలతో ధర్మసాగరాన్ని ప్రగతి పథంలో నడిపించాం. ఆమె తరచూ గ్రామాన్ని సందర్శించి, అభివృద్ధి పనులకు సంబంధించి సలహాలు, సూచనలు ఇచ్చేవారు. మంత్రి అయ్యన్న సహకారంతో అభివృద్ధి పనులు, పథకాలకు అవసరమైన నిధులు త్వరగా మంజూరు అయ్యేవి. ధర్మసాగరం పంచాయతీని ఆదర్శంగా తీర్చి దిద్దడంతో 2016లో ప్రధానమంత్రి చేతులమీదుగా సశక్తీకరణ్ పురస్కారాన్ని అందుకున్నాం. గత ఏడాది అక్టోబర్ 2న విజయవాడలో ముఖ్యమంత్రి చంద్రబాబు చేతులమీదుగా అవార్డు అందుకున్నాం. భవిష్యత్‌లో ఇదే స్ఫూర్తితో గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చి దిద్దుతాం.


- సుకల రమణమ్మ, ఎంపీపీ, నర్సీపట్నం



ప్రతి ఇంట్లో ఇలాంటి ఇంకుడు గుంతలే...



రహదారికి ఇరువైపులా పచ్చదనం



ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకం

వృద్ధ దంపతులకు పుత్రశోకం

- ప్రమాదాల్లో ముగ్గురు కొడుకులూ మృతి
- పెళ్లీడుకొచ్చాక ఒక్కొక్కరినీ కబళించిన మృత్యువు
- తలకొరివి పెట్టాల్సిన వారికే చితి పేర్చాల్సిన దుస్థితి
- ముదిమి మీదపడగా మిగిలిన కడుపుకోత
- మౌనంగా కుమిలిపోతున్న దంపతులు
- ఇక మాకా దేవుడే దిక్కని నిర్వేదం
- ఆయన నిర్ణయం ఎలా ఉంటే అలాగే జరగనీ అని వ్యాఖ్యానం

ఇది కన్నీటి కథ

అంతులేని వ్యథ


విధి వంచితులు ఈ దంపతులు



గణపతిరావు, అప్పలనర్సమ్మ



ఉమా



మధు



రమేష్

'ఎక్కడో దూరాన కూర్చున్నావు...ఇక్కడ మా తలరాతలు రాస్తున్నావు...చిత్రమైన గారడీ చేస్తున్నావు.... తమాష చూస్తున్నావు'...వారి జీవితాన్ని తరచిచూస్తే ఈ సినీ గేయరచయిత వర్ణన అక్షర సత్యమనిపిస్తుంది. ముగ్గురు కొడుకులు పుట్టారని మురిసిపోయారు. వారి భవిష్యత్తు కోసం నగరానికి వలస వచ్చారు. కొడుకులు ఉన్నత చదువులు చదవక పోయినా జీవితంలో స్థిరపడి తమ కాళ్లపై తాము నిలబడడంతో పొంగిపోయారు. వారిని ఓ ఇంటి వారినిచేసి శేషజీవితాన్ని కొడుకులు, కోడళ్లు, మనవళ్లతో హాయిగా గడిపేద్దామని కలలు గన్నారు. వారు అనుకున్నది ఒకటి. విధి తలచింది మరొకటి. ఇంట్లో మరణమృదంగం ప్రారంభమయింది. ఒక్కో కొడుకుని మృత్యువు కబళించింది. చివరికి మిగిలింది వృద్ధ దంపతులే. చుట్టూ అంధకారం...దిక్కుతోచని స్థితిలో 'తమకే ఎందుకిలా...' అని తల్లుకుంటూ కుమిలికుమిలి రోదిస్తున్నారు.

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

తల్లిదండ్రుల జీవితానికి బిడ్డలే భరోసా. ముదిమి మీదపడినపుడు, వార్ధక్య సమస్యలు ఎదుర్కొన్నప్పుడు పిల్లలు ఉన్నారన్న నమ్మకం తల్లిదండ్రులు ప్రశాంతంగా జీవితాన్ని కొనసాగించేందుకు భరోసాగా నిలుస్తుంది. పున్నామ నరకం నుంచి తప్పించేందుకు ఒక్క కొడుకు చాలు. కానీ వారికి ముగ్గురు కొడుకులు. ఇక తమ జీవితానికి ఏ లోటూ లేదని భావించేవారు. 'మీ కేంటి... బంగారంలాంటి ముగ్గురు బిడ్డలు' అంటూ తెలిసిన వారు వ్యాఖ్యానిస్తుంటే ఆ వృద్ధ దంపతులు లోలోన పొంగిపోయే వారు. తామెంతో అదృష్టవంతులమని మురిసిపోయేవారు. వారు ఆశించింది ఒకటి. విధి శాసించింది మరొకటి. పెళ్లీడు కొచ్చాక ఒక్కో కొడుకుని ప్రమాదాల రూపంలో మృత్యువు కబళిస్తుంటే వారు నిస్సహాయులే అయ్యారు. ఎందుకలా జరుగుతోందో, తామేం తప్పుచేశామో అర్థంకాని స్థితిలోనే ముగ్గురు బిడ్డలూ కనుమరుగైపోయారు. ఇప్పుడు మిగిలింది ఆ వృద్ధ దంపతులే. ఇది దేవుని శాపమా....తమ పాపమా అన్నది అర్థంకాక కుమిలి కుమిలి రోదిస్తున్నారు. వెలుతులోనే ఉన్నా చీకటి కమ్ముకున్న ప్రపంచంలో 'ఇంకా తామెవరి కోసం బతకాలి' అంటూ కనిపించని ఆ దేవుడిని వేదనా భరిత హృదయంతో ప్రశ్నిస్తున్నారు. పోతినమల్లయ్యపాలెంలో నివాసం ఉంటున్న దురగాసి గణపతిరావు (65), అప్పలనర్సమ్మ (60) దంపతుల దీనగాథ ఇది. పదకొండేళ్ల క్రితం అంటే 2006లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ కొడుకు దూరమయ్యాడు. సరిగ్గా రెండేళ్ల తరువాత మరో కొడుకుని ప్రమాదం పొట్టన పెట్టుకుంది. కనీసం మూడోవాడైనా మిగిలాడనుకుంటే గత ఏడాది డిసెంబర్ 29న ఆ ఆశను భగవంతుడు చెరిపేశాడు. ప్రమాదవశాత్తు మట్టిపెల్లలు జారిపడిన ఘటనలో చివరి కొడుకు ఊపిరి ఆగిపోవడంతో ఆ దంపతుల శోకం వర్ణనాతీతం. 'భగవంతుడుతమనే ఎందుకీ భూమ్మీద మిగిల్చాడంటూ' అంటూ కనిపించిన వారందరినీ ప్రశ్నిస్తున్న వారి ఆవేదన వారి మాటల్లోనే...

పిల్లల భవిష్యత్తే చుక్కానిగా...

మాది విజయనగరం జిల్లా బోగాపురం మండలం నందిగాం గ్రామం. మాకు ముగ్గురు కొడుకులు. పెద్దవాడు ఉమామహేశ్వరరావు, రెండో వాడు మధు, మూడో వాడు రమేష్. మాది వ్యవసాయ కుటుంబం. కోట్ల విలువైన ఆస్తులు లేకపోయినా కొడుకులే వెలకట్టలేనంత సంపదని మురిసిపోయే వాళ్లం. పెద్దవాడు ఉమామహేశ్వరరావు పదో తరగతి పూర్తి చేయగానే ఏ కళాశాలలో చేర్చితే వాడి భవిష్యత్తు బాగుంటుందన్న చర్చ వచ్చింది. ఊర్లో కంటే విశాఖ వెళితే ఎక్కువ కళాశాలలుంటాయని, పిల్లల భవిష్యత్తు బాగుంటుందని పలువురు సూచించడంతో మాకూ అదే సరైనదని అనిపించింది. మధురవాడలో బంధువులు ఉండడంతో ఇరవై ఏళ్ల క్రితం పిల్లల్ని తీసుకుని పోతినమల్లయ్యపాలెం వచ్చాం. ఓ ఇల్లు అద్దెకు తీసుకుని మకాం పెట్టాం. జాతర పక్కనే ఒక పాన్‌షాప్ పెట్టుకుని జీవనం ప్రారంభించాం. ఇంటర్ వరకూ చదివి తర్వాత ముగ్గురు పిల్లలూ సివిల్ కాంట్రాక్టర్‌లుగా వ్యాపారాల్లో స్థిరపడడంతో తమ నిర్ణయం సరైనదేనని మురిసిపోయాం. పిల్లలకు పెళ్లీడు వస్తుండడంతో మంచి సంబంధాలు చూసి వారిని ఓ ఇంటివారిని చేసి మా బాధ్యత తీర్చుకోవాలని భావించాం. ఇంతలోనే విధికి కన్నుకుట్టింది. మా కుటుంబంపై పగబట్టింది. ప్రమాదాల రూపంలో మా కొడుకుల్ని ఒక్కొక్కరినీ పొట్టన పెట్టుకుంది. సరిగ్గా పన్నెండేళ్ల క్రితం మా ఇంట మరణ మృదంగం మొదలయింది. మా బిడ్డల్ని ఒక్కొక్కరినీ పొట్టన పెట్టుకుంది. వేర్వేరు ప్రమాదాల రూపంలో ప్రాణాలు కబళించింది. చేతికి అందుకొచ్చిన కొడుకులు అందనంత దూరానికి తరలిపోయాక ఇక మాకు మిగిలింది శోకమే అంటూ గుండెలవిసేలా రోదించారు. మా కష్టం పగవారికి కూడా వద్దు.

2006, జనవరి 22 మాకు కాళరాత్రి

దాదాపు పన్నెండేళ్ల క్రితం 2006, జనవరి 22వ తేదీ రాత్రి మాకు కాళరాత్రి. మా రెండో అబ్బాయి మధు (23) ఆ రాత్రి మల్కాపురంలో పరస జరుగుతుంటే మోటారు సైకిల్‌పై వెళ్లాడు. 23న తెల్లవారు జామున తిరిగి ఇంటికి వస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు. కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ ప్రాణాలు విడిచాడు. వాడి చివరి చూపు కూడా దక్కకపోయే దేమో. కానీ మా పాన్‌షాప్‌లో అప్పుడప్పుడూ వాడు కూర్చోవడం, విశాఖ ఉత్సవ్‌లో భాగంగా జాతర వద్ద బందోబస్తు నిర్వహించే ఓ కానిస్టేబుల్‌తో వాడికి ఆ విధంగా పరిచయం ఏర్పడడంతో అతనిచ్చిన సమాచారం వల్లే మాకు కడసారి చూపైనా దక్కింది. ప్రమాదం జరిగిన తర్వాత బాధితుడు ఎవరో తెలియక అంతాఅయ్యో అని చూస్తుండిపోయారు. స్థానికుల సమాచారం మేకు తొలుత మల్కాపురం ఈఎస్ఐ ఆసుపత్రికి, ఆ తర్వాత కేజీహెచ్‌కి తరలించారు. ఆ సమయంలో మధుని గుర్తుపట్టిన కానిస్టేబుల్ పీఎంపాలెం పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి మా బంధువులకు తెలిపారు. కానిస్టేబుల్ గుర్తుపట్టకపోతే మధు మరణవార్త మాకు తెలిసుండేది కాదేమో.


పెద్ద కొడుకు మరణం మరీ ఘోరం

ఇక మా పెద్ద కొడుకు ఉమ మృతి మర్చిపోలేని ఘోరం. 2008, జూలై 11న ఉదయం 11 గంటల సమయంలో మా బంధువుల అబ్బాయి (అప్పనర్సమ్మ అక్క సీతారత్నం కొడుకు) రాజు ఇంటికి వచ్చాడు. వాడితో కలిసి మా పెద్ద కొడుకు ఉమ క్యారేజీ పట్టుకుని పనికి వెళ్లిపోయాడు. సాయంత్రం ఆరు గంటల సమయంలో రాజు ఫోన్ చేశాడు. 'బాబాయ్ ఫోన్ తీయడం లేదు పిన్ని...ఉమకి ఏదో ప్రమాదం జరిగిందట' అంటూ అప్పలనర్సమ్మకు చెప్పాడు. ఎందుకో భయం వేసింది. మా వారికి ఫోన్‌చేసి విషయం చెప్పాను. అప్పటికే మా బంధువులంతా ఇంటికి చేరుకున్నారు. పెద్ద ప్రమాదం ఏమీ లేదంటూనే కేజీహెచ్‌కు తీసుకెళ్లారు. అక్కడకి వెళ్లిన తర్వాత ఉమ మృతి చెందాడని తెలిసి గుండెపగిలింది. అనంతగిరి వద్ద లే అవుట్ కోసం భూమి చదును చేస్తుండగా రెండు లారీలు ఒకేసారి వెనక్కి వస్తుండగా గమనించక పోవడంతో వాటి మధ్యన ఉమ చిక్కుకుని నుజ్జునుజ్జయిపోయాడు. కొన ఊపిరితో కేజీహెచ్‌లో చేర్పించగా అక్కడ ప్రాణం పోయింది. అప్పటికి రెండేళ్ల క్రితమే రెండో కొడుకుని కోల్పోయాం. ఆ విషాదం నుంచి తేరుకోక ముందే మరో కొడుకు దూరమవ్వడంతో ఇక మా ఆవేదన ఎవరికి చెప్పుకోం. ఈ ఘటన మమ్మల్ని మరింత కుంగదీసింది.

ఒక్కడైనా మిగిలాడనుకుంటే...

ముగ్గురు కొడుకుల్లో ఇద్దరిని మృత్యువు మింగేసింది. కనీసం ఒక్కడైనా మిగిలాడని ఆశలన్నీ వాడిపైనే పెట్టుకున్నాం. రమేష్‌కు మూడు పదుల వయసు దాటడంతో పెళ్లి ప్రయత్నాలు మొదలు పెట్టాం. వాడు సివిల్ కాంట్రాక్టర్‌గా స్థిరపడడంతో కొద్దికాలం క్రితమే సొంతిల్లు కట్టుకున్నాం. ఇక, వాడికి పెళ్లిచేసేసి ప్రశాంతంగా శేషజీవితాన్ని గడిపేద్దామనుకుని సంబంధాలు వెతుకుతున్నాం. ఉప్పాడ వద్ద యూజీడీ పైపులైన్ పనుల కాంట్రాక్టు ఇటీవల వచ్చింది. డిసెంబర్ 29వ తేదీన పనులు పర్యవేక్షించేందుకు అక్కడికి వెళ్లాడు. ప్రమాదవశాత్తు మట్టిపెళ్లలు జారిపడిన ఘటనలో రమేష్ మృత్యువాత పడ్డాడు. మట్టి శిథిలాల కింద చిక్కుకు పోవడంతో ఊపిరాడక మృతి చెందాడు. ప్రమాద సమాచారం అందగానే మా మనసు కీడు శంకించింది. చివరి ఆశనైనా బతికించు స్వామీ అని కనిపించిన దేవుళ్లందరినీ వేడుకున్నాం. మా మొర ఏ దేవుడూ ఆలకించలేదు. మా భయమే నిజమైంది. మిగిలిన వాడు దూరమయ్యాడు. మమ్మల్ని ఒంటరివాళ్లను చేసి వెళ్లిపోయాడు.


రెండు గంటలు నరకం



మా జీవితాలకు చివరి ఆశ వాడే. వాడికీ ఏదో ప్రమాదం జరిగిందని తెలియగానే గుండె ఆగినంత పని అయింది. ఆఖరి కొడుకు రమేష్‌కు ఉప్పాడ వద్ద ప్రమాదం జరిగిందని బంధువులు ఫోన్ చేసి చెప్పారు. ఏం జరిగిందని అడిగితే పెద్ద ప్రమాదం ఏదీ లేదన్నారు. నా మనసు ఎందుకో కీడు శంకించింది. ఆ సమయానికి మావారు ఇంట్లో కూడా లేరు. ఫోన్ చేస్తే పనిచేయలేదు. ఎవరికి చెప్పాలో, ఎవరిని అడగాలో తెలియక రెండు గంటల పాటు నరకం అనుభవించాను. చివరికి మా వారు ఇంటికి రాగానే సమాచారం అందించాను. ఏం కాదులే...అని చెప్పి కేజీహెచ్‌కి తీసుకువెళ్లారు. తీరా వెళ్లాక నా భయమే నిజమయింది. వినకూడని వార్త విన్నాక కుప్పకూలిపోయాను. గుండె పగిలేలా ఏడ్చాను.

- దురగాసి అప్పలనర్సమ్మ

మా కష్టం పగవారికి కూడా వద్దు



ఏ కొడుకులను చూసి మేము సంతోషంతో పొంగిపోయే వాళ్లమో వాళ్లెవరూ మాకు లేకుండా పోయారు. మా తుదిశ్వాస వరకు వెన్నుదన్నుగా ఉండాల్సిన కొడుకులు ఒక్కొక్కరుగా కళ్లముందే ప్రాణాలు పోగొట్టుకున్నారు. ఎవరి భవిష్యత్తు కోసం సొంతూరు వదిలి నగరానికి వచ్చామో వారే లేకుండా పోయారు. నిస్సహాయులుగా మిగిలిపోయాం. మాలాంటి కష్టం పగవారికి కూడా రాకూడదు. ఎందుకు బతకాలో తెలియక పోయినా భగవంతుడు ఏం చేయాలనుకుంటున్నాడో... ఏమో. ఎలా రాసిపెట్టి ఉంటే అలా జరుగుతుంది.

- దురగాసి గణపతిరావు

సంక్షిప్తం



గుర్తు తెలియని మృతదేహం

శారదానదిలో గుర్తు తెలియని మృతదేహం

అనకాపల్లిటౌన్, జనవరి 4: మండలంలోని తుమ్మపాల వద్ద శారదానదిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని గురువారం ఉదయం స్థానిక వీఆర్వో శ్రీనివాసరావు గుర్తించారు. దీంతో ఆయన పోలీసులకు ఫిర్యాదు చేయగా, పట్టణ ఏఎస్ఐ అప్పారావు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. నది ఒడ్డున బట్టల సంచి, చెప్పులు ఉన్నట్టు ఏఎస్ఐ గుర్తించారు. 45 నుంచి 50 ఏళ్ల వయసు గల గుర్తు తెలియని వ్యక్తి బహిర్భూమికి వెళ్లి ప్రమాదవశాత్తూ నదిలో పడి చనిపోయి ఉంటాడని భావించారు. మరే ఇతర ఆధారాలు లభ్యం కాలేదని ఏఎస్ఐ అప్పారావు తెలిపారు.

ఎన్జీపాలెంలో కారు దగ్ధం



కశింకోట, జనవరి 4: మండలంలోని నూతనగుంటపాలెం వద్ద జాతీయరహదారిపై కారు గురువారం సాయంత్రం దగ్ధమయ్యింది. వివరాలిలా ఉన్నాయి. రాంబిల్లి ప్రాంతానికి చెందిన ఏసురాజు తన కారులో తాళ్లపాలెం వెళుతుండగా దారిలో నూతనగుంటపాలెం వచ్చేసరికి కారు ఇంజన్ భాగం నుంచి పొగలు రావడాన్ని గుర్తించాడు. దీంతో రోడ్డుపక్కన కారుని నిలిపివేశాడు. వెంటనే కారు నుంచి దిగినప్పటికే మంటలు వచ్చాయి. దీంతో స్థానికులు ఎలమంచిలి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. వీరు మంటలను అదుపుచేశారు.

దౌర్జన్యం కేసులో ఇద్దరికి రిమాండ్

చోడవరంటౌన్, జనవరి 4: పట్టణంలోని ఒక ప్రైవేటు ఆస్పత్రిలో ఎనిచేస్తున్న మహిళా సిబ్బందిపై డిసెంబర్ 31న రాత్రి దౌర్జన్యం చేసిన కేసులో అన్నవరానికి చెందిన ఇద్దరిని రిమాండ్‌కు తరలించగా, మరో ఆరుగురు బెయిల్ పొందారని ఎస్ఐ కె.మల్లేశ్వరరావు తెలిపారు. ఆదివారం రాత్రి ఆస్పత్రికి వచ్చి తనపై దౌర్జన్యం చేయడంపై సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశామన్నారు. గురువారం ఉదయం గొన్నాబత్తుల రామకృష్ణ, పుల్లేటి వెంకటేష్, దేశెట్టి మాధవరావు, సీతిన నాగరాజు, పాచిల రాజు, పొట్నూరు శంకరరావు, పినపోలు సూరిబాబు, నేమాల గణేష్ పోలీస్ స్టేషన్‌లో స్వచ్ఛందంగా లొంగిపోవడంతో అరెస్ట్ చేసినట్టు చెప్పారు. వీరిలో ఆరుగురు బెయిల్ పొందగా, ఇద్దరిని రిమాండ్‌కు తరలించినట్టు ఎస్ఐ మల్లేశ్వరరావు తెలిపారు.

జన్మభూమి సభను అడ్డుకున్న కేవీకే నిర్వాసితులు

భూసేకరణ పరిహారం పంపిణీలో జాప్యంపై నిరసన



నష్టపరిహారం ఇప్పించాలని డిమాండ్ చేస్తున్న భూ నిర్వాసితులు

పి.కొండెంపూడి(బుచ్చెయ్యపేట),జనవరి 4: కొండెంపూడి రెవెన్యూలో కృషి విజ్ఞాన కేంద్రం నిర్మాణానికి సేకరించిన భూములకు నష్టపరిహారం పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం భూనిర్వాసితులు పి.కొండెంపూడిలో జరిగిన జన్మభూమి-మాఊరు గ్రామసభను అడ్డుకున్నారు. ఎంపీడీఓ టి.కొండలరావు ఆధ్వర్యంలో అధికారులు నిర్వహిస్తున్నారు. కృషి విజ్ఞాన కేంద్రం నిర్మాణానికి స్థలాన్ని సేకరించారని, రెండేళ్లు గడుస్తున్నా నష్టపరిహారం పంపిణీలో జాప్యాన్ని నిరసించారు. సమస్యను రాతపూర్వకంగా ఇవ్వాలని ఎంపీడీఓ నిర్వాసితులను కోరారు. ఏడాదిన్నర నుంచి నష్టపరిహారం కోసం అధికారుల చుట్టూ ప్రదక్షిణాలు చేస్తున్నా తమకు న్యాయం జరగడం లేదని నిర్వాసితులు వాపోయారు. 50 ఎకరాలకు రూ.1.82 కోట్లు నష్టపరిహారాన్ని రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. ఏడు నెలలు గడుస్తున్నా తమకు ఎందుకు పంపిణీ చేయలేదని నిర్వాసిత రైతులు ఆది రమణమ్మ, సయ్యపురెడ్డి సత్యవతి, అదత్రావు అప్పారావమ్మ, సత్యవతి, ఆది రవికుమార్, వరహాలుబాబు, గణేష్, సత్యనారాయణ, మహేష్, నాగేశ్వరరావు, తదితరులు ఎంపీడీవోను నిలదీశారు. ఏడాదిన్నర క్రితం భూములను అప్పగించామని, చెల్లింపులు జరగకపోవడంతో ఇంటిల్లీపాది ఆకలితో అలమటించవలసి వస్తుందని వారు వాపోయారు. చెల్లింపులు చేపట్టే వరకు భూముల్లో సాగుకు అవకాశం కల్పించాలని వారు నినాదాలు చేశారు. సభను అడ్డుకోవడం తగదని ఎంపీడీఓ వారించడంతో రైతులు ఆయనతో వాగ్వాదానికి దిగడంతో సభ నిలిచిపోయింది. సమస్యను జిల్లా కలెక్టరుకు వివరించి, పరిష్కారానికి చర్యలు చేపడతామని ఎంపీడీఓ కొండలరావు పేర్కొనడంతో రైతులు ఆందోళన విరమించడంతో గ్రామసభ సజావుగా సాగించింది.

మారేపల్లిలో పింఛన్ల దుమారం



మారేపల్లిలో ఇరువర్గాల మధ్య జరుగుతున్న తోపులాటలు

దేవరాపల్లి, జనవరి 4: మండలంలోని మారేపల్లిలో ఐదో విడత జన్మభూమిలో కాంగ్రెస్, తెలుగుదేశం నేతల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. సభ ప్రారంభమైన వెంటనే జడ్పీటీసీ సభ్యురాలు గాలి వరలక్ష్మి ప్రసంగించి, వేరే కార్యక్రమానికి హాజరవుతున్నట్టు ప్రకటించారు. దీంతో సర్పంచ్ కోటిపల్లి నాయుడు మైక్ తీసుకొని ప్రసంగాల్లో పార్టీలతో (పమేయం లేకుండా అందరికీ పింఛన్లు ఇస్తున్నామని చెప్పడం బాగానే ఉందన్నారు. జన్మభూమి కమిటీ సభ్యుడు కిల్లి గోవింద కలుగజేసుకొని గత ప్రభుత్వం ఉన్నపుడు గ్రామంలో 28 పింఛన్ల దరఖాస్తులు చేసుకుంటే అప్పుడు నిలుపుదల చేయడంతో ఆ పింఛన్‌లు ఇప్పటివరకూ మంజూరు కాకుండా ఉన్నాయని అనడంతో మాజీసర్పంచ్ అవుగడ్డ రామ్మూర్తినాయుడు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఇరువర్గాలు బాహాబాహీకి దిగాయి. పోలీస్ సిబ్బంది కలుగజేసుకున్నా అదుపు చేయలేని పరిస్థితి ఏర్పడింది. ఈ సమాచారం ఎస్ఐ పి.నరసింహమూర్తి తెలుసుకొని మారేపల్లి వచ్చి వాగ్వాదానికి దిగిన ఇరువర్గాల వారిని చెదరగొట్టడంతో సర్దుమణిగింది.

విద్యార్థి అదృశ్యంపై ఫిర్యాదు



అదృశ్యమైన బాలుడు వంశీ(ఫైల్)

ఖాజీపాలెం(అచ్యుతాపురం రూరల్) జనవరి 4: మండలంలోని ఖాజీపాలెంకు చెందిన ద్వారపురెడ్డి వంశీ (15) అనే విద్యార్థి అదృశ్యమయ్యాడు. ఈనెల 3న మునగపాకలోని ప్రైవేటు పాఠశాలకు సైకిల్‌పై వెళ్లిన వంశీ సాయంత్రానికి తిరిగి ఇంటికి రాలేదు. పాఠశాల వద్ద, చుట్టుపక్కల ప్రాంతాలు, బంధువులు, స్నేహితుల ఇళ్లల్లో గాలించినా బాలుడి ఆచూకీ తెలియకపోవడంతో గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్కూల్ యూనీఫారంతో సైకిల్‌పై కనిపించకుండా పోయినట్టు తల్లితండ్రులు సూరిబాబు, నాగమణిలు తెలిపారు.

శానిటరీ ఇన్‌స్పెక్టర్ దాడి చేసిన వ్యక్తిపై కేసు



శానిటరీ ఇన్‌స్పెక్టర్‌పై దాడి కేసుపై పోలీస్‌స్టేషన్ వద్ద చర్చలు

ఎలమంచిలి, జనవరి 4: పట్టణంలో కూరగాయల మార్కెట్‌లో నిషేధిత పాలిథిన్ కవర్లు విక్రయిస్తున్న దుకాణాలపై తనిఖీలు చేస్తున్న శానిటరీ ఇన్‌స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావుపై దాడి చేసిన వ్యక్తిని గురువారం కోర్టుకు తరలించినట్టు పట్టణ ఎస్ఐ నారాయణరావు తెలిపారు. పల్లా శ్రీనివాసరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎల్.శ్రీను అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్టు తెలిపారు. విధి నిర్వహణలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగి విధులకు ఆటంకం కలిగించడమే కాకుండా దాడి చేసినట్టు అందిన ఫిర్యాదుపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. కేసుకు సంబంధించి పట్టణ పార్టీ అధ్యక్షుడు ఆడారి ఆనంద్ తగాదాకు సంబంధించిన విషయాన్ని తెల్సుకున్నారు. శ్రీను కుటుంబ సభ్యులతో మాట్లాడారు.

ఐదెకరాల గడ్డి వాము దగ్ధం: రూ.25 వేల నష్టం

నాతవరం, జనవరి 4: మండలంలోని ఎంబీ పట్నం గ్రామంలో ఐదెకరాలలో గడ్డివాము దగ్ధమై రూ.25వేల నష్టం వాటిల్లింది. పల్లె రమణ అనే రైతు బుధవారం వరి చేను నూర్చి గడ్డికుప్ప పెట్టాడు. అయితే గురువారం మధ్యాహ్నం సంభవించిన అగ్ని ప్రమాదంలో గడ్డికుప్ప దగ్ధమైంది. జడ్పీటీసీ సభ్యుడు కరక సత్యనారాయణ, బాపన్ననాయుడు, రైతును పరామర్శించి ఓదార్చారు. వీఆర్వో రమేష్ ద్వారా తహసీల్దార్ కనకారావుకు ఫిర్యాదు చేశారు.

వ్యక్తి మృతికి కారకుడైన లారీ డ్రైవర్‌కు రెండేళ్ల జైలు

కోటవురట్ల, జనవరి 4: రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతికి కారకుడైన లారీ డ్రైవర్‌కు రెండేళ్ల జైలు శిక్ష విధిస్తూ నర్సీపట్నం జూనియర్, సివిల్ కోర్టు జడ్జి గోపాలకృష్ణ తీర్పు ఇచ్చారు. దీనికి సంబంధించిన స్థానిక ఎస్ఐ తారకేశ్వరరావు అందజేసిన వివరాలిలా ఉన్నాయి.

కశింకోట మండలం సింగవరం గ్రామానికి చెందిన పంచకర్ల రాము వృత్తిరీత్యా లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఈ నేపథ్యంలో 2011 మే 1వ తేదీన కోటవురట్ల మండలం కెవెంకటాపురం గ్రామంలో లారీలో సరుగుడు కర్రలను లోడ్ చేసుకొని వస్తుండగా చెరువు వద్ద లారీ అదుపు తప్పి బోల్తా పడిన సంఘటనలో లారీలో ఉన్న గడిత రవితేజ్ (18)మృతి చెందగా, మరొక ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. అప్పట్లో ఎస్ఐ సూర్యనారాయణ కేసు నమోదు చేశారు.

ఈ కేసు సంబంధించి వాదోపవాదాలు తర్వాత జూనియర్ సివిల్ జడ్జి గోపాలకృష్ణ ఒక వ్యక్తి మృతికి డ్రైవర్ రాము నిర్లక్ష్యమే కారణమని నిర్ధారిస్తూ ఆయనకు రెండేళ్ల జైలు శిక్ష, రూ.6,500 జరిమానా వేస్తూ గురువారం తీర్పు ఇచ్చారు.

సంక్షిప్తం



మృతిచెందిన నారాయణరావు

బైక్ ఢీకొని ఒకరి మృతి

నామవరం(పాయకరావుపేట), జనవరి 4: మండలంలోని నామవరం జంక్షన్ వద్ద బుధవారం రాత్రి మోటారు సైకిల్ ఢీకొన్న సంఘటనలో తీవ్ర గాయాలైన వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. గురువారం పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. నామవరం గ్రామానికి చెందిన ఇసరపు నారాయణరావు(52) కూలీగా కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. బుధవారం రాత్రి రోడ్డు దాటుతుండగా నక్కపల్లి నుంచి పాయకరావుపేట వస్తున్న మోటారుసైకిల్ ఢీకొట్టడంతో నారాయణరావు తలకు బలమైన గాయం అయ్యింది. గాయాలపాలైన నారాయణరావును తుని ఏరియా ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పోలీసులు మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి, బంధువులకు అప్పగించారు. అందిన ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ గిరి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

చెరకు మోపు పడి మహిళ మృతి

అనకాపల్లిటౌన్, జనవరి 4 : మండలంలోని కుంచంగిలో గురువారం సాయంత్రం ముమ్మిన నూకరత్నం (41) టైరు బండిపై చెరకు లోడు చేస్తుండగా ఒక మోపు ఆమెపై పడడంతో తీవ్ర అస్వస్థతకు గురైంది. స్థానికులు అందజేసిన సమాచారం మేరకు వచ్చిన 108 సిబ్బంది చూడగా అప్పటికే ఆమె మృతి చెందినట్లు నిర్ధారించారు. అందిన సమాచారం మేరకు రూరల్ ఏఎస్ఐ సంఘటనా స్థలానికి వెళ్లి విచారణ చేపట్టారు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయలేదని రూరల్ ఎస్ఐ ఎ.ఆదినారాయణరెడ్డి తెలిపారు. బలహీనంగా ఉన్న ఆమెపై బరువు పడడంతో మృతి చెంది ఉంటుందన్న అభిప్రాయం వ్యక్తం చేశారు.

నాటుసారా స్వాధీనం

నాతవరం, జనవరి 4 : మండలంలోని ఎంబీ పట్నంలో ఐదు లీటర్ల నాటుసారాతో ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నామని ఎక్సైజ్ సీఐ డీవీజీ రాజు తెలిపారు. గ్రామాల్లో నాటుసారా అరికట్టడానికి గస్తీ ముమ్మరం చేశామన్నారు.

ఆరుగురికి కుక్కకాటు

చోడవరంటౌన్, జనవరి 4: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఆరుగురు గురువారం కుక్కకాటుకు గురయ్యారు. చోడవరంనకు చెందిన చల్లా జయప్రసాద్(13), దుడ్డువీధికి చెందిన వేచలపు సన్యాసిరావు, గాంధీగ్రామంనకు చెందిన దూది సన్యాసమ్మ, గజపతినగరం గ్రామానికి చెందిన శరగడం వరలక్ష్మి, దామునాపల్లికి చెందిన పలకా నూకరాజు, దంట్ల నాగేశ్వరరావు కుక్కలు కరిచాయి. వీరంతా చోడవరం సీహెచ్‌సీకి వెళ్లి వైద్యసేవలు పొందారు.

నేడు ధర్మసాగరంలో సీఎం సభ

విశాఖపట్నం, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శుక్రవారం నర్సీపట్నం మండలం ధర్మసాగరంలో జన్మభూమి-మావూరు కార్యక్రమానికి హాజరుకానున్నారు. గురువారం రాత్రి విశాఖలో బసచేసిన ఆయన శుక్రవారం ఉదయం 9.25 గంటలకు హెలికాప్టర్‌లో ఇక్కడి నుంచి బయలుదేరి, నర్సీపట్నంలో మదర్ నర్సింగ్ కళాశాలకు ఎదురుగా ఏర్పాటు చేసిన హెలీఫ్యాడ్‌కు చేరుకుంటారు. అక్కడ నుంచి రోడ్డు మార్గంలో ధర్మసాగరం గ్రామానికి వెళతారు. అక్కడ ఏర్పాటు చేసిన వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన స్టాల్స్‌ను సందర్శిస్తారు.

రచ్చబండ వద్ద గ్రామస్థులతో ముఖాముఖి నిర్వహిస్తారు. అక్కడ నుంచి కిలోమీటరు దూరంలో ఏర్పాటు చేసిన జన్మభూమి మావూరు సభావేదిక వద్దకు రోడ్డు మార్గంలో చేరుకుంటారు. సభకు హాజరైన ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు. 65 మంది రైతులకు చంద్రన్న రైతు రథాలను, 116 మంది విద్యార్థులకు ఉపకార వేతనాల చెక్కులు అందజేస్తారు. 12.30 గంటల నుంచి ఒంటి గంట వరకు అక్కడే విశ్రాంతి తీసుకుంటారు.

మధ్యాహ్నం 1.10 గంటలకు హెలికాప్టర్‌లో బయలుదేరి 1.50 గంటలకు విజయనగరం జిల్లా బొబ్బిలి గ్రోత్ సెంటర్‌కు చేరుకుంటారు. అక్కడ నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరి రెండు గంటలకు రాజా కళాశాల ఆవరణలో జరిగే జన్మభూమి సభకు హాజరవుతారు. అనంతరం 4.30 గంటలకు రోడ్డు మార్గంలో బయలుదేరి బొబ్బిలి గ్రోత్‌సెంటర్ వద్ద హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. 4.40 గంటలకు బయలుదేరి 5.15 గంటలకు విశాఖ విమానాశ్రయానికి చేరుకుంటారు. 5.20 గంటలకు ప్రత్యేక విమానంలో బయలుదేరి అమరావతి వెళతారు.

పటిష్ట బందోబస్తుతో విస్తృత ఏర్పాట్లు


రచ్చబండ జరగనున్న ప్రదేశం


బందోబస్తుపై సూచనలు ఇస్తున్న ఎస్పీ రాహుల్‌దేవ్ శర్మ


సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

నర్సీపట్నం అర్బన్, జనవరి 4: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శుక్రవారం ధర్మసాగరంలో జరిగే జన్మభూమి-మాఊరు సభలో పాల్గొనున్న నేపథ్యంలో ఆ గ్రామంలో అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. కలెక్టర్ ప్రవీణ్ కుమార్, జాయింట్ కలెక్టర్ సృజన, ఎస్పీ రాహుల్‌దేవ్‌శర్మ, వేర్వేరు సమయాల్లో ఇక్కడకు వచ్చారు. రచ్చబండ జరిగే ప్రదేశం, సభాప్రాంగణం, హెలీప్యాడ్, స్టాల్స్, తదితర ప్రదేశాలను పరిశీలించారు. ఎస్పీ రాహుల్‌దేవ్ శర్మ, ముఖ్యమంత్రి సెక్యూరిటీకి చెందిన అడిషనల్ డీఎస్పీ నాగబాబు, స్పెషల్‌బ్రాంచ్ డీఎస్పీ వై.వి.రమణ... రచ్చబండ, సభా వేదిక, ముఖ్యమంత్రి కాన్వాయ్ వచ్చే మార్గంలో బందోబస్తు గురించి చర్చించారు. మంత్రి అయ్యన్న సతీమణి పద్మావతి, ఎంపీపీ సుకల రమణమ్మలతో సభా ఏర్పాట్లపై చర్చించారు. మధ్యాహ్నం కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ వచ్చి, రచ్చబండ నిర్వహించే ప్రదేశాన్ని పరిశీలించి, కిందిస్థాయి అధికారులకు పలు సూచనలు చేశారు. రచ్చబండ వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు, రంగోలి వంటివి విద్యార్థులతో ఏర్పాటు చేయాలని డీఈవో లింగేశ్వరరెడ్డిని ఆదేశించారు. సభా ప్రాంగణాన్ని పరిశీలించి త్వరితగతిన పనులు పూర్తిచేయాలని చెప్పారు. సభా ప్రాంగణం పక్కన వున్న తుప్పలను తొలగించి, స్టాల్స్‌ను ఏర్పాటు చేయాలని డీఆర్‌డీఏ పీడీ సత్యసాయి శ్రీనివాస్, ఆర్డీవో సూర్యారావులను ఆయన ఆదేశించారు. కాగా ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా సుమారు 1200 మంది పోలీసులతో బందోబస్తుఏర్పాటు చేశారు. జేసీ-2 అట్టాడ సిరి, ఏఎస్పీ ఆరీఫ్‌హఫీజ్, డ్వామా పీడీ కల్యాణ చక్రవర్తి, డీపీవో కృష్ణకుమారి, ఆర్డీవో సూర్యారావు, పాడేరు ఏఎస్పీ అమిత్‌బర్దర్, పలు శాఖల అధికారులు ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీంచారు.

జన్మభూమితో సామాజిక భద్రత

రాష్ట్రంలో కొత్తగా 5 లక్షల మందికి పింఛన్లు.... మంత్రి అయ్యన్నపాత్రుడు


జన్మభూమి సభకు హాజరైన ప్రజలు.... ప్రసంగిస్తున్న మంత్రి అయ్యన్నపాత్రుడు

గొలుగొండ, జనవరి 4: ప్రజలకు సామాజిక భద్రతను సాకారం చేసేందుకు జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి అయ్యన్నపాత్రుడు చెప్పారు. మండలంలోని కె.ఎల్లవరం, సాలిక మల్లవరం గ్రామాల్లో గురువారం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో కొత్తగా ఐదు లక్షల మందికి ఫించన్లు మంజూరు చేస్తున్నామని చెప్పారు. అదే విధంగా అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇస్తున్నామన్నారు. చంద్రన్న బీమా పథకం వల్ల ఎంతో ప్రయోజనం వుందని, అందువల్ల అర్హులైన వారందరూ చంద్రన్న బీమా పథకంలో చేరాలని కోరారు. దేశంలో ఇటువంటి గొప్ప పథకం ఒక్క ఏపీలో మాత్రమే అమలవుతున్నదని, ఈ ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందని కొనియాడారు. ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రతి ఇంటిలో మరుగుదొడ్డి నిర్మించుకోవాలని సూచించారు. ఒకవేళ ఎవరైనా మరుగుదొడ్డి నిర్మించుకోకపోతే సంక్షేమ పథకాలతోపాటు రేషన్ సరఫరా నిలిపివేస్తామన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో నర్సీపట్నం ప్రత్యేకాధికారి గెడ్డం శేఖర్‌బాబు, పలు శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి దృష్టికి

మూడు సమస్యలు: అయ్యన్న

నర్సీపట్నం, జనవరి 4: సుదీర్ఘ కాలం తరువాత నర్సీపట్నం నియోజకవర్గ పర్యటనకు విచ్చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి మూడు ప్రధాన సమస్యలను తీసుకు వెళ్లనున్నట్టు ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి అయ్యన్నపాత్రుడు చెప్పారు. గురువారం ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ, గత మూడున్నరేళ్ల కాలంలో జిల్లాలో నర్సీపట్నం మినహా దాదాపు అన్ని నియోజకవర్గాల్లో ముఖ్యమంత్రి పర్యటించారని, నర్సీపట్నంలో కూడా పర్యటించాలని తాను కోరగా అంగీకరించారన్నారు. నర్సీపట్నం మున్సిపాలిటీకి సంబంధించిన మూడు ప్రధాన సమస్యలపై సీఎంకు నివేదిక అందజేయనున్నట్టు తెలిపారు. మెయిన్‌రోడ్డు విస్తరణకు రూ.160 కోట్లు మంజూరు, పెదబొడ్డేపల్లి గురుకుల పాఠశాలను గురుకుల కళాశాలగా అప్‌గ్రేడ్ చేయడం, మున్సిపాలిటీ శివారు గ్రామాల అభివృద్ధికి, రహదారుల నిర్మాణానికి రూ.5 కోట్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేయనున్నట్టు తెలిపారు. జన్మవీటిపై భూమి సభలోనే ప్రకటన చేస్తారని ఆశిస్తున్నట్టు మంత్రి చెప్పారు.

చోడవరం, నర్సీపట్నం, అనకాపల్లి నియోజకవర్గాల్లో 1.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకాన్ని మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబును శుక్రవారం జన్మభూమి సభలో సన్మానించనున్నట్టు ఆయన చెప్పారు. ఈ పథకానికి రూ.2,600 కోట్లు మంజూరు చేస్తూ జీవో జారీ చేసారని, ఫిబ్రవరి మొదటి వారంలో తాళ్లపాలెం సమీపంలో సీఎం శంకుస్థాపన చేస్తారన్నారు. ధర్మసాగరం జన్మభూమి సభకు ముఖ్యమంత్రితోపాటు జిల్లా ఇన్‌చార్జి మంత్రి నిమ్మకాయల చినరాజప్ప, ఎమ్మెల్సీలు ఎంవీవీఎస్ మూర్తి, పప్పల చలపతిరావు, పీవీఎన్ మాధవ్, గాదె శ్రీనివాసులనాయుడు, జడ్పీ చైర్‌పర్సన్ లాలం భవాని, అనకాపల్లి ఎంపీ అవంతి శ్రీనివాసరావు, తదితరులు హాజరవుతారని చెప్పారు.

మెయిన్ రోడ్డు విస్తరణ 100 అడుగులే!

భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని నర్సీపట్నం మెయిన్‌రోడ్డును వంద అడుగుల మేర విస్తరించాలని నిర్ణయించినట్టు మంత్రి అయ్యన్నపాత్రుడు తెలిపారు. ఇందుకు అవసరమైన 160 కోట్ల రూపాయలను మంజూరు చేయాలని సీఎంను కోరడంతోపాటు ఈ నిధులను ఒకేసారి కాకుండా మూడు విడతలుగా మంజూరు చేయాలని విజ్ఞప్తి చేసినట్టు చెప్పారు. తెలిపారు. తొలి విడత రూ.60 కోట్లు మంజూరుచేస్తే రోడ్డు విస్తరణ కారణంగా స్థలాలు, భవనాలు కోల్పోయే వారికి నష్టపరిహారం చెల్లిస్తామన్నారు రెండో విడత మరో రూ.60 కోట్లు, చివరగా మిగిలిన రూ.40 కోట్లు ఇవ్వాలని కోరినట్టు పేర్కొన్నారు.

సంక్షిప్త వార్తలు


దొరస్వామిని అభినందిస్తున్న అచ్యుతాపురం ఇండస్ట్రీస్ అసోసియేషన్ ప్రతినిధులు

ఏఐఏ గౌరవాధ్యక్షునిగా దొరస్వామి ఎన్నిక

సెజ్(అచ్యుతాపురం) జనవరి 4: అచ్యుతాపురం ఇండస్ట్రీస్ అసోసియేషన్(ఏఐఏ) గౌరవాధ్యక్షునిగా బ్రాండిక్స్ భారత భాగస్వామి దొరస్వామిని ఎన్నుకున్నారు. ఆయన ఆధ్వర్యంలో బ్రాండిక్స్ కర్మాగారం ఎంతో అభివృద్ధి చెందిందని, అందువల్ల ఆయన నేతృత్వంలో సెజ్‌లోని కర్మాగారాలు కూడా అభివృద్ధి సాధిస్తాయన్న నమ్మకంతో ఆయన్ని గౌరవాధ్యక్షునిగా ఎన్నుకున్నట్టు సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఏ ప్రతినిధులు ప్రసాదరాజు, మన్నే ప్రసాద్, ఎం.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


జెర్రిపోతులపాలెం బాధితురాలితో మాట్లాడుతున్న కారెం శివాజీ

అన్ని వర్గాల సహకారంతో కుల వివక్ష నిర్మూలన

-కారెం శివాజీ

విశాఖపట్నం, జనవరి 4: సమాజంలో కుల వివక్షత, అంటరానితనం, అస్పృశ్యతలను నిర్మూలించేందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ కారెం శివాజీ అన్నారు. గురువారం విశాఖలోని సర్క్యూట్ హౌస్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సమాజంలో అసమానతల నిర్మూలనకు ఒక్క ఎస్సీ, ఎస్టీ వర్గాల వారితో సాధ్యం కాదని, అన్ని వర్గాల వారు ముందుకురావాలని కోరారు. ఈ సందర్భంగా అయన జెర్రిపోతులపాలెం బాధితులతో మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని చెప్పారు. బాధ్యు లను శిక్షిస్తామన్నారు. జిల్లాలో వివిధ స్థాయిల్లో 261 ఫిర్యాదులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోనున్నట్టు తెలిపారు. కమిషన్ సభ్యులు సివేరి సోమ, ఆర్‌డీవో వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రాజాలంకారంలో సింహాద్రినాథుడు

సింహాచలం, జనవరి 4: ధనుర్మాస రాపత్తు ఉత్సవాలను పురస్కరించుకుని వరాహలక్ష్మీనృసింహస్వామి గురువారం సాయంత్రం భక్తులకు రాజాలంకారంలో దర్శనమిచ్చారు. స్వామి వారిని ఆలయ అలంకారి కరి సీతారామాచార్యులు నేత్రపర్వంగా తీర్చిదిద్దారు. స్వామివారి తిరువీధిని వైభవంగా నిర్వహించారు.

జ్ఞానాత్మక రంగానికి చెందనిది ఏది?

2012 లో అడిగిన ప్రశ్నలు

1. శూన్య పరికల్పనకు ఉదాహరణ
   1) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉంది
   2) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉండే అకాశం అసలు లేదు
   3) నీటి లోతుకు పీడనానికి సంబంధం లేదు
   4) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉండవచ్చు.
2. కిందివానిలో ప్రయోగాత్మక జ్ఞానానికి ఉదాహరణ కానిది
   1) సాపేక్ష సిద్ధాంతం
   2) న్యూటన్ గమన నియమం
   3) బాయిల్ నియమం 4) అర్కిమెడిస్ సూత్రం
3. 'ద్రవరూపంలో లభించే లోహం పాదరసం'- ఇది ఒక?
   1) సిద్ధాంతం 2) సత్యం
   3) సాధారణీకరణం 4) పరికల్పన
4) చంద్రుని చలనాన్ని వివరించే 27 నక్షత్రాల గురించి వివరించిన వేదం?
   1) రుగ్వేదం 2) యజుర్వేదం
   3) అధర్వణ వేదం 4) సామవేదం
5. π విలువను కచ్చితంగా లెక్కించడాన్ని తెలియ జేసిన శాస్త్రవేత్త?
   1) భాస్కరాచార్య 2) కోపర్నికస్
   3) ఆర్యభట్టు 4) అరిస్టాటిల్
6. ఏ నియమానికి ఐన్‌స్టీన్‌కు ప్రథమ నోబెల్ బహుమతి లభించింది?
   1) ద్రవ్యరాశి శక్తి సమతుల్యత
   2) రెలెటివిటి సిద్ధాంతం 3) ఫొటో ఎలక్ట్రిక్ ఎఫెక్ట్
   4) బ్రౌనియన్ నియమం
7. వినియోగదారునికి సౌఖ్యవంతమైన జీవనాన్ని అందించడానికి దోహదపడే విజ్ఞాన విలువ?
   1) ఔపయోగిక విలువ
   2) వృత్తి విలువ
   3) సౌందర్య విలువ
   4) ఉత్తేజాన్ని కలిగించే విలువ
8. సెక్స్‌టంట్ పరికరం పనిచేసే విధానాన్ని బోధించేటప్పుడు ఉపాధ్యాయుడు సహ సంబంధాన్ని అవలంభించగల పాఠ్య విషయాలు
   1) రసాయన శాస్త్రం, రేఖాగణితం
   2) భౌతిక శాస్త్రం, భూగోళ శాస్త్రం
   3) రసాయన శాస్త్రం, భూగోళశాస్త్రం
   4) భౌతికశాస్త్రం, రసాయన శాస్త్రం
9. విద్యార్థులు 'ప్రయోగానికి కావల్సిన పరికరాలు సమర్థంగా వాడగలిగారు'. వారిలో కింది ఏ నైపుణ్యం పెంపొందుతుంది?
   1) పరిశీలన 2) హస్తలాఘవ
   3) నివేదన 4) చిత్ర లేఖన
10. కిందివానిలో జ్ఞానాత్మక రంగానికి చెందనిది?
   1) విశ్లేషణ 2) సంశ్లేషణ
   3) అభిరుచి 4) వినియోగం
11. ఒక విద్యార్థి 'పీడనానికి, ఘణపరిమాణానికి మధ్యగల సంబంధం చూపే గ్రాఫ్‌ను వ్యాఖ్యానం చేయును' అనే ప్రవర్తన మార్పు కింది ఏ లక్షణానికి సంబంధించింది?
   1) జ్ఞానం 2) వినియోగం
   3) నైపుణ్యం 4) అవగాహన
12. 'లక్ష్యాల సాధన కంటే విద్యార్థుల భాగస్వామ్యం ముఖ్యం' అనే వాదాన్ని లేవదీసిన వారు?
   1) ల్యాటమ్ 2) జుకోసన్ 3) కెల్లి 4) సాకట్
13. ఈ కింది పద్ధతిలో విద్యార్థి స్వయం ప్రతిపత్తి కలిగి ఉండడు.
   1) చారిత్రక పద్ధతి 2) ప్రయోగశాల పద్ధతి
   3) ప్రకల్పన పద్ధతి 4) సమస్యా పరిష్కార పద్ధతి
14. ఈ కింది పాఠంలో దేనిని వ్యక్తిగత ప్రయోగశాల పద్ధతి ద్వారా సమర్థంగా బోధించవచ్చు?
   1) నైట్రిక్ ఆమ్లం తయారు చేయుట
   2) ధ్వని రికార్డింగ్, పునరుత్పాదన
   3) సాపేక్ష సిద్ధాంతం
   4) కటకాల్లో ప్రతిబింబ లక్షణాలు
15. 'పాఠ్య విషయాన్ని విద్యార్థి తన సామర్థ్యానికి తగిన వేగంతో అభ్యసిస్తాడు అనేది కార్యక్రమయుత అభ్యసనానికి చెందిన ఈ కింది సూత్రం.
   1) క్రియాత్మక ప్రతిస్పందన సూత్రం
   2) తక్షణ పునశ్చరణ సూత్రం
   3) స్వీయగమన సూత్రం
   4) విద్యార్థి పరీక్షా సూత్రం
16. 'సూక్ష్మ బోధన తగ్గించిన బోధనా వ్యూహం'. కానీ దీనిలో ఈ కింది అంశం తగ్గించబడదు.
   1) లక్ష్యాత్మక పరిశీలన
   2) తరగతి కాలం
   3) పాఠ్యాంశ నిడివి
   4) తరగతి పరిమాణం
17. ఈ కిందివానిలో సమ్మిళిత కృత్యం కానిది
   1) సింహావలోకనం 2) ప్రదర్శన
   3) సామాన్యీకరణం 4) నియోజనం
18. ఈ కింది వానిలో ఒకటి పరోక్ష అనుభవం.
   1) విద్యార్థి ప్రదర్శనను పరిశీలించుట
   2) విద్యార్థి క్షేత్ర పర్యటనకు వెళ్లుట
   3) విద్యార్థి మ్యూజియాన్ని దర్శించుట

టెట్ / డిఎస్సీ
ప్రత్యేకం



   4) విద్యార్థి దూరదర్శినిలో పాఠాన్ని చూడటం
19. త్రిమితీయ ఉపకరణములను తెరపై ప్రతిక్షేపించడానికి ఏ పరికరాన్ని వినియోగిస్తారు?
   1) ఎల్‌సిడి ప్రొజెక్టరు 2) స్లైడ్ ప్రొజెక్టరు
   3) ఫిల్మ్ ప్రొజెక్టరు 4) అపార దర్శక ప్రొజెక్టరు
20. కిందివాటిలో ఒకటి గ్రాఫిక్ ఉపకరణము
   1) పోస్టర్ 2) డయేరియా
   3) మాక్ ఆఫ్ 4) రికార్డింగ్
21. ఈ కింది వాటిలో ఏ బోధనోపకరణం విద్యార్థి దృష్టిని ఆకట్టుకోవడంలో ఎక్కువ ఫలవంతంగా ఉంటుంది.
   1) చార్ట్ 2) చిత్రం
   3) నిజవస్తువు 4) నమూనా
22. ఈ కిందివానిలో ఏ ప్రయోగశాల రిజిష్టరులో విద్యార్థి సంతకం తప్పనిసరి?
   1) ఆర్డరు రిజిష్టరు 2) రిక్వయిర్‌మెంట్ రిజిష్టరు
   3) స్టాక్ రిజిష్టరు 4) ఇష్యూ రిజిష్టరు
23. ఒక విద్యార్థి ప్రమాదవశాత్తు గాఢ ఆమ్లము తాగినట్లయితే అధిక నీటితో పాటు అతనికి ఇవ్వాల్సిన ద్రావణం?
   1) నిమ్మరసం 2) మిల్క్ ఆఫ్ మెగ్నీషియా
   3) సోడియం బైకార్బోనేట్ 4) సోడియం క్లోరైడ్
24. రెండు దండయాస్కాంతాలు, ఇనుప రజను, సిల్క్ దారం ఉపయోగించి ఈ కింది భావనను ప్రదర్శించలేము
   1) విద్యుదయస్కాంతం 2) దిగ్దర్శక ధర్మం
   3) అయస్కాంత ధృవాల నియమం
   4) అయస్కాంత బలరేఖలు
25. పాఠశాల తన విద్యా లక్ష్యాలు సాధించడానికి విద్యార్థి నిర్వహించే కార్యకలాపాల సమాహార రూపమే పాఠ్య ప్రణాళిక అని ఎవరు అన్నారు?
   1) కన్నింగ్ హామ్ 2) సామ్యూల్
   3) క్రో అండ్ క్రో 4) అల్బెర్టి అండ్ అల్బెర్టి
26. మనదేశ సంస్కృతి, సంప్రదాయాలను భద్రపరిచి ముందు తరాలకు అందించే పాఠ్య ప్రణాళికా సూత్రం?
   1) సమైక్యతా సూత్రం 2) కలిపి ఉంచే సూత్రం
   3) పరిరక్షణ సూత్రం 4) ఉపయోగితా సూత్రం
27. సైన్స్ పాఠంలోని ప్రదర్శన వస్తువులను మూల్యాంకనం చేయడానికి ఎన్‌సిఇఆర్‌టి వారి నియమావళి ప్రకారం ఈ కింది అంశానికి ఎక్కువ మార్కులు ఇచ్చారు.
   1) శాస్త్రీయ పద్ధతి 2) నవీన కల్పనా శక్తి
   3) క్షుణత 4) సాంకేతిక నైపుణ్యం
28. సెకండరీ విద్యార్థుల కోసం కేరళ శాస్త్ర సాహిత్య పరిషత్ ప్రచురించే మాసపత్రిక?
   1) యుణికా 2) శాస్త్ర కేరళం
   3) శాస్త్రగతి 4) పరిషత్ వార్త
29. రసాయన సమీకరణాలు రాయడం, గణించడంలో విద్యార్థులకు గల ప్రత్యేక అడ్డంకులను కనుగొనటానికి ఈ కింది మూల్యాంకనాన్ని వాడతారు?
   1) రూపన 2) సంకలన
   3) సమస్య నిర్ధారణ 4) స్థాన నిర్ధిష్టత
30. ఈ కిందివానిలో ఒకటి సరైన సమాధానాన్ని ఎంపిక చేసే రకం కాదు
   1) తప్పు ఒప్పు సమాధాన ప్రశ్నలు
   2) జతపరిచే ప్రశ్నలు 3) ఖాళీలను పూరించే ప్రశ్న
   4) బహుళైచ్ఛిక ప్రశ్నలు
31. పరిపుచ్ఛ నిర్వహించే వారు కొన్ని ప్రశ్నలను అడిగి వాటి స్పందనలను స్వయంగా కింది ఏ ఎంక్వయిరీ ఫారమ్‌లో నింపుతారు
   1) ప్రశ్నావళి 2) షెడ్యూల్
   3) చెక్‌లిస్ట్ 4) ఏదీకాదు
32. ఖాళీలను పూరించే ప్రశ్నలకు రాసే సరైన విధానం?
   1) బయోగ్యాస్---------శక్తి వనరు
   2) -------------తరగని శక్తి వనరు
   3) -----------గ్యాస్------శక్తి------
   4) -------గ్యాస్ తరగని-------

2014లో అడిగిన ప్రశ్నలు

33. ఎల్లప్పుడూ ఒక నిజమైన ప్రవచనము శాస్త్రీయ భావనను న్యాయపర్చే పాత్ర పోషిస్తుంది
   1) అవి విశ్వజనీనమైన నిత్య సత్యాలు
   2) అవి లక్ష్యాత్మకతను కలిగి ఉండవు
   3) వాటి హద్దు మీరకుండా స్థాపించిన సత్యాలకు లోబడి ఉంటాయి
   4) కాలగమనంలో మార్పులు చెందవు
34. సూర్య చంద్ర క్యాలెండరును రూపొందించిన ఖగోళ శాస్త్రవేత్తలు ఏ దేశస్థులు
   1) గ్రీసు 2) ఈజిప్టు
   3) ఇంగ్లాండ్ 4) ఇండియా
35. 'జ్ఞానం మరింత జ్ఞాన సముపార్జన కోసం' అనే భావాన్ని సాధించడానికి ప్రధానంగా ఉపయోగపడే విలువ?
   1) నైతిక 2) బౌద్ధిక
   3) సాంస్కృతిక
   4) వృత్తిపరమైన



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

36. 'విలువల వర్గీకరణ అంత సంతృప్తికరంగా లేదు' అని బ్లూమ్ విద్యాలక్ష్యాల వర్గీకరణను విమర్శించిన వారు?
   1) సాకెట్ 2) జాక్సన్
   3) ల్యూటన్ 4) ఆర్నెల్
37. 'కంపించే ప్రతి వస్తువు ధ్వనిని ఉత్పత్తి చేస్తుంది' అనే భావనాభ్యసనంలో అభివృద్ధి అయ్యే ముఖ్య స్పష్టీకరణ
   1) సాధారణీకరించును
   2) సరైన ప్రయోగ విధానం సూచించును
   3) కారణాలు తెలుపును 4) ప్రాగుక్తీకరించును
38. విద్యార్థులు వివిధ రకాల దారాల మందాలను కనుగొనడానికి చేసే ప్రాజెక్టు?
   1) అధ్యయన 2) అన్వేషణ
   3) పరిశీలన 4) సృజనాత్మకత
39. రెండు వేర్వేరు పదార్థాలతో తయారు చేసిన రెండు ఏకరీతి కాఫీ కప్పుల్లో ఉష్ణ నిల్వ ధర్మాన్ని పోల్చే ప్రయోగం రకం?
   1) ఉదాహరణ 2) ఉత్పాదన3) పరిమాణాత్మక ఫలితాలు కనుగొనడం 4) నిరూపణ
40. అనుకూల శాబ్దిక పునర్బలనం ఎంపిక చేయండి
   1) తల ఊపడం 2) ముఖ కవళికలు మార్చడం
   3) బహుమానం
   4) మాటల ద్వారా ప్రశంసించడం
41. కిందివానిలో అధ్యయన పర్యటనల కన్నా మూర్త అనుభవాన్ని ఇచ్చేవి?
   1) ప్రదర్శనలు 2) నాటకీకరణాలు
   3) టీవీ కార్యక్రమాలు 4) నిశ్చల చిత్రాలు

సమాధానాలు

1) 3	10) 3	19) 1	28) 2	37) 1
2) 1	11) 4	20) 1	29) 3	38) 3
3) 2	12) 2	21) 3	30) 3	39) 4
4) 2	13) 1	22) 4	31) 3	40) 4
5) 3	14) 4	23) 2	32) 1	41) 2
6) 3	15) 3	24) 1	33) 3	
7) 1	16) 1	25) 4	34) 2	
8) 2	17) 2	26) 3	35) 2	
9) 2	18) 4	27) 1	36) 4	

అడ్మిషన్స్



వామ్నికామ్

పుణెలోని వైకుంఠ మెహతా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కో-ఆపరేటివ్ మేనేజ్‌మెంట్(వామ్నికామ్) పీజీ డిప్లొమా కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

పీజీ డిప్లొమా కోర్సు - అగ్రి బిజినెస్ & మేనేజ్‌మెంట్

అర్హత: డిగ్రీ. క్యాట్/మ్యాట్/గ్జాట్/సీమ్యాట్/ఎటిఎంఎ ఉత్తీర్ణత. **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా

దరఖాస్తు ఫీజు: రూ.500

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 2018 మార్చి 31

వెబ్‌సైట్: https://vamnicom.gov.in/content/post-graduatediplomamanagement

షిప్పింగ్ కార్పొరేషన్

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజనీర్స్ కోర్సులో ప్రవేశానికి అవివాహితుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.

సీట్ల సంఖ్య: 40. **అర్హత:** బిఇ, బిటెక్(మెకానికల్)

వయోపరిమితి: 28 సంవత్సరాలు

ఎంపిక: ఆన్‌లైన్ రాత పరీక్ష

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 2018 జనవరి 20

హార్డ్‌కాపీల సమర్పణకు చివరి తేదీ: 2018 జనవరి 23

రాత పరీక్ష తేదీ: 2018 ఫిబ్రవరి 4

వెబ్‌సైట్: http://www.shipindia.com/careers/fleet-personnel.aspx

ఎన్‌పిటిఐ

నైవేలీలోని నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్(ఎన్‌పిటిఐ)లో గ్రాడ్యుయేట్ ఇంజనీర్స్ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

గ్రాడ్యుయేట్ ఇంజనీర్స్ కోర్సు

అర్హత: బిఇ(మెకానికల్/ఎలక్ట్రికల్/ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్/ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్/ప్రొడక్షన్/కంట్రోల్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్/ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్)

దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్ ద్వారా

చివరి తేదీ: 2018 జనవరి 19

చిరునామా: The Director / Head of Institute
National Power Training Institute,
Southern Region, Block-14 Neyveli- 607 803,
Tamilnadu.

What is Merchant Payment Limit?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. 'PSB Manthan' is relating to which of the following?
a) Milk churning
b) Discussions about banks, and their competencies, opportunities to buy or swap loan assets etc. c) Sea Churning
d) Doubts clarification e) None of these

2. Who are advised to strengthen 'cluster based lending'?
a) insurance companies b) Banks
c) mutual funds d) NBFCs
e) None of these

3. Which is called as (Pure) commodity money economy?
a) where money consists of gold or silver or oxen b) Paper Notes
c) Promissory Notes d) Shares
e) Debentures

4. 'Credit-money economy' consists which of the following?
a) negotiable debt certificates
b) promises to pay of financial intermediaries which are convertible only in the sense that they can be exchanged into other forms of debt
c) Both (a) and (b) d) Currency Notes
e) None of these

5. Direct Benefit Transfer (DBT) is Government's major reform initiative to re-engineer the existing delivery processes, ensuring better and timely delivery of benefits using Information & Communication Technology (ICT).DBT focuses on which of the following?
a) better targeting of beneficiary
b) timely disbursal of benefits
c) curbing of pilferage by de-duplication
d) elimination of ghost beneficiaries etc.
e) All the above

6. What is the mandatory information required to make an RTGS & NEFT payment?
a) Amount to be remitted.
b) Remitting customer's account number which is to be debited
c) Name of the beneficiary bank.;Name of the beneficiary.
d) Account number of the beneficiary; Sender to receiver information, if any&IFSC code of the destination bank branch e) All the above

7. What is Merchant Payment Limit (MPL)?
a) Merchant Payment Limit is merely a pre-authorization of payment limit where the Corporate can set a limit by pre-approving it for the purpose making payment to any Merchant (Utility bills/taxes) in a single session.
b) Actual payment can take place only if sufficient balance is available in the account. c) Both (a) and (b)
d) Payment to insurance companies
e) None of these

8. Who are the whole-time members In SEBI?
a) MadhabiPuriBuch b) G.Mahalingam
c) Sanjeev Kaushik d) All the above
e) None of these

9. What is the role of Insolvency and Bankruptcy Code (IBC) in the present scenario?
a) Encourage loans
b) to remove delays in the resolution process
c) promoting advertisements
d) encouraging industrialists
e) None of these

10. Recenlty Central Government has released the much-required equity capital for which PSBs?
a) BOI : Rs.2,257 Cr b) BoM : Rs.650 Cr
c) DB: Rs.243 Cr.
d) IDBI Bank: Rs.2729 Cr
e) All the above

11. Banks are mandated to maintain how much Capital Adequacy Ratio (CAR) (plus a capital conservation buffer 2.5 %)?
a) 9% b) 5% c) 4%
d) 3% e) 2 %

BANK PO/ CLERKS EXAM SPECIAL

12. Recently RBI only sold Rs.4,000 Crore bonds and cancelled how much worth bonds?
a) Rs.11,000 crores (i.e., Rs.3,000 crores in bonds due in 2022, Rs.8,000 crores in bonds due in 2031)
b) Rs.20,000 Crores c) Rs.15,000 Crores
d) Rs.25,000 Crores e) None of these

13. Which of the following are called as paper - based instruments?
a) Cheque b) Draft c) Both (a) and (b)
d)Share certificates e) None of these

14. In India, the payment and settlement systems are regulated by which act?
a) Banking Regulation Act, 1949
b) Payment and Settlement Systems Act, 2007
c) RBI Act,1934 d) ID Act
e) None of these

15. Pre-paid payment instruments can be issued in which form?
a) Smart card b) Magnetic stripe card
c) internet accounts d) internet wallets
e) All the above

16. In the government securities market, which are introduced?
a) zero coupon bonds
b) floating rate bonds
c) capital index bonds
d) All the above e) None of these

17. Who brought out its 'Bankers' Fair Practice' code in June 2004?
a) IRDAI
b) Indian Banks' Association (IBA)
c) PFRDA d) SEBI e) None of these

18. Which of the following are credit information companies?
a) CIBIL
b) Experian Credit Information Company (India) Pvt. Ltd.
c) Equifax Credit Information Services Pvt. Ltd.
d) High Mark Credit Information Company Ltd. e) All the above


19. What is 'Credit Score'?
a) It is a number statistically generated which indicates credit worthiness of an individual .
b) It indicates the probability that a person will be able to repay or not a debt extended to him / her on credit.
c) Both (a) & (b) d) Loan limit
e) None of these

20. When Securitization and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act was, originally, enacted in India?
a) 2000 b) 2002 c) 1999 d) 2006
e) None of these

21. 'Acquisition' of a company is also called as what?
a) merger b) take over of a company
c) amalgamation d) strategic alliance
e) None of these

22. How many types of mergers (of companies) are there?
a) horizontal mergers
b) vertical mergers c) extension mergers
d) conglomerate mergers
e) All the above 4 types

23. Tier- I capital of a bank consists which of the following?
a) paid-up equity capital
b) issued and fully paid ordinary shares/ common stock and perpetual non-cumulative preference shares and disclosed reserves
c) authorized capital d) All the above
e) None of these



24. How may pillars are there in the 'Basel II based Framework '?
a) 4 b) 2 c) 3 d) 1
e) None of these

25. Who released 'Basel III : A global regulatory framework for more resilient banks and banking systems (also known as Basel III : capital regulations) in December, 2010?
a) WB b) Basel Committee on Banking Supervision(BCBS)
c) IMF d) ADB e) OECD

26. What are the aims / objectives of the Basel III?
a) Improve the banking sector's ability to absorb shocks arising from financial and economic stress, whenever the source.
b) Improve risk management and governance
c) Strengthen banks' transparency
d) All the above
e) None of these

27. Tier - 2 capital includes which of the following?
a) Undisclosed reserves
b) Revaluation reserves
c) General provisions/ general loan - loss reserves
d) Hybrid(debt/equity) capital instruments
e) All the above

28. 'Subordinated term debt' includes which of the following?
a) conventional b) unsecured
c) subordinated debt capital instruments
d) All the above e) None of these

29. 'Guarantees' can be broadly classified into how manytypes?
a) Performance guarantees
b) Deferred Payment guarantees
c) Financial Guarantees
d) All the above 3 types
e) None of these

30. A mutual fund is set up in the form of _______ .
a) a trust
b) a company incorporated under the Indian Companies Act
c) By an Act of parliament
d) partnership e) None of these

31. Apart from its sponsors, a mutual fund will have which of the following?
a) trustees
b) Asset Management company
c) custodian
d) All the above e) None of these

32. What is the main function of an Asset Management Company (AMC)?
a) hold the securities of various schemes
b) manage the funds by making investments in various types of securities
c) hold its property for the benefit of the unit holders
d) All the above e) None of these

33. NAV is required to be disclosed by the mutual fund on which basis?
a) once in 5 years
b) once in 15 years
c) depending on the type of scheme
d) for every 10 years e) None of these

34. The aim of 'balanced funds' is to provide _______
a) growth (capital appreciation)
b) regular income
c) both'growth and regular income'
d) lumpsum income e) None of these

35. How many 'bancassurance models' are there?
a) corporate agency model or distribution alliance model
b) Joint venture model
c) Merger between a bank and an insurer
d) Build or buy own insurance operation
e) All the above

Praturi Potayya Sarma

Answers

1) b	8) d	15) e	22) e	29) d
2) b	9) b	16) d	23) b	30) a
3) a	10) e	17) b	24) c	31) d
4) c	11) a	18) e	25) b	32) b
5) e	12) a	19) c	26) d	33) c
6) e	13) c	20) b	27) e	34) c
7) c	14) b	21) b	28) d	35) e

7న 'టైమ్' మోడల్ ఎంసెట్

పోటీ పరీక్షల ప్రముఖ కోచింగ్ సంస్థ 'టైమ్'.. ఎంసెట్‌కు సిద్ధమవుతున్న వారికోసం ఈ నెల 7న హైదరాబాద్‌లో ఉచిత ఆన్‌లైన్ మోడల్ ఎగ్జామ్‌ను నిర్వహించనున్నది. ఈ ఏడాది నుంచి తెలంగాణ ఎంసెట్ కూడా ఆన్‌లైన్‌లో నిర్వహించనున్న విషయం తెలిసిందే. అదే విధంగా విద్యార్థులు ఈ నెల 8న 'టైమ్' వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ మాక్ టెస్టులు కూడా ప్రాక్టీస్ చేసుకోవచ్చు. త్వరలో TIME4EAMCET పేరుతో ఒక మొబైల్ యాప్‌ను టైమ్ ప్రారంభించనుంది. ఆన్‌లైన్ మోడల్ ఎంసెట్‌ను రాయాలనుకునే వారు కింద ఇచ్చిన వెబ్ సైట్ లింక్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.
వెబ్‌సైట్: https://www.time4education.com/local/articlecms/page.php?id=1319




కొణతాల బర్తడే కేక్‌ను కట్ చేస్తున్న చీడికాడ జడ్పీటీసీ సభ్యురాలు పి.సత్యవతి... మిఠాయిలు పంపిణీ చేస్తున్న దృశ్యం

ఘనంగా కొణతాల జన్మదిన వేడుకలు

మాడుగుల, జనవరి 4: మండల కేంద్రంలో మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ జన్మదిన వేడుకలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర సుజల స్రవంతి సాధన కమిటీ కన్వీనర్ పివిజి.కుమార్, చీడికాడ జడ్పీటీసీ సభ్యురాలు పోలుపర్తి సత్యవతి కేక్‌ను కట్ చేసి కొణతాలకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వృద్ధులకు పాలు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కొణతాల మంత్రిగా ఉన్న సమయంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారన్నారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు దంగేటి సూర్యారావు, కనిశెట్టి నగేష్, బైలపూడి ఎంపీటీసీ సభ్యులు గుమ్మాల కుమారి, కురచా కుమారి, నాయకులు జయరాం, వరహాలరాజు, పైడయ్యనాయుడు, చిన్నారావు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి కికెట్ టోర్నీ విజేత పెందుర్తి

అనకాపల్లి టౌన్, జనవరి 4: ఎన్టీఆర్ క్రీడా మైదానంలో మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ జన్మదినం సందర్భంగా పది రోజులు పాటు నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నీలో పెందుర్తి జట్టు విజేతగా నిలిచింది. గురువారం పెందుర్తి, మునగపాక మండలం పాటిపల్లి జట్ల ఫైనల్ పోటీలు జరిగాయి. విజేత పెందుర్తి జట్టుకు పలకా ఎడ్యుకేషనల్ ట్రస్టు తరపున కొణతాల సోదరుడు రఘునాథ్ రూ.30 వేల నగదు, కప్‌ను అందజేశారు. ద్వితీయ బహుమతి కింద పాటిపల్లి బృందానికి రూ.20 వేల నగదు, కప్‌ను బహూకరించారు. అలాగే మ్యాన్ ఆఫ్ ది సీరీస్‌గా సునీల్, ఉత్తమ బ్యాట్స్‌మన్‌గా రమేష్, ఉత్తమ బౌలరుగా వినోద్‌లకు జ్ఞాపికలను ఇచ్చి రఘునాథ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ పలకా రవి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మలసాల కిశోర్, మున్సిపల్ మాజీ చైర్మన్ యల్లపు చంద్రమోహన్, ప్రముఖ బెల్లం వర్తకుడు కర్రి సన్యాసినాయుడు, మాజీ కౌన్సిలర్లు డీవీ.కృష్ణారావు, బొడ్డేడ శేషు, మడగల శ్రీను, సకల గోవింద, పలకా వరలక్ష్మి, పీలా నాగశ్రీను, పోటీల నిర్వాహకుడు ఉగ్గిన శ్రీను, శివ పాల్గొన్నారు.



ప్రథమ బహుమతి అందుకుంటున్న పెందుర్తి క్రీడాకారులు

'డైట్‌లో ఐదు, ఆరు తేదీల్లో డైట్ ఉత్సవ్'

అనకాపల్లి టౌన్, జనవరి 4: డైట్ ఇంజనీరింగ్ కాలేజిలో ఈ నెల ఐదు, ఆరు తేదీల్లో 11వ వసంత ఉత్సవానికి డైట్ ఉత్సవ్ పేరుతో నిర్వహిస్తున్నామని కళాశాల కరస్పాండెంట్ దాడి రత్నాకర్ గురువారం తెలిపారు. ఈ వసంత ఉత్సవానికి డైట్ ఉత్సవ్‌ని రాష్ట్ర ఉన్నత విద్యామండలి వైస్ చైర్‌పర్సన్ ప్రొఫెసర్ వల్లికుమారి ప్రారంభిస్తారని ఆయన చెప్పారు. దామోదర్ సంజీవయ్య నేషనల్‌లా యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ వి.కేశవరావు విశిష్ట అతిథిగా పాల్గొంటారన్నారు. అలాగే రెండో రోజున ముగింపు వేడుకల్లో రాష్ట్ర రోడ్ల భవనాలశాఖ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ముఖ్య అతిథిగా, అనకాపల్లి ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ విశిష్ట అతిథిగా పాల్గొంటారని రత్నాకర్ తెలిపారు. డైట్ ఉత్సవ్‌లో భాగంగా విద్యార్థులకు పలు సాహిత్య, సాంస్కృతిక, క్రీడా పోటీలు నిర్వహించామన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి విలువైన ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్‌ను బహుకరిస్తామన్నారు. రెండు రోజులు పాటు జరిగే ఈ కార్యక్రమాల్లో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, కళాశాల పూర్వపు విద్యార్థులు, ఉపాధ్యాయులు హాజరవుతారన్నారు. కళాశాలలో జరిగే ఈ డైట్ ఉత్సవ్‌కు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని హాజరై కార్యక్రమాన్ని తిలకించాల్సిందిగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ తెలిపారు.

రైళ్ల రాకపోకల్లో జాప్యం

అనకాపల్లి టౌన్, జనవరి 4: అనకాపల్లి రైల్వే స్టేషన్ మీదుగా విశాఖ వైపు వెళ్లే పలు రైళ్లు గురువారం సాయంత్రం ఆలస్యంగా నడిచాయి. ఈస్టుకోస్టు రైల్వే అధికారులు తాడి-దువ్వాడ రైల్వే స్టేషన్‌ల మధ్య డౌన్ ట్రాక్‌పై నిర్వహణ పనులు చేపట్టిన కారణంగా రైళ్ల రాకపోకల్లో జాప్యం జరిగింది. బెంగళూరు నుంచి భువనేశ్వర్ వెళ్లే ప్రశాంతి ఎక్స్‌ప్రెస్ మూడు గంటలు, ఢిల్లీ నుంచి విశాఖ వెళ్లే లింక్ ఎక్స్‌ప్రెస్ మూడు గంటలు, యశ్వంత్‌పూర్ నుంచి హౌరా వెళ్లే రైలు అరగంట, న్యూఢిల్లీ నుంచి విశాఖ వెళ్లే స్వర్ణజయంతి ఎక్స్‌ప్రెస్ అరగంట పాటు, విజయవాడ-విశాఖపట్నం వెళ్లే పాసింజర్ రైళ్లు ఆలస్యంగా నడిచాయి. అయితే ప్రశాంతి, లింక్, విజయవాడ పాసింజర్ రైళ్లల్లో ప్రయాణం సాగించే ప్రయాణికులు ఈ ఆలస్యం కారణంగా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

సీలేరులో విదేశీయుల విహారం

సీలేరు, జనవరి 4: ఏజెన్సీలోని సీలేరు పరిసర ప్రాంతాల్లో గురువారం విదేశీయులు విహరించారు. జలాశయాన్ని సందర్శించారు. అక్కడ బోటుపై విహరించారు. అనంతరం ఒడిశాలని గుమ్మా బ్లాక్ పరిధిలో నివశించే బొండా జాతి గిరిజనులను కలిశారు.



అనకాపల్లి మార్కెట్ ధరలు

కూరగాయలు (కిలో)



ఉల్లిపాయలు	రూ.45
బంగాళదుంపలు	రూ.15
టొమేటో	రూ.10
వంకాయలు(తెల్లవి)	రూ.30
వంకాయలు(నల్లవి)	రూ.40
బీరకాయలు	రూ.50
బెండకాయలు	రూ.40
దొండకాయలు	రూ.20
క్యారెట్	రూ.50
క్యాబేజీ	రూ.20
బీన్స్	రూ.60
కొబ్బరి కాయ(చిన్నది)	రూ.15
కొబ్బరికాయ(పెద్దది)	రూ.20
బీట్‌రూట్	రూ.40
మిర్చి	రూ.40
చిక్కుడు	రూ.50
గోరుచిక్కుడు	రూ.40
బరబాటీ	రూ.30
అల్లం	రూ.50
చేమదుంపలు	రూ.30
దోసకాయ	రూ.20
కాకరకాయలు	రూ.30
ఆనపకాయ(చిన్నది)	రూ.15
ఆనపకాయ(పెద్దది)	రూ.20
అరటికాయలు (మూడు)	రూ.20

పప్పు దినుసులు (కిలో)

కందిపప్పు	రూ.65
పెసరపప్పు	రూ.70
మినపపప్పు	రూ.65
శనగ పప్పు	రూ.65
పంచదార	రూ.40
ఇడ్లీనూక	రూ.28
గోధుమ రవ్వ	రూ.32
చింతపండు	రూ.180
మైదా	రూ.26

నూనె ధరలు (లీటర్)

పామోలిన్	రూ.70
సన్‌ఫ్లవర్	రూ.85
వేరుశనగ	రూ.120
కొబ్బరి	రూ.120
డాల్డా (కిలో)	రూ.70

కోడి గుడ్లు(నెక్)



వంద గుడ్లు రూ.లలో

విశాఖపట్నం	395
విజయనగరం	399
శ్రీకాకుళం	399

చికెన్ ధరలు

	వెన్‌కాబ్	బ్యాగ్
లైవ్ ధర	109.00	95.00
విత్ స్కిన్	158.00	160.00
స్కిన్ లెస్	180.00	170.00

బెల్లం ధరలు(రూ.లలో)

	కనిష్ఠ	గరిష్ఠ
మొదటి రకం	2980	3500
రెండో రకం	2750	3125
మూడో రకం	2500	2770

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 5, 6, 8

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ప్రకటనలు, బోధన రంగాల వారికి అనుకూలం. చిన్నారుల విషయంలో బాధ్యతను నిర్వర్తిస్తారు. సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతములు, చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ప్రయాణాల్లో అసౌకర్యం కలుగుతుంది. వేడుకలు, సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు. కుటుంబ సభ్యుల వైఖరి ఆవేదన కలిగిస్తుంది. రియల్ ఎస్టేట్, గృహ నిర్మాణ రంగాల వారికి ఉత్సాహం కలిగించే సమాచారం అందుతుంది. సంకల్పం ఫలిస్తుంది.

మిథునరాశి: (మే21-జూన్21): సన్నిహితుల ఆరోగ్యం కలవరపెడుతుంది. విద్య, ప్రయాణాలు, కాంట్రాక్టు వ్యవహారాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. రవాణా, బోధన రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): బహుమతులు అందుకుంటారు. స్పెక్యులేషన్లు, పందాలు, పోటీల్లో ఆర్థికంగా లాభిస్తుంది. పెట్టుబడుల్లో నిదానం అవసరం. విలువైన వస్తువులు సేకరిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలుఫలిస్తాయి. సంకల్పం నెరవేరుతుంది.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ఉద్యోగం, నూతన వ్యాపార విషయాల్లో ప్రోత్సాహకరం. ఆరోగ్యంపై దృష్టి సారిస్తారు. పట్టుదలతో పనిచేసి లక్ష్యాలు సాధిస్తారు. విందు, వినోదాల్లో పరిమితి పాటించాలి. వ్యాపార వ్యవహారాల్లో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): దీర్ఘకాలిక పెట్టుబడులకు అనుకూలం. సినీ, రాజకీయ రంగాల వారికి శుభప్రదం. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో ఆటంకాలు ఎదురవుతాయి. దూరంలో ఉన్న ప్రియతముల కలయిక ఆనందం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. గృహ రుణాలు మంజూరవుతాయి. సహకార సంఘాలు, కాలనీ సమావేశాల్లో అసౌకర్యం కలుగుతుంది. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. వేడుకలు, శుభకార్యాలకు ఏర్పాట్లు చేస్తారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, వ్యాపారాలకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. ఇంటర్వ్యూలలో ఆశించిన ఫలితాలు రాకపోవచ్చు. ప్రముఖులతో సమావేశాలు సత్ఫలితాలనిస్తాయి. పెద్దల సహకారంతో విద్యా సంస్థలతో పనులు పూర్తిచేస్తారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): అంచనాలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో బంధుమిత్రుల సహకారం లభిస్తుంది. సంకల్పం ఫలిస్తుంది. ఆర్థికపరమైన సమావేశాలు, చర్చల్లో నిరాశ తప్పకపోవచ్చు. దూర ప్రయాణాలకు అవసరమైన నిధులు సమకూర్చుకుంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): రుణ ప్రయత్నాలు ఫలించకపోవచ్చు. సంస్మరణలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. పాత వస్తువుల విక్రయంపై దృష్టి సారిస్తారు. లక్ష్య సాధనలో గత అనుభవం తోడ్పడుతుంది. పెట్టుబడులపై దృష్టి పెడతారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ప్రత్యర్థులపై కన్నేయండి. బృంద కార్యక్రమాలు, వేడుకల్లో పాల్గొంటారు. జనసంబంధాలు విస్తరిస్తాయి. న్యాయ పోరాటాల్లో విజయం దోబూచులాడే అవకాశం ఉంది. దూరంలో ఉన్న బంధుమిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): కొత్త పనుల ప్రారంభానికి అనుకూల సమయం కాదు. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. సహోద్యోగుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. వృత్తిపరమైన శిక్షణకు అనుకూలం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న వాటిని తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1. బఠానీ
2. PEAS
3. मटर



జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. hoscol ▶..............
2. mptele ▶..............
3. lyeolw ▶..............
4. inbraow ▶..............
5. lihodya ▶..............

పద్యం

మిరపగింజచూడ మీద నల్లగనుండు
కొరికిచూడ లోనజూరుకు మనును
సజ్జనులగువారి సారమిట్లుండురా!
విశ్వదాభిరామ వినురవేమ.

భావం : మిరపకాయ నల్లగా ఉన్నా కొరికితే ఎంత కారంగా ఉంటుందో సజ్జనుల ప్రభావం అలాగే ఉంటుంది. దుర్జనులను మార్చే శక్తి వారికి ఉంటుంది.



ఒరటిలీ్వ ఎజేహ్లోంగ వానే... దక్షిణాఫ్రికాకు చెందిన ఈ బుడతడి వయసు ఐదేళ్లు. ఇతను ప్రపంచంలోనే అతి చిన్న క్లబ్ డీజేగా చరిత్ర సృష్టించాడు. ఏదో పేరుకు కాదు, అతని బుజ్జి చేతుల్లో డీజే చరిత్రలోని పలు రికార్డులు బద్దలవుతున్నాయి.

డీజే బుడతడు!

ఒరటిలీ్వ(డీజేఆర్చ్‌జూనియర్)ప్రపంచంలోనే అతి చిన్న వయస్సు డీజేగా గుర్తింపు పొందాడు అతనికి చిన్నతనంలో అతని తండ్రి ఆడుకోవటానికి ఐపాడ్ మిని ఇచ్చాడు. అందులో ఉన్న డీజే యాప్‌లతో ఆడుకోవటం ప్రారంభించాడు. క్రమంక్రమంగా అతనికి డీజే నైపుణ్యాలు అలా చిన్న తనంలోనే అలవాటయ్యాయి. ఆ తరువాత క్లబ్‌ల్లో నేరుగా వేదికలపైనే డీజేను ప్రాక్టీసు చేయటం ప్రారంభించాడు. అలా మూడేళ్ల వయసులోనే పోటీల్లో పాల్గొని పలు బహుమతులు సాధించాడు. అతనికి ప్రేక్షకుల గుంపులు ముందు డీజే ప్రదర్శన చేయటం అంటే చాలా ఇష్టం. కేవలం డీజేగా మాత్రమే కాదు తనదైన స్టైల్స్‌తోనూ ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తాడు. జొహన్నెస్‌బర్గ్ లోని ఓ బార్‌లో గంటసేపు డీజేగా ప్రదర్శన కొనసాగించి ప్రపంచంలోనే అతి చిన్న వయుస్సు డీజేగా ఘనతను సాధించాడు. ఇంతకు ముందు ఈ రికార్డు జపాన్ బాలుడు ఆరేళ్ల బాలుడు త్సుకి మొరిటా పేరు మీద ఉంది. ఒరటిలీ్వ తండ్రి అతని గొప్పతనానికి మురిసిపోతున్నాడు.






సూక్తి



అద్దమే నా మంచి మిత్రుడు. ఎందుకంటే నేను ఏడ్చినప్పుడు అది తిరిగి నవ్వదు కనుక!!


- చార్లీ చాప్లిన్



చుక్కలు కలపండి



బొమ్మ గీయండి



నోరు తిరుగుతోందా?

I Have got a date at a quarter to eight, i will see you at the gate, so don't be late.



పొడుపు కథ

దాస్తే పిడికిలిలో దాగుతుంది....
తీస్తే ఇల్లంతా జారుతుంది.

అవునా?

నాలుకపై సుమారు 9వేల రుచి గ్రంథులుంటాయి.

సామెత

అందరికీ
శకునం చెప్పే
బల్లి తాను
పోయి కుడితిలో
పడ్డట్టు!


జవాబులు

జంబ్లింగ్‌వర్డ్స్:1. school 2. temple 3. yellow 4. rainbow 5. holiday పొడుపుకథ : దీపం వెలుగు జనరల్ నాలెడ్జ్ : న్యూయార్క్, నీడను గుర్తించండి:4

జనరల్ నాలెడ్జ్

ఐక్యరాజ్యసమితి ప్రధాన కేంద్ర ఎక్కడ ఉంది?

నీడను గుర్తించండి





తిరుమల సమాచారం

వసతి గదులు: రూ.500: మార్చి 1నుంచి 31 వరకు ఉన్నాయి.
రూ.100 : మార్చి 1నుంచి 31 వరకు ఉన్నాయి.
శ్రీనివాసమ్ : మార్చి 1నుంచి 31 వరకు ఉన్నాయి.
రూ.300 దర్శనం: మార్చి 1నుంచి 31 వరకు ఉన్నాయి.
ఆర్జిత సేవలు : మార్చి 6వ తేదీన ఉన్నాయి.
కళ్యాణ మండపం: జనవరి 24వ తేదీ వరకు ఖాళీ ఉంది.

రైల్వే సమాచారం



రైళ్ల రాకపోకల వేళలు,
రిజర్వేషన్ ఖాళీల వివరాలు,
టికెట్ చార్జీలు, ఇతర సమాచారం కోసం... 139
ప్రయాణికుల భద్రతకు రైల్వే రక్షణ
దళం (ఆర్పీఎఫ్) టోల్ ఫ్రీ నంబరు 182
అనకాపల్లి ఆర్పీఎఫ్ పోస్ట్ ఫోన్... 08924-226965

ఆర్టీసీ సమాచారం

APSRTC



అనకాపల్లి ఎంక్వైరీ	77300 37027
నర్సీపట్నం ఎంక్వైరీ	94932 11969
పాడేరు ఎంక్వైరీ (డీఎం)	73829 06333

మన్యంలో స్థిరంగా కనిష్ఠ ఉష్ణోగ్రతలు

పెరిగిన చలి.. తగ్గిన మంచు


లంబసింగిలో 4, చింతపల్లిలో 5.5 డిగ్రీలు నమోదు

మంచు పెద్దగా కురవకపోవడంతో పర్యాటకులు నిరాశ

చింతపల్లి, జనవరి 4 : విశాఖ మన్యంలో చలి విజృంభిస్తోంది. మంచు ఉధృతి తగ్గినప్పటికీ వణుకు మాత్రం వీడడం లేదు. ఏజెన్సీ వ్యాప్తంగా కనిష్ఠ ఉష్ణోగ్రతలు స్థిరంగా నమోదవుతున్నాయి. గురువారం లంబసింగిలో 4, చింతపల్లిలో 5 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రోజంతా చలి తీవ్ర అధికంగానే ఉంది. ఉదయం, సాయంత్రం మంచు కురవడం బాగా తగ్గింది. ఇదిలావుంటే, ఆంధ్రకశ్మీర్ లంబసింగికి పర్యాటకుల తాకిడి పెరిగింది. గురువారం పెద్ద సంఖ్యలో లంబసింగి, తాజంగి, చెరువులవేనం, చింతపల్లికి విచ్చేశారు. అయితే మంచు ప్రభావం కనిపించకపోవడంతో వారంతా కాస్త నిరాశకు గురయ్యారు. బుధవారం లంబసింగి, చింతపల్లిలలో మంచు పెద్దగా లేకపోయినప్పటికీ, తాజంగి రిజర్వాయర్ వద్ద మంచు ప్రకృతి ప్రేమికులను పలకరించింది. కొంత మంది పర్యాటకులు ముందురోజే లంబసింగికి చేరుకున్నారు. యువకులు రహదారికి దూరంగా పంటపొలాల్లో కార్లను నిలిపి డ్యాన్స్‌లు వేస్తూ, తెగ సందడి చేశారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలతోపాటు కేరళ, కర్ణాటక, తమిళనాడు ప్రాంతాల నుంచి సైతం పెద్ద సంఖ్యలో రావడం విశేషం.



రిజర్వాయర్‌లో సందడి చేస్తున్న పర్యాటకులు



తాజంగి రిజర్వాయర్ వద్ద మంచు

హంస వాహనంపై ఊరేగి రాగా..!



ఉపమాక (నక్కపల్లి), జనవరి 4 : ధనుర్మాసోత్సవాల్లో భాగంగా గురువారం ఉపమాక క్షేత్రంలో వేంకటేశ్వరస్వామి తిరువీధి సేవ ఘనంగా జరిగింది. ఉదయం హంస వాహనంపై స్వామివారు, చిన్నపల్లకీపై గోదాదేవి మాడ వీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రికి ఇత్తడి శేష వాహనంపై స్వామి తిరువీధి సేవ వైభవంగా సాగింది. ఈ సందర్భంగా కొండపైన, దిగువనున్న ఆలయాల్లో ప్రధానార్చకుడు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు, వేదపండితులు సత్యనారాయణాచార్యులు, సంకర్షణపల్లి కృష్ణమాచార్యులు విశేష పూజలు నిర్వహించారు. తిరువీధి సేవ అనంతరం ఆండాళ్లమ్మ సన్నిధి వద్ద తిరుప్పావై పాశుర విన్నపం చేశారు. గ్రామ పెద్దలు, శ్రీనివాసా సేవా సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.

నర్సీపట్నం నియోజకవర్గం

రోగులకు పండ్లు పంపిణీ

నర్సీపట్నం టౌన్: స్థానిక ఏరియా ఆస్పత్రిలో రోగులకు తన జన్మదినం సందర్భంగా తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షుడు ముమ్మారెడ్డి వెంకటేశ్వర్లు గురువారం పండ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎన్‌వీ సుధాశారద, పలువురు శారదానగర్ టీడీపీ నేతలు పాల్గొన్నారు.


రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

'లేగదూడలతో రైతులు ఆర్థికంగా ఎదగాలి'


లేగదూడల ప్రదర్శనను ప్రారంభిస్తున్న రమాకుమారి


ప్రదర్శనకు వచ్చిన లేగదూడలు

నాతవరం, జనవరి 4: లేగదూడల సంరక్షతో పాడిరైతులు ఆర్థికంగా నిలదొక్కుకోవాలని విశాఖ డెయిరీ డైరెక్టర్, ఎలమంచిలి మున్సిపల్ చైర్‌పర్సన్ పీలా రమాకుమారి కోరారు. గురువారం జిల్లేడుపూడిలో మండలస్థాయి లేగదూడల ప్రదర్శనను ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఈ ప్రదర్శనలో ముర్రా, హెచ్‌ఎఫ్, ఒంగోలు జాతికి చెందిన లేగదూడులు పాల్గొనడం అభినందనీయమన్నారు. అనంతరం ప్రదర్శనలో సబ్బవరపు వెంకునాయుడుకు చెందిన లేగదూడకు ప్రథమ బహుమతి, రాయపురెడ్డి బాబులుకు చెందిన లేగదూడకు ద్వితీయ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ డి.రాఘవేంద్రరావు, నర్సీపట్నం మున్సిపల్ వైస్‌చైర్మన్ సన్యాసిపాత్రుడు, గోపాలమిత్రలు కె.వెంకటరమణ, ఎగ్జిక్యూటివ్ అధికారి సూర్యప్రకాశరావు, సర్పంచ్ లాలం లోవ, డాక్టర్ సాయిశంకర్ పాల్గొన్నారు.

సీఎం పర్యటనకు విజయ్

నర్సీపట్నం టౌన్, జనవరి 4: నర్సీపట్నం నియోజకవర్గంలోని ధర్మసాగరంలో శుక్రవారం జరగనున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మభూమి సభలో పాల్గొనేందుకు రాష్ట్ర మంత్రి అయ్యన్నపాత్రుడు తనయుడు విజయ్ అమెరికా నుంచి తరలివచ్చారు. అమెరికాలోని జార్జ్ వాషింగ్టన్ యూనివర్సిటీలో పొలిటికల్ మేనేజ్‌మెంట్ కోర్సులో శిక్షణ పొందుతున్న విజయ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనకు గురువారం రాత్రి నర్సీపట్నం చేరుకున్నారు. శుక్రవారం చంద్రబాబు ధర్మసాగరంలో జరిగే జన్మభూమి సభకు మంత్రి అయ్యన్నపాత్రుడుతో విజయ్ కూడా హాజరుకానున్నారు.



సంక్షిప్తం


కృష్ణాదేవిపేటలో ర్యాలీ చేస్తున్న కళాశాల విద్యార్థులు

ఇంటింటికీ మరుగుదొడ్లు తప్పనిసరి

కృష్ణాదేవిపేట, జనవరి 4: బహిరంగ మల, మూత్ర విసర్జన రహిత గ్రామాల సాధన కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నదని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల పిన్సిపాల్ మడ్డ శ్రీనివాస్ కోరారు. గురువారం పురవీధుల్లో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు ప్లకార్డులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికి మరుగుదొడ్డి ఉండాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శంకర్, నాగేశ్వరి, అంకంరెడ్డి వాస్, గోవిందు, నాయుడు, పూర్ణేశ్వరావు, తదితర్లు పాల్గొన్నారు.

మట్టి నమూనాలతో పంటల ఎంపిక


పైడిపాలలో మట్టి నమూనాలను సేకరిస్తున్న వ్యవసాయ సిబ్బంది

మాకవరపాలెం, జనవరి 4: భూసార పరీక్షలు ద్వారా భూమిలో ఏ పంట వేయాలో తెలుసుకోవచ్చునని వ్యవసాయాధికారి హేమ తెలిపారు. గురువారం పైడిపాలలో మట్టి నమూనాల సేకరణ నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ భూసార పరీక్ష కార్డులేకుంటే ఈ ఏడాది రాయితీ విత్తనాలు ఇవ్వమ న్నారు. రైతులు భూసార పరీక్షలు చేయడం ద్వారా భూమిలో ఉన్న షోషకాలు విలువలు తెలుసుకోవడంతోపాటు పంట ఎంపికను గుర్తించవచ్చునని తెలిపారు. మొత్తం 1,370 శాంపిల్స్ చేయవలసి ఉండగా ఇంతవరకు 778 శాంపిల్స్ తీసుకున్నట్టు తెలిపారు.

సినిమా గైడ్

శ్రీకన్య - ఎంసీఏ
కన్య - ఇన్నిడెన్షియా
కన్యమినీ -అమెజాన్
సాయిశ్రీకన్య - ఒక్క క్షణం
రాజుమూవీమ్యాక్స్ - హలో
బంగార్రాజు - 2కంట్రీస్

హైకోర్టు చీఫ్ జస్టిస్‌ను కలిసిన బార్ అసోసియేషన్ సభ్యులు


హైకోర్టు జడ్జిని కలిసిన నర్సీపట్నం బార్ అసోసియేషన్ సభ్యులు

నర్సీపట్నం అర్బన్, జనవరి 4: ఆంధ్రప్రదేశ్ హైకోర్టు చీఫ్ జస్టిస్ రమేష్ రంగనాథన్, ప్రొటోకాల్ జడ్జి నాగార్జునరెడ్డిని గురువారం నర్సీపట్నం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.శ్రీరామ్మూర్తి, కార్యదర్శి ఆర్.అప్పారావు, ఉపాధ్యక్షుడు తమరాన గంగరాజు, రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు కృష్ణమోహన్ కలిశారు. ఈనెలాఖరులో నర్సీపట్నంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన కోర్టు భవనాల సముదాయం ప్రారంభోత్సవానికి హాజరుకావాలని కోరారు. దీనికి జడ్జిలు సానుకూలంగా స్పందించారన్నారు. జడ్జిలను కలసిన వారిలో బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు చింతల ప్రకాశ్, హైకోర్టు న్యాయవాది పీఎన్‌నాయుడు ఉన్నారు.

ఇంటర్ విద్యార్థులకు చైర్‌పర్సన్ అభినందన


విద్యార్థినికి మెమోంటోను ఇస్తున్న చైర్‌పర్సన్ అనిత

నర్సీపట్నం టౌన్, జనవరి 4: ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించిన శ్రీప్రగతి కళాశాల విద్యార్థులను మున్సిపల్ చైర్‌పర్సన్ సీహెచ్ అనిత, వైస్‌చైర్మన్ సన్యాసిపాత్రుడు గురువారం అభినందించారు. రామారావుపేటలోజరిగిన జన్మభూమి సభలో వారికి జ్ఞాపికలు అందజేశారు. పి.వినయ్ (464/470), కె.సాయిదివ్య (464/470), కె.అఖిలేస్ (462/470), డీకే.ప్రశంస (419/440)లను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బాబ్జి, డైరెక్టర్ పి.తాతబ్బాయి పాల్గొన్నారు.

పాయకరావుపేట
నియోజకవర్గం

నేడు ధనుర్మాస సమారాధన

పాయకరావుపేట, జనవరి 4 : స్థానిక పాండురంగ స్వామి ఆలయంలో ధనుర్మాస సమారాధన కార్యక్రమం శుక్రవారం నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ యాళ్ళ వరహాలబాబు తెలిపారు. ఉదయం 10 గంటలకు ప్రత్యేక పూజలు జరుగుతాయన్నారు.



దోమల విజృంభణ

- పాయకరావుపేట పట్టణ ప్రజల ఆందోళన
- ఎక్కడికక్కడే నిలిచిన మురుగునీరు
- నివారించాలని ప్రజల వినతి

పాయకరావుపేట, జనవరి 4 : పట్టణంలో మురుగునీరు బయటకు పోయేందుకు అవుట్‌లెట్లు లేక ఎక్కడిక్కడ నిలిచిపోతుంది. దీంతో పట్టణంలో దోమలు విజృంభిస్తున్నాయి. పంచాయతీలోని 20 వార్డుల్లో సుమారు 7 వేల ఇళ్లు ఉన్నాయి. ఇందులో 27వేలకు పైగా జనాభా నివసిస్తున్నారు. పట్టణంలో సగం వార్డుల్లో డ్రైనేజి వ్యవస్థలేకపోగా ఉన్నచోట్ల కాలువలకు సరైన అవుట్‌లెట్లు లేక మురుగునీరు నిలిచిపోతోంది. ముఖ్యంగా రాజుగారిబీడు, ప్రశాంతినగర్, సాయినగర్, గుంటపల్లి కాలనీ తదితర ప్రాంతాల్లో ఇళ్ల ముందు, ఖాళీ స్థలాల్లో మురుగునీరు రోజుల తరబడి పెరుకుపోయి దుర్వాసన వెదజల్లుతుండడంతోపాటు దోమలకు ఆవాస కేంద్రాలుగా మారుతున్నాయి. లింగాలతోట కాలనీ, ఇందిరా కాలనీ, దుర్గా కాలనీ, రాజీవ్‌నగర్ కాలనీ తదితర ప్రాంతాల్లో కాలువలు రోజుల తరబడి శుభ్రం చేయని కారణంగా మురికి కూపాలుగా దర్శనమిస్తున్నాయి. దోమల నుంచి రక్షణ పొందేందుకు పట్టణ ప్రజలు నెలకు రూ.50ల నుంచి రూ.100ల వరకు ఖర్చుచేయాల్సి వస్తోంది. ఈ లెక్కన పట్టణంలో ఉన్న సుమారు 11 వేల కుటుంబాలు దోమల నుంచి రక్షించుకునేందుకు సుమారు రూ.10 లక్షలు ఖర్చుచేస్తున్నారు. అయినా దోమలు తగ్గం లేదు. దీనివల్ల ఎప్పుడు వ్యాధులు ప్రబలుతాయోనని పట్టణ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. ఈ విషయాన్ని పంచాయతీ ఈఓ ఎం.వి.ఎస్. లవరాజు వద్ద ప్రస్తావించగా దోమల నివారణకు కాలువల్లో దోమల నివారణ మందు ప్రతి వారం స్ప్రే చేస్తున్నామని, ఫినాయిల్‌తో కాలువలు శుభ్రం చేస్తున్నామని చెప్పారు. ఖాళీ స్థలాల్లో దోమలు గుడ్లు పెట్టకుండా ఎంఎల్ ఆయిల్‌ని వేస్తున్నామని తెలిపారు.


కాలువలో నిలిచిన మురుగు


ఖాళీ స్థలంలోకి చేరుతున్న మురుగునీరు

సంక్షిప్తంగా


బృందావనంలో పందులు

పందుల స్వైరవిహారం

పాయకరావుపేట, జనవరి 4 : పాయకరావుపేట పంచాయతీ పరిధిలో పందులు స్వైరవిహారంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పట్టణంలో సంచరించే పందుల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నాయి. ఇప్పటికై పందుల పెంపకందారులకు ఎన్నోసార్లు పంచాయతీ అధికారులు హెచ్చరించినా ఫలితం లేకపోయింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణం పందులు నిర్మూలించాలని స్థానికులు కోరుతున్నారు.


అరట్లకోటలో నిలిచిన భవన నిర్మాణం

నత్తనడకన పంచాయతీ భవన నిర్మాణం

అరట్లకోట(పాయకరావుపేట), జనవరి 2 : మండలంలో పలు పంచాయతీ భవన నిర్మాణాలు ఆరు నెలల్లోనే పూర్తవ్వగా అరట్లకోట పంచాయతీ భవన నిర్మాణం 15 నెలలుగా నత్తనడకన సాగుతోంది. మండలంలో శిథిలావస్థకు చేరిన ఎనిమిది పంచాయతీ భవనాలకు గత ఏడాది కొత్త భవనాలకు నిధులు మంజూరయ్యాయి. అరట్లకోట పంచాయతీ భవన నిర్మాణానికి గత ఏడాది సెప్టెంబరులో శంకుస్థాపన జరిగిన విషయం తెలిసిందే. ప్రస్తుతం శ్లాబు వరకు మాత్రమే పనులు పూర్తయ్యాయి. ఇప్పటికైనా పనులు త్వరితగతిన పూర్తిచేయాలని అరట్లకోట గ్రామస్థులు కోరుతున్నారు. ఈ విషయాన్ని ఈఓపీఆర్‌డీ పి.వెంకటనారాయణ వద్ద ప్రస్తావించగా అరట్లకోట పంచాయతీ భవన నిర్మాణం త్వరితగతిన పూర్తిచేయాలని కాంట్రాక్టర్‌ని ఆదేశించామన్నారు. దీనితోపాటు కుమరపురం, కందిపూడి పంచాయతీ భవనాల నిర్మాణాలు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

స్వచ్ఛభారత్ ర్యాలీ



నక్కపల్లి, జనవరి 4 : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు గురువారం స్వచ్ఛ భారత్ ర్యాలీ నిర్వహించారు. వ్యక్తిగత పరిశుభ్రత, బహిరంగ మల విసర్జనకు స్వస్తి చెప్పాలని నినాదాలు చేశారు. హైస్కూల్ ఇన్‌ఛార్జి హెచ్‌ఎం ఎం.ఎం.వేణుగోపాల్ ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీలో విద్యార్థులతోపాటు పీఈటీ కుందూరు రాజు, తెలుగు ఉపాధ్యాయుడు ఎన్‌వీఎస్ ఆచార్యులు, ఉపాధ్యాయులు నట్టి అప్పారావు, ఆళ్ల సుధాకర్, ఎన్‌వీఎస్ ఆచార్యులు, అరుణ,సత్యవతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు కూడా ర్యాలీ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ రామచంద్రరావు ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీలో ఎన్‌ఎస్‌ఎస్ పీవో కె.కొండలరావు, కళాశాల అధ్యాపకులు బి.కామేశ్వరరావు, డి.కృష్ణ, కె.ప్రేమ్‌కుమార్, వి.అప్పారావు, యూడీసీ జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్.రాయవరంలో...

ఎస్.రాయవరం : మండలంలోని పలు గ్రామాల్లో గురువారం స్వచ్ఛతా ర్యాలీలు నిర్వహించారు. ఎస్.రాయవరం, కొరుప్రోలు,గుర్రాజుపేట, పెద ఉప్పలం, దార్లపూడి గ్రామాల్లోని పాఠశాలల విద్యార్థులు ఈ ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నోడల్ అధికారి కోటేశ్వరరావు విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ఉపాధి హామీ పథకం రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఏజర్ల వినోద్‌రాజు మాట్లాడుతూ ప్రతీ ఇంటా వ్యక్తిగత మరుగుదొడ్డి వుండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో డీడీ స్వరూపారాణి, తహసీల్దార్ వేణుగోపాల్, సర్పంచ్‌లు వరలక్ష్మి, వెంకట్రాజు, జడ్పీటీసీ సభ్యురాలు బొట్టాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం విక్రస్తే కార్డు రద్దు

- రాష్ట్ర ఆహార సలహా కమిటీ ప్రతినిధి వెంకటరావు

నక్కపల్లి, జనవరి4 : ప్రభుత్వం సరఫరా చేస్తున్న రేషన్ బియ్యాన్ని బయట మార్కెట్లో విక్రయించకూడదని, అలా విక్రయించినట్టు రుజువైతే రేషన్ కార్డులను కూడా రద్దు చేసే అవకాశం వుందని రాష్ట్ర ఆహార సలహా కమిటీ ప్రతినిధి ఎల్.బి.వెంకటరావు చెప్పారు. మండలంలోని కాగిత గ్రామంలో రేషన్ డిపోను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేఖర్లతో మాట్లాడుతూ రేషన్ బియ్యం పంపిణీకి సంబంధించి ఫిర్యాదుల కోసం ప్రభుత్వం ప్రత్యేక కాల్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేసిందన్నారు. రేషన్ డిపోల ద్వారా పంచదార, గోధుమలు, మంచినూనె, కందిపప్పు, ఇతర సరుకులను పంపిణీ చేయాలని జిల్లా ఆహార సలహా సంఘం సభ్యుడు కోరాడ చంద్రరావు కోరారు. ఈ సందర్భంగా కాగిత గ్రామంలో రేషన్ డిపో వద్ద చంద్రన్న సరుకులను వెంకటరావు పంపిణీ చేశారు. ఆయన వెంట జిల్లా డీలర్ల సంఘం అధ్యక్షుడు చిట్టిరాజు, సీఎస్‌డీటీలు శ్రీనివాసరావు, మురళీ, డీలర్ సుబ్బారావు వున్నారు.


చంద్రన్న కానుకలు అందజేస్తున్న దృశ్యం

హైకోర్టు ఆదేశాలతో పింఛన్ల పునరుద్ధరణ

- బోడపాలెంలో 21 మందిని అర్హులుగా ప్రకటిస్తూ వెలువడిన తీర్పు
- బకాయిలు చెల్లించాలని ఉత్తర్వులు
- మాజీ ఎమ్మెల్సీ డి.వి.ఎస్.ఎన్.రాజు

కోటవురట్ల, జనవరి4 : కోటవురట్ల మండలం బోడపాలెం గ్రామంలో అర్హులైన 21 మందికి హైకోర్టు ఆదేశాల మేరకు పింఛన్లు మంజూరయ్యాయని మాజీ ఎమ్మెల్సీ డి.వి.సూర్యనారాయణరాజు తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బోడపాలెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ హయాంలో 30 మందికి ఫించన్లు మంజూరయ్యాయని తెలిపారు. తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన తర్వాత 2014 అక్టోబరు నుంచి జన్మభూమి కమిటీ సభ్యులు ఫిర్యాదు మేరకు పింఛన్లను అధికారులు నిలిపి వేశారన్నారు. నిలిచిన పింఛన్లు పునరుద్ధరించాలని ఎంపీడీఓ, డీఆర్‌డీఏ అధికారులు, కలెక్టర్ చుట్టూ తిరిగినా ఎవరూ స్పందించలేదని తెలిపారు. దీంతో వారు ఆరు నెలలు క్రితం హైకోర్టును ఆశ్రయించారని చెప్పారు. 30 మందిలో 21 మంది అర్హులుగా ప్రకటిస్తూ నిలిపి వేసిన పింఛన్లు పునరుద్ధరించాలని, అలాగే బకాయిలు కూడా చెల్లించాలని తీర్పు చెప్పినట్లు ఆయన తెలిపారు. ఈ తీర్పుతో 21 మంది పింఛన్లను అధికారులు పునరుద్ధరించారని చెప్పారు. 28 నెలల బకాయి సొమ్ము చెల్లించలేదని అన్నారు. ఒక వేళ చెల్లించకపోతే మళ్లీ కోర్టును ఆశ్రయిస్తామని చెప్పారు. ఎంపీడీఓ కల్యాణి వద్ద ఈ విషయాన్ని ప్రస్తావించగా కోర్టు ఆదేశాలు వచ్చాయని, జన్మభూమిలో బిజీగా ఉండడం వల్ల సరిగ్గా చూడలేదని అన్నారు.


ఉత్తర్వులు చూపిస్తున్న రాజు

బహిరంగ మల విసర్జన చేస్తే చర్యలు

- బోర్డులను ఏర్పాటు చేస్తున్న అధికారులు

ఎస్.రాయవరం, జనవరి4 : బహిరంగ మల విసర్జన చేస్తే చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరిస్తూ బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు. మండలంలోని రెండు పంచాయతీల పరిధిలో ఇప్పటికే హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేశారు. పెదగుమ్ములూరు పంచాయతీ పరిధిలో మొదటిసారిగా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకుని, వాటినే వినియోగించాలంటూ బోర్డులు ఏర్పాటు చేశారు. గురువారం తిమ్మాపురం పంచాయతీ కోనవాని పాలెం గ్రామంలో కూడా గ్రామ కార్యదర్శి కె.రామిరెడ్డి ఆధ్వర్యంలో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. పాఠశాలలు, రహదారుల సమీపంలో బహిరంగ మల విసర్జన చేస్తే జరిమానా విధిస్తామంటూ హెచ్చరించారు.



సినిమా గైడ్

గౌతమ్ : టు కంట్రీస్
సూర్యమహల్: ఒక్క క్షణం
సాయిమహల్: హలో
లక్ష్మీ ఏసీ థియేటర్ : ఎంసీఏ

పాడి రైతులకు బోనస్ పంపిణీ

రాంబిల్లి, జనవరి 4 : పాడి రైతుల సంక్షేమమే విశాఖ డెయిరీ లక్ష్యమని కృషి ఐకాన్ ఆస్పత్రి సీఈఓ ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. గురువారం ఆయన అప్పారాయుడుపాలెంలో 181 మంది రైతులకు రూ. 6 లక్షల బోనస్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో రంగనాయకులు, దినబాబు, రామారావు, పాల్గొన్నారు.



బోనస్ ఇస్తున్న ఆనంద్‌కుమార్

పడితే పరలోకమే

- ప్రమాదకరంగా వంతెనలు, కల్వర్టులు
- ఇరువైపులా కానరాని రక్షణ గోడలు
- తరచూ ప్రమాదాలతో వాహనచోదకుల్లో భయం

రాంబిల్లి, జనవరి 4 : మండలంలోని పలు గ్రామాల్లో రక్షణ గోడలు లేని వంతెనలు, కల్వర్టులు వాహన చోదకులను భయాందోళనకు గురి చేస్తున్నాయి. నదులు, కల్వర్టులు దాటే సమయంలో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు. ఏళ్ల తరబడి ఈ సమస్య ఉన్నా.. పాలకులు, అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. నిత్యం ప్రమాదకరంగా ఉన్న వంతెనలు, కల్వర్టుల వద్ద ఇరువైపులా రక్షణ గోడలు నిర్మించాల్సి ఉంది. కనీసం హెచ్చరిక బోర్డులైనా ఏర్పాటు చేయాలి. ఆ దిశగా పాలకులు, అధికారులు చర్యలు తీసుకోవాలని వాహనచోదకులు కోరుతున్నారు.



రాజుకోడూరు వద్ద ప్రమాదకరంగా ఉన్న వంతెన



రాజారాయుడు పాలెం వద్ద శారదా నదిపై రక్షణ గోడ లేని వంతెన



రాజుకోడూరు గ్రామానికి వెళ్లే రోడ్డులో కల్వర్టు దుస్థితి



నారాయణపురం వద్ద శారదా నదిపై ఉన్న వంతెన దుస్థితి

సంక్షిప్త వార్తలు



హాకీ స్టిక్‌లు ఇస్తున్న కోచ్ రాంబాబు

హాకీ స్టిక్‌లు వితరణ

ఎలమంచిలి, జనవరి 4 : పట్టణంలోని హాకీ క్రీడాకారులకు స్థానిక నాయకులు, సీనియర్ క్రీడాకారులు అందిస్తున్న సేవలు అభినందనీయమని సీనియర్ హాకీ క్రీడాకారుడు సత్యానందం అన్నారు. బుధవారం రాజీవ్ క్రీడా మైదానంలో పలువురికి ఆయన హాకీ స్టిక్‌లు పంపిణీ చేశారు. పట్టణానికి చెందిన సీనియర్ క్రీడాకారులు కొఠారు శ్రీను, పండూరి శ్రీను వీటిని వితరణగా అందజేసినట్టు హాకీ కోచ్ రాంబాబు తెలిపారు.

'కానుకలు' పంపిణీ

మునగపాక, జనవరి 4 : అన్ని వర్గాల ప్రజలు సంక్రాంతి సంతోషంగా జరుపుకోవాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం చంద్రన్న కానుకలు అందజేస్తుందని సర్పంచ్ దాడి వీర మహాలక్ష్మినాయుడు అన్నారు. గురువారం ఆయన గవర్ల అనకాపల్లి రేషన్‌డిపోలో చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొయిలాడ వెంకట్, ఎంపీటీసీ సభ్యుడు దాడి లతా శ్రీను, పీఏసీఎస్ డైరెక్టర్ రాపేటి పరమేష్, పొలమరశెట్టి నరేంద్ర, జగన్నాథరావు, పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్లు



మునగపాక, జనవరి 4 : మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ జన్మదిన వేడుకల సందర్భంగా గురువారం వాడ్రాపల్లి గ్రామంలో దాడి చిన్నారావు ఆధ్వర్యంలో వందమంది పేదలకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. అలాగే మునగపాక పీహెచ్‌సీలో రోగులకు పండ్లు, రొట్టెలు ఇచ్చారు.కార్యక్రమంలో అనకాపల్లి వర్తక సంఘం గౌరవ కార్యదర్శి కొణతాల లక్ష్మీనారాయణ, ఏఎంసీ మాజీ చైర్మన్ మలసాల కిశోర్, పాల్గొన్నారు.

సినిమా గైడ్

సీతాచిత్రమందిర్ : టు కంట్రీస్
తులసీ చిత్ర మందిర్ : హలో
పరమేశ్వరి : ఎంసీఏ
అచ్యుతాపురం బాలాజీ విలేజ్
స్క్రీన్ -1 : ఎంసీఏ
స్క్రీన్ -2 : ఒక్క క్షణం



తిమ్మరాజుపేటలో ర్యాలీ

గ్రామాల్లో స్వచ్ఛతా ర్యాలీలు

మునగపాక, జనవరి 4 : గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడానికి అందరూ సమష్టిగా కృషి చేయాలని హెచ్ఎంలు కేవీ సూర్యనారాయణ, బి.సునీత పిలుపునిచ్చారు. గురువారం మునగపాక, తిమ్మరాజుపేట గ్రామాల్లో విద్యార్థులు స్వచ్ఛతా ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎంలు మాట్లాడుతూ పరిశుభ్రత అందరి బాధ్యత అని, దీనివల్ల వ్యాధులు దరి చేరవని చెప్పారు.ఈ కార్యక్రమంలో సీఆర్పీలు కర్రి లక్ష్మీనారాయణ, అచ్యుత కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

రోగులకు సక్రమంగా సేవలందించండి



వైద్యులతో మాట్లాడుతున్న నాయక్

ఎలమంచిలి జనవరి 4 : పట్టణంలోని ప్రభుత్వాస్పత్రిని వైద్య విధాన పరిషత్ జిల్లా కో-ఆర్డినేటర్ నాయక్ గురువారం సందర్శించారు. ఆస్పత్రిలో రోగులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. డయేరియా వార్డుతో పాటు ఇతర వార్డులను పరిశీలించారు. రోగులకు సత్వరం సేవలందించడమే కాకుండా ఆస్పత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలని వైద్యులకు సూచించారు. అనంతరం ఆస్పత్రి రికార్డులు పరిశీలించారు.

దివ్యాంగులను ఆదుకుంటాం

- అర్హులైన వారికి పింఛన్
- ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు
- అచ్యుతాపురం సదరం శిబిరానికి విశేష స్పందన
- 324 మందికి పరీక్షలు



దివ్యాంగునికి సర్టిఫికెట్ ఇస్తున్న ఎమ్మెల్యే రమేష్‌బాబు

అచ్యుతాపురం, జనవరి 4 : దివ్యాంగులను టీడీపీ ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు అన్నారు. గురువారం అచ్యుతాపురంలోని ప్రశాంతి పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన సదరం శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంగవైకల్యం శాపం కాదని, ఆత్మస్థైర్యంతో ప్రపంచంలో ఎంతోమంది దివ్యాంగులు ఉన్నత శిఖరాలు అందుకున్నారని చెప్పారు. దివ్యాంగులకు ప్రభుత్వం పింఛన్లతో పాటు ఇళ్ల స్థలాలు ఇస్తుందని తెలిపారు. కానీ కొందరు అర్హులైనా పింఛన్ రాకపోవడంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. కాగా సదరం శిబిరానికి విశేష స్పందన లభించింది. 324 మందికి పరీక్షలు నిర్వహించారు.ఇందులో ఆర్థో-145, ఈఎన్‌టీ-38, విజువల్-45, న్యూరో-62, మెంటల్-27 మందికి పరీక్షలు నిర్వహించి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాసరాజు, జెడ్పీటీసీ సభ్యుడు జనపరెడ్డి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ రాజాన రమేష్‌కుమార్, ప్రశాంతి పాలిటెక్నిక్ కళాశాల చైర్మన్ దర్మిరెడ్డి ప్రసాద్, జనపరెడ్డి నరసింగరావు, తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం విక్రయిస్తే కార్డు కట్

ఎలమంచిలి, జనవరి 4 : ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలకు నాణ్యమైన సన్న బియ్యం అందించేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తుందని రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యుడు ఎల్‌బీ వెంకటరావు అన్నారు. గురువారం ఆయన పట్టణంలోని రేషన్ డిపోలను సందర్శించారు. డిపోల ద్వారా అందుతున్న సేవలు గురించి మహిళలను అడిగి తెలుసుకున్నారు.డిపోల ద్వారా అందుతున్న సరుకులు నాణ్యతతో ఉంటున్నాయా లేదా అన్నది ఆరా తీశారు.ఈమేరకు కొందరు సరుకుల పంపిణీలో జాప్యం జరుగుతుందని, మరికొందరు, వేలిముద్రలు సరిగ్గా పడటం లేదని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ వేలిముద్ర సమస్య రాకుండా సర్వర్ పూర్తిస్థాయిలో పని చేసేలా చర్యలు తీసుకుంటున్నామని, ఇకపై సమస్య ఎదురుకాదన్నారు. అలాగే రేషన్ బియ్యం విక్రయించడం, కొనుగోలు చేయడంనేరమని, అలా చేస్తే బియ్యం విక్రయించిన వారి కార్డు కట్ చేస్తామని హెచ్చరించారు. ఆయనతో పాటు డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు చిట్టిరాజు, సివిల్ సప్లై డీటీ మురళి, తదితరులు ఉన్నారు.



స్థానికులు సమస్యలు అడిగి తెలుసుకుంటున్న వెంకటరావు

జి.భీమవరం సర్పంచ్‌కు సత్కారం

కశింకోట, జనవరి 2 : జన్మభూమిని సమర్థవంతంగా నిర్వహించి రాష్ట్ర స్థాయిలో 15వ స్థానం సాధించినందుకు జి.భీమవరం సర్పంచ్ ద్వారపురెడ్డి ఆదియ్యమ్మను, ఎంపీటీసీ సభ్యుడు హనుమంతు సత్తిబాబును ఎమ్మెల్యే పీలా, ఎంపీపీ పంచదార్ల లక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు మలసాల కాసులమ్మ, టీడీపీ నాయకులు మలసాల రమణరావు, కాయల మురళి, వేగి గోపీకృష్ణ, సిదిరెడ్డి శ్రీను, ద్వారపురెడ్డి సత్తిబాబు గురువారం సత్కరించారు. ఎంపీ క్యాంప్ కార్యాలయంలోనూ ఆదియ్యమ్మను ఎంపీ ముత్తంశెట్టి సోదరుడు మహేష్, టీడీపీనాయకులు బుదిరెడ్డి చిన్నా తదితరులు అభినందించారు.

సీఎం పర్యటనతో పోలీసు బందోబస్తు

కశింకోట, జనవరి 4 : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నర్సీపట్నం పర్యటన నేపథ్యంలో తాళ్లపాలెం- నర్సీపట్నం రోడ్డులో గురువారం పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నర్సీపట్నం రోడ్డులో పోలీసు మొహరించారు. బాంబుస్క్వాడ్‌తో కల్వర్టులు తనిఖీ చేశారు.



నర్సీపట్నం రోడ్డులో బందోబస్తు

మోడల్ సిటీగా అనకాపల్లి

జన్మభూమి సభలో ఎమ్మెల్యే 'పీలా'

అనకాపల్లి టౌన్, జనవరి 4 : స్వచ్ఛభారత్‌లో అనకాపల్లి ఆంధ్రప్రదేశ్‌లో అగ్రగామిగా నిలిచేందుకు అందరూ సహకరించాలని ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ కోరారు. భీమునిగుమ్మంలో గురువారం జరిగిన జన్మభూమి సభలో మాట్లాడారు. పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ ఉద్యమంలా స్వీకరించాలన్నారు. వచ్చే ఏడాది నాటికి పట్టణంలో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందిస్తామని వివరించారు. అనకాపల్లిని మోడల్ సిటీగా తీర్చిదిద్దడానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. అలాగే, అర్హులకు ఇళ్ల స్థలాల పత్రాలు, బాధిత కుటుంబానికి చంద్రన్న బీమా మొత్తాన్ని అందజేశారు. ఐసీడీఎస్ ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్, వైద్య శిబిరాన్ని సందర్శించి, గర్భిణులకు సామూహిక సీమంతాలు జరిపారు. జీవీఎంసీ జోనల్ కమిషనర్ షేక్ సుభానీ జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. అధికారులు ఉదయ్‌కుమార్, సత్యనారాయణ, రజని, రత్నకుమారి, టీడీపీ నాయకులు బుద్ద నాగ జగదీశ్వరరావు, బొలిశెట్టి శ్రీనివాసరావు, మళ్ల సురేంద్ర, కొణతాల వెంకటరావు, తాకాశి ఉమామహేశ్వరరావు, డాక్టర్ కేవీ సత్యవతి, బీఎస్ఎంకే జోగినాయుడు, సబ్బవరపు గణేష్, పొలిమేర ఆనంద్, ప్రసన్నకుమారి, భీశెట్టి హేమ, గోలి వెంకటరావు, కోట్ని రామకృష్ణ పాల్గొన్నారు.



భీమునిగుమ్మం సభలో ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యే పీలా, తదితరులు

సమస్యల పరిష్కారానికి జన్మభూమి చక్కని వేదిక

అనకాపల్లి రూరల్/ తుమ్మపాల : సమస్యల పరిష్కారానికి జన్మభూమి- మాఊరు చక్కని వేదికని ఎమ్మెల్యే పీలా అన్నారు. మండలంలోని సీహెచ్ఎన్ అగ్రహారం, కోడూరు, కొండుపాలెం గ్రామాల్లో గురువారం నిర్వహించిన జన్మభూమి సభల్లో మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సీహెచ్ఎన్ అగ్రహారంలో ఆర్డీవో ఎంవీ సూర్యకళ ఓడీఎఫ్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కొండుపాలెంలో బోగస్ ఓటర్లను తొలగించాలని ఎంపీటీసీ శెట్టి వెంకటరమణ తహసీల్దార్‌ను కోరారు. దీనిపై తహసీల్దార్ సత్యనారాయణ బదులిస్తూ గ్రామంలో విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామన్నారు. ఇందులో భాగంగా ఆయా గ్రామాల వారు అధికారుల దృష్టికి సమస్యలను తీసుకువచ్చారు. ఓడీఎఫ్ మండల ప్రత్యేకాధికారి సూర్యచంద్రరావు, ఎంపీడీవో పీ.వెంకటరమణ, తహసీల్దార్ సత్యనారాయణ, ఈవోఆర్డీ అప్పలరాజు, ఎంఈవో దివాకర్, వైస్ ఎంపీపీ గొర్లి అప్పలరాజు, సర్పంచ్‌లు ముమ్మిన పైడిరాజు, అర్జా చినబాబు, మండల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



సీహెచ్ఎన్ అగ్రహారం ర్యాలీలో పాల్గొన్న ఆర్డీవో సూర్యకళ

మౌలిక సదుపాయాల కల్పనే ప్రభుత్వ ధ్యేయం



సుందరయ్యపేట జన్మభూమిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పీలా

సుందరయ్యపేట (కశింకోట), జనవరి4 : మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే పీలా అన్నారు. మండలంలోని కొత్తపల్లి, సుందరయ్యపేట, అచ్చెర్లలలో గురువారం నిర్వహించిన జన్మభూమి సభల్లో మాట్లాడారు. టీడీపీ ప్రభుత్వం పట్ల ప్రజలంతా సంతృప్తికరంగా ఉండాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. అనంతరం లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలు, కొత్తగా మంజూరైన పింఛన్లను అందజేశారు. ఇందులో భాగంగా కశింకోట ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పోషకాహార స్టాల్స్ ఆకట్టుకున్నాయి. ఎంపీపీ పంచదార్ల లక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు మలసాల కాసులమ్మ, తహసీల్దార్ కె.జ్ఞానవేణి, ఎంపీడీవో బీవీ సత్యనారాయణ, ఈవోఆర్డీ కె.ధర్మారావు, వివిధ శాఖల అధికారులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

'కొత్తగా మంజూరైన పింఛన్లపై విజిలెన్స్ విచారణ జరిపించాలి'

కొత్తూరు, జనవరి 4 : ఆధార్ కార్డుల్లో వయస్సులు మార్చి, తప్పుడు ధ్రువపత్రాలతో వృద్ధాప్య పింఛన్లకు ఎంపికైన వారిపట్ల విజిలెన్స్ విచారణ జరిపించాలని సీపీఐ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. పార్టీ కార్యాలయంలో గురువారం వైఎన్ భద్రం మాట్లాడుతూ అధికార పార్టీ నాయకుల సిఫార్సుల మేరకు మీ-సేవా కేంద్రాల ద్వారా కార్యకర్తలు అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. దీనిపై ప్రభుత్వం స్పందించి వెంటనే విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌తో విచారణ జరిపించాలన్నారు. ఈ సమావేశంలో వెంకటేశ్వరరావు, కోన లక్ష్మణ్, శంకరరావు, అబ్బులు పాల్గొన్నారు.

పాల సంఘం రైతుల విహార యాత్ర

కశింకోట, జనవరి 2 : పరవాడపాలెం పాల సంఘం పరిధిలోని 80 మంది రైతులు గురువారం విహారయాత్రకు వెళ్లారు. ఈ సందర్భంగా వీరికి పశుపోషణపై విశాఖడెయిరీ సిబ్బంది అవగాహన కల్పించారు. పాల సంఘం అధ్యక్షుడు గుర్రాల సత్యారావు, వేతన కార్యదర్శి పరవాడ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్‌పై విద్యార్థుల అవగాహన ర్యాలీలు



గవరపాలెం హైస్కూల్ విద్యార్థుల ర్యాలీ



ఏఎంఏఏలో చెత్తాచెదారం తొలగింపు



బీఆర్టీ కాలనీలో ఆటల పోటీలు

నెహ్రూచౌక్, జనవరి 4 : గవరపాలెం జీవీఎంసీ బాలుర హైస్కూల్, గాంధీనగరం జీవీఎంసీ హైస్కూల్ విద్యార్థులు గురువారం స్వచ్ఛభారత్‌పై ర్యాలీ నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రత ఆవశ్యకతను వివరిస్తూ విద్యార్థులు నినాదాలు చేశారు. ఆయా హైస్కూళ్ల హెచ్ఎంలు డి.శ్రీనివాస్, రాము, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొత్తూరు : జన్మభూమిలో భాగంగా మండలంలోని పలు పాఠశాలల్లో స్వచ్ఛవిద్యాలయ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎంఏఏ హైస్కూల్‌లో విద్యార్థులు, ఎన్‌సీసీ కెడెట్లు పరిసరాలను శుభ్రపర్చారు. బీఆర్టీ కాలనీలో గ్రామస్థాయి అధికారులు విద్యార్థులకు అవగాహన కల్పించి, క్రీడాపోటీలు నిర్వహించారు. ఏఎంఏఏ పాఠశాల హెచ్ఎం గంగుపాం నాగేశ్వరరావు, ఎన్‌సీసీ ఆఫీసర్లు మహ్మద్ మదీన, ఎస్‌కే రత్నాబీబీ, ఉపాధ్యాయులు చూడామణి, లావణ్య, ఉమామహేశ్వరీ, జయబాబు, పిసినికాడ వీఆర్వో నిర్మల, అంగన్వాడీ కార్యకర్త శ్యామల పాల్గొన్నారు.



సంక్షిప్తం



టెన్త్ రోజువారీ పరీక్షల్లో గాంధీనగరం హైస్కూల్ ఫస్ట్

నెహ్రూచౌక్, జనవరి 4 : రాష్ట్రంలోని 376 మున్సిపల్ హైస్కూళ్లలో పదో తరగతి విద్యార్థులకు ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రత్యేక వారాంతపు తరగతుల రోజువారీ పరీక్షల్లో రాష్ట్రంలోనే గాంధీనగరం హైస్కూల్ ప్రథమ స్థానంలో నిలిచిందని హెచ్ఎం డి.శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేటర్ కన్నబాబులు అభినందించారన్నారు. ఈ ఏడాది అధిక శాతం మంది విద్యార్థులు పదికి పది గ్రేడ్ పాయింట్లు సాధించేలా తీర్చిదిద్దుతున్నట్టు చెప్పారు.

కట్టడాల క్రమబద్ధీకరణకు మూడు నెలలు గడువు పెంపు

అనకాపల్లి, జనవరి 4 : కట్టడాల క్రమబద్ధీకరణకు బీపీఎస్ ద్వారా మూడు నెలలు గడువు ఉందని ఏసీపీ అమ్మాజీరావు తెలిపారు. 2017 డిసెంబర్ 31తో క్రమబద్ధీకరణ గడువు ముగిసినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు మూడు నెలలు గడువు ఇచ్చినట్టు వివరించారు.



150 మందికి కంటి వైద్య పరీక్షలు

కొత్తూరు, జనవరి 4 : సత్యనారాయణపురంలో ఏర్పాటైన ఏఎంఏఎల్ కళాశాల ఎన్ఎస్ఎస్ క్యాంప్‌లో భాగంగా గురువారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ ఎల్వీ ప్రసాద్ కంటి ఆస్పత్రి వైద్య బృందం సభ్యులు గ్రామంలోని 150 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వాసుదేవరావు, గ్రామస్థులు గోపీనంబాళ మాధవాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి బోనస్ పంపిణీ

కశింకోట, జనవరి 4 : మండలంలోని బుచ్చెయ్యపేట పాల సంఘం పరిధిలోని 272 మంది పాల సంఘం రైతులకు సంక్రాంతి బోనస్ కింద రూ.3.04 లక్షలను గురువారం పంపిణీ చేశారు. ఈ మొత్తాన్ని విశాఖ డెయిరీ డైరెక్టరు మలసాల రమణరావు అందజేశారు. పాలసంఘ అధ్యక్షుడు బుదిరెడ్డి రామారావు, జేవో నాగేశ్వరరావు, మల్లపురెడ్డి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

పాడేరు

నియోజకవర్గం

పాడేరు - చింతపల్లి - గూడెంకొత్తవీధి - కొయ్యూరు - జి.మాడుగుల

మరుగుదొడ్లు నిర్మించుకోవాలని ర్యాలీ

గూడెంకొత్తవీధి జనవరి 4: మరుగుదొడ్లు నిర్మించుకోవాలని ఏకలవ్య పాఠశాల విద్యార్థులు గురువారం ర్యాలీ నిర్వహించారు. వ్యక్తిగత మరుగుదొడ్డి వినియోగిస్తే వ్యాధులు దరి చేరవని నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అన్నామణి, జగన్మోహనరావు, హెచ్‌డబ్ల్యూవో పాల్గొన్నారు.



ర్యాలీ చేస్తున్న గ్రామస్థులు

ఫలించిన అపిడమిక్ హెచ్‌ఏల దీక్షలు

ఏడాదంతా విధుల్లోకి తీసుకునేందుకు సర్కారు సుముఖం... హెల్త్ అసిస్టెంట్ల సర్వత్రా హర్షం



నిరాహార దీక్షలు చేస్తున్న హెల్త్ అసిస్టెంట్లు (ఫైల్)

పాడేరు. జనవరి 4:
వైద్యారోగ్య శాఖలో పనిచేస్తున్న అపిడమిక్ హెల్త్ అసిస్టెంట్ల దీక్షలు ఎట్టకేలకు ఫలించాయి. ఇన్నాళ్లు కేవలం ఆరు నెలలు మాత్రమే పని చేస్తున్న వారిని, ఇకపై ఏడాది పాటు విధుల్లో కొనసాగించేందుకు ప్రభుత్వం సముఖత వ్యక్తం చేసింది. ఈ మేరకు గురువారం ఉత్తర్వులు కూడా జారీ చేసింది. దీంతో హెల్త్ అసిస్టెంట్లు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఏజెన్సీలో ప్రతి ఏడాది మే నుంచి అక్టోబరు నెల వరకు వ్యాధులు విజృంభిస్తాయి. దీంతో గిరిజనులు వివిధ రోగాలతో ఇబ్బందులు పడుతుంటారు. ఈ నేపథ్యంలో మారుమూల గిరిజన పల్లెల్లో సైతం వైద్య సేవలను అందించేందుకు ప్రత్యేకంగా 95 మంది హెల్త్ అసిస్టెంట్లను ఐటీడీఏ అధికారులు నియమించారు. అయితే వారికి ఏడాదిలో జూన్ నుంచి నవంబరు వరకు అంటే.... ఆరు నెలలు మాత్రమే విధుల్లోకి తీసుకుంటున్నారు. దీంతో మిలిగిన ఆరు నెలలు ఎటువంటి ఉపాధి అవకాశాలు లేక ఇబ్బందులు పడుతున్నామని హెల్త్ అసిస్టెంట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో తమకు 12 నెలలు విధుల్లోకి తీసుకోవాలని చాలా కాలంగా డిమాండ్ చేస్తున్నారు.

15 రోజుల దీక్షలతో దిగొచ్చిన ప్రభుత్వం

ఆరు నెలలు కాకుండా ఏడాది పాటు విధుల్లోకి తీసుకోవాలని అపిడమిక్ హెల్త్ అసిస్టెంట్లు 15 రోజులుగా చేపడుతున్న దీక్షలకు ప్రభుత్వం దిగొచ్చింది. వారి దీక్షలు ఎట్టకేలకు గురువారం నాటికి ఫలించాయి. తమ సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో అపిడమిక్ హెల్త్ అసిస్టెంట్లు 15 రోజులుగా ఐటీడీఏ ఎదుట నిరవధిక నిరాహార దీక్షలు చేపడుతున్నారు. ఇందులో భాగంగానే ఇటీవల ఐటీడీఏ పీవో రవి పట్టన్‌శెట్టి, ఏడీఎంహెచ్‌వో గురునాథరావు తదితరులు వారితో చర్చలు జరిపారు. వారి డిమాండ్ మేరకు హెల్త్ అసిస్టెంట్లను ఏడాది పాటు విధుల్లోకి తీసుకుంటే... గిరిజనుల ఆరోగ్య రక్షణకు మేలు జరుగుతుందని ఐటీడీఏ అధికారులు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ అధికారులకు సిఫారసు చేశారు. దీనిపై స్పందించిన వైద్యారోగ్య శాఖ డైరెక్టర్ అపిడమిక్ హెల్త్ అసిస్టెంట్‌లకు ఏడాది పాటు విధుల్లోకి తీసుకునేందుకు నిర్ణయించి ప్రభుత్వానికి నివేదించారు. ప్రభుత్వం కూడా సానుకూలంగా స్పందించడంతో దీనిపై గురువారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. దీంతో ఇకపై అపిడమిక్ హెల్త్ అసిస్టెంట్‌లను ఏడాది పాటు విధుల్లోకి తీసుకుంటామని స్థానిక ఏడీఎంహెచ్‌వో గురునాథరావు విలేకరులకు తెలిపారు. ఈ శుభపరిణామంపై హెల్త్ అసిస్టెంట్లు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

సంక్షిప్తం...



మంజూరు పత్రాలు అందిస్తున్న దృశ్యం

ప్రభుత్వ పథకాలను వినియోగించుకోండి

పెదవలస (గూడెంకొత్తవీధి), జనవరి 4: ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ సాగిన బాలరాజు అన్నారు. దామనాపల్లి సర్పంచ్ కుందరి రామకృష్ణ, వంచులలో సర్పంచ్ కాంతమ్మ అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమాలను ఎంపీడీవో రవి రత్నకుమార్, తహసీల్దార్ చిరంజీవి పడాల్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ, పుట్టిన బిడ్డ నుంచి మరణించే వరకూ వివిధ స్థాయిలో ప్రజలకు అవసరమైన పథకాలను ప్రభుత్వం అందిస్తున్నదన్నారు. టీడీపీ చేస్తున్న అభివృద్ధిని ప్రభుత్వం గుర్తించి పార్టీకీ, ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి రాధాకృష్ణ, శాంతిప్రియా పాండే, ఎంఈవో చెల్లయ్య, ఏటీడబ్ల్యూవో లక్ష్మి, సర్పంచ్ పార్వతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

బోయలను ఎస్టీల్లో చేర్చొద్దని కమిషన్‌కు వినతి

పాడేరు, జనవరి 4: అభివృద్ధి చెందిన బోయలను ఎస్టీ జాబితాలో చేర్చవద్దని జాతీయ ఎస్టీ కమిషన్‌కు విన్నవించామని అఖిల భారత గిరిజన సమాఖ్య అధ్యక్షుడు గడుతూరు రామ్ గోపాల్ తెలిపారు. గురువారం ఢిల్లీలో జాతీయ గిరిజన తెగల కమిషన్ ఛైర్మన్ నందకుమార్‌సాయి, వైస్ ఛైర్‌పర్సన్ అనసూయ ఉయికిలను కలిసి సమస్యను వివరించామన్నారు. అలాగే వారిని ఎస్టీల్లో చేర్చాలని, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ చేసిన తీర్మానాన్ని తిరస్కరించాలని వారిని కోరామన్నారు. .

స్వచ్ఛభారత్‌తోనే గ్రామాల అభివృద్ధి

పాడేరు రూరల్, జనవరి 4: స్వచ్ఛభారత్ కార్యక్రమాలతోనే గిరిజన గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఎన్‌ఎస్‌ఎస్ పీవో జి.గౌరీశంకరరావు అన్నారు. కరకపుట్టులో గురువారం స్వచ్ఛభారత్ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడుతూ, నిరక్షరాసులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దితే గ్రామాలు అబివృద్ధి చెందుతాయన్నారు. అలాగే పచ్చదనం, పరిశుభ్రతను పాటిస్తే ప్రజలు ఆరోగ్యవంతుగా ఉంటారన్నారు. అనంతరం వలంటీర్లు గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చిమొక్కలను తొలగించారు. వ్యాధులతో బాధపడుతున్న రోగులను గుర్తించి వైద్య సేవలు అందించారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి

టీడీపీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు బొర్రా నాగరాజు

వంట్లమామిడి (పాడేరు రూరల్), జనవరి 4: పేద ప్రజల సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదని టీడీపీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు బొర్రా నాగరాజు అన్నారు. మండలంలోని వంట్లమామిడి పంచాయతీ కేంద్రంలో గురువారం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సీఎం చంద్రబాబు పథకాలు అందిస్తున్నారని చెప్పారు. గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్లు, ఎన్టీఆర్ గృహాలను లబ్ధిదారులు సకాలంలో పూర్తి చేసుకోవాలన్నారు. మాజీ మంత్రి ఎం.మణికుమారి, జడ్పీటీసీ సభ్యురాలు పోలు పర్తి నూకరత్నం, జడ్పీ మాజీ ఛైర్‌పర్సన్ వి.కాంతమ్మ ప్రభుత్వ పథకాలను వివరించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలో పేర్లు నమోదు చేసుకున్న గర్భవతులకు సీమంతాలను నిర్వహించారు. కొత్త రేషన్ కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు, పింఛన్‌లు, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉబ్బేటి మధు మోహన్‌కుమార్, డీటీ త్రినాథరావునాయుడు, సీడీపీవో పి.లలితకుమారి, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈఈ సంతోష్, ఏఈవోలు ఎం.సూర్యనారాయణనాయుడు, ఎ.నూకశ్రీనివాస్, సర్పంచ్ పాంగి రాంబాబు, ఉప సర్పంచ్ ఎడ్ల అప్పారావు, మినుములూరు ఎంపీటీసీ సభ్యురాలు డి.కొండమ్మ, ఏఎంసీ డైరెక్టర్లు బొడ్డేటి వరలక్ష్మి, బి.లక్ష్మి, టీడీపీ నాయకులు డుంబేరు రమణబాబు, బూరెడ్డి నాగేశ్వరరావు, సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.





జన్మభూమి కార్యక్రమానికి హాజరైన వివిధ గ్రామాల మహిళలు.. మాట్లాడుతున్న నాగరాజు

అపిడమిక్ హెల్త్ అసిస్టెంట్ల నూతన కార్యవర్గం

పాడేరు, జనవరి 4: అపిడమిక్ హెల్త్ అసిస్టెంట్‌ల నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎస్.బాలయ్య, కార్యదర్శిగా పి.మహేశ్‌పాత్రుడు, సలహాదారుడుగా కె.లక్ష్మణరావు, మహిళా ప్రతినిధిగా సమాంజలి, కోశాధికారిగా జగన్నాథం, గౌరవ అధ్యక్షుడుగా సీహెచ్.నాగరాజు, ఉపాధ్యాక్షులుగా గంగాధర్, శంకర్, దేవీ, చిట్టిబాబు, సింహాచలం, లక్ష్మణ్, పుష్పావతి, కల్యాణి, రేవతి, సహాయ కార్యదర్శులుగా భూతిరాజు, పుష్ప, బాలయ్యదొర, క్రాంతి, రాంబాబు, ఉపేంద్ర, గౌరి, ఈశ్వరమ్మ, మరికొంత మందిని కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గిరిజన ప్రాంతాలో వైద్యారోగ్య సేవల మెరుగుకు, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నూతన కార్యవర్గం పేర్కొంది.

బోయలను ఎస్టీల్లో చేర్చితే గిరిజనులకు నష్టం

పాడేరు, జనవరి 4: బోయలను ఎస్టీ జాబితాలో చేర్చితే ఆదివాసీలు నష్టపోతారని ఆంధ్రప్రదేశ్ పౌరహక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు టి.శ్రీరామమూర్తి, సంయుక్త కార్యదర్శి జె.సూర్యనారాయణ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఇప్పటికే అనేక సమస్యలు, ఇబ్బందులతో సతమతం అవుతున్న గిరిజనులకు, బోయల్ని ఎస్టీల్లో చేర్చడంతో మరింత దారుణమన్నారు. గ్రామసభలను నిర్వహించి గిరిజనుల ఆమోదం మేరకు మాత్రమే ప్రభుత్వం ఎటువంటి చర్యలనైనా చేపట్టాలన్నారు. పాలకులు గిరిజన సంక్షేమాన్ని విస్తరిస్తూ, గిరిజనులకు అన్యాయం జరిగే చర్యలకు పూనుకోవడం దారుణమని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

దుప్పులవాడలో స్వచ్ఛభారత్

సీలేరు, జనవరి 4: ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు దుప్పులవాడ గ్రామంలో గురువారం స్వచ్ఛభారత్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పరిసరాలను పరిశుభ్రం చేశారు. అలాగే ప్రజలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి డి.శ్రీను పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ వ్యక్తిగత మరుగుదొడ్డి తప్పనిసరి

చింతపల్లి జనవరి 4: ప్రతీ కుటుంబం తప్పనిసరిగా వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ పి.నారాయణరావు స్పష్టం చేశారు. జన్మభూమి మా ఊరు కార్యక్రమం పురస్కరించుకుని కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు మార్కెట్ నుంచి సాయిబాబా దేవాలయం వరకూ గురువారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాత బస్టాండ్‌లో మానవహారం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, బహిరంగ ప్రదేశాల్లో మల, మూత్ర విసర్జన చేయడం వల్ల ఈగలు పెరిగిపోయి అంటువ్యాధులు వ్యాప్తిచెందుతాయన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకోవడం వల్ల ఈ సమస్యలను నియత్రించుకోవచ్చునని చెప్పారు. వీటి నిర్మాణాలకు ప్రభుత్వం రూ.15 వేల ఆర్థిక సహాయం అందిస్తోందని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు కేవీ.రత్నం, ఈశ్వరబాబునాయుడు, రాజానాయుడు, ఈశ్వరరావు, సంతోషిమాత, నాయుడు తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

మోదాపల్లి, జి.ముంచంగిపుట్టుల్లో జన్మభూమి బహిష్కరణ

పాడేరు రూరల్: జనవరి 4: మండలంలోని మోదాపల్లి, జి.ముంచంగిపుట్టు పంచాయతీల్లో ప్రజలు జన్మభూమిని బహిష్కరిస్తున్నట్టు అధికారులకు వినతిపత్రాలు సమర్పించారు. దీంతో సభను నిర్వహించకుండా అధికారులు వెనుదిరిగారు. మోదాపల్లి పంచాయతీలో ఎంపీడీవో బృందాన్ని సీపీఎం నాయకులు పాలికి లక్కు ఆధ్వర్యంలో అడ్డుకోవడంతో మాజీ మంత్రి మణికుమారి, టీడీపీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు బొర్రా నాగరాజు ఆందోళన కారులకు సర్ధిచెప్పే ప్రయత్నం చేశారు. అలాగే మోదాపల్లి గ్రామంలో సభను అడ్డుకున్నారు. పోడు పట్టాలను వెంటనే అందించాలని, కాంగడ్డ, కారుబంధ, పందిదుర్లు గ్రామాలకు రహదారి, తాగునీటి సౌకర్యం కల్పించాలని కోరారు. ఎస్ఐ ఎం.రామారావు సంఘటనా స్థలానికి వచ్చి ఆందోళనకారులను అక్కడ నుంచి లేవదీసే ప్రయత్నం చేశారు.

మాడుగుల
నియోజకవర్గం

మాడుగుల - దేవరాపల్లి - కె.కోటపాడు - చీడికాడ

49 మందికి వైద్యసేవలు



కోనాం(చీడికాడ), జనవరి 4: కోనాంలో సబ్‌సెంటర్ హెల్త్ అసిస్టెంట్ జగన్ ఆధ్వర్యంలో వైద్యశిబిరాన్ని గురువారం నిర్వహించారు. శిబిరంలో 49 మందికి వైద్య సేవలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌వో భరద్వాజ్, ఏఎన్ఎం సుగుణ పాల్గొన్నారు.

సంక్షిప్తం



గాయత్రిని సన్మానిస్తున్న దృశ్యం

ఉపాధ్యాయినికి సన్మానం

పొంగలిపాక (మాడుగుల రూరల్), జనవరి 4 : మండలంలోని పొంగలిపాక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయిని గాయత్రికి గురువారం ఘనంగా సన్మానించారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేసిన ఆమెకు కృతజ్ఞతలు తెలుపుతూ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాడుగుల నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు ఎ.రవి ప్రకాష్, కె.శైలజ తదితరులు ఆమెకు పూలమాలలు వేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నాయని సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యుడు ఉండూరు దేముడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

122 మందికి కంటి పరీక్షలు

వీరనారాయణం(మాడుగుల రూరల్), జనవరి4 : మండలంలోని వీరనారాయణం గ్రామంలో గురువారం శంకర్ ఫౌండేషన్ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో నేత్ర శిబిరాన్ని నిర్వహించారు. కంటి వైద్యులు సంపత్, హరిచందన తదితరులు 122 మందికి నేత్ర పరీక్షలు చేశారు. ఇందులో 38 మందికి శస్త్ర చికిత్స నిమిత్తం శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి తరలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తూరిబిల్లి సత్యనారాయణ, కార్యదర్శి సీహెచ్. నాయుడు, పెంటకోట అప్పారావు, ఆర్గనైజర్లు ధన్వంత్, వెంకట రమణ, తదితరులు పాల్గొన్నారు.



కోనాం గురుకులంలో ముగ్గులు వేస్తున్న బాలిక

విద్యార్థినులకు ముగ్గుల పోటీలు

కోనాం(చీడికాడ), జనవరి 4: ముత్యాల ముగ్గులతోనే తెలుగు వారి సాంస్కృతి సంప్రదాయాలు అద్దం పడుతుందని కోనాం బాలయోగి గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ జి.గ్రేస్ అన్నారు. మండలంలోని కోనాం గురుకులంలో గురువారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌వో భరద్వాజ్, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న గణితశాస్త్ర ప్రదర్శన

విజేతలకు బహుమతులు
ప్రదర్శనకు 20 పాఠశాలల విద్యార్థులు



బహుమతులు పొందిన విద్యార్థులు



ప్రదర్శన పాల్గొన్న విద్యార్థులు

ముకుందపురం (మాడుగుల రూరల్), జనవరి 4 : మండలంలోని ముకుందపురం సృజనవాణి స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో గురువారం నిర్వహించిన గణితశాస్త్ర ప్రదర్శన విద్యార్థులను ఆకట్టుకుంది. ఈ ప్రదర్శనకు చోడవరం, మాడుగుల, బుచ్చయ్యపేట, చీడికాడ మండలాల్లోని 20 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ప్రదర్శనలో గణిత శాస్త్రానికి సంబంధించి నమూనాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా క్విజ్ పోటీలు కూడా నిర్వహించారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. విజేతలుగా నిలిచిన వీరవిల్లి, చీడికాడ, విజయరామరాజుపేట, వడ్డాది, కె.జె.పురం, తురువోలు పాఠశాలల విద్యార్థులకు ఏయూ గణితశాస్త్ర హెచ్‌ఓడీ ప్రొఫెసర్ ఎస్.వి.ఈ.ఎస్.మూర్తి బహుమతులు ప్రదానం చేశారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా పట్టణప్రాంత విద్యార్థుల మాదిరిగా అన్నిరంగాల్లో రాణించాలనే ఉద్దేశంతో పలు పోటీలు, కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని సంస్థ కో-ఆర్డినేటర్లు గ్నానీ, రామారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్ ర్యాలీ



కోనాంలో ర్యాలీ చేస్తున్న గురుకుల బాలికలు

చీడికాడ/కె.కోటపాడు, జనవరి 4: గ్రామాలు పరిశుభ్రతలో అందరూ భాగస్వామ్యం కావాలని కోనాం బాలయోగి గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ జి.గ్రేస్ కోరారు. గురువారం కోనాం గ్రామంలో స్వచ్ఛభారత్‌పై అవగాహన కల్పిస్తూ బాలికలు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వీధుల్లోను, గృహాల వద్ద పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొని అందరూ మరుగుదొడ్లు నిర్మించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎం.లక్ష్మి ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కె.కోటపాడు మండలంలోని కింతాడ శివారు బత్తివానిపాలెంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా కోటపాడు అయ్యన్న డిగ్రీ, జూనియర్ కాలేజీ ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. బహిరంగ మలవిసర్జన వల్ల వచ్చే అనార్థాలను, మరుగుదొడ్ల వినియోగం వల్ల వచ్చే లాభాలను ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో బహిరంగ మలవిసర్జన నిషేధించాలని గ్రామస్థులను కోరారు. కోటపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో కూడా బహిరంగ మలవిసర్జనకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి లాలం వెంటకరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కొణతాల జన్మదిన వేడుకలు



చీడికాడ హైస్కూల్ విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేస్తున్న జడ్పీటీసీ

అప్పలరాజుపురం(చీడికాడ), జనవరి 4: మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ సభ్యురాలు పి.సత్యవతి మాట్లాడుతూ రామకృష్ణ పేదల పెన్నిధి అని అన్నారు. రాష్ట్రంలో మచ్చలేని నాయకుడు రామకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా అప్పలరాజుపురం వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. అలాగే చీడికాడ హైస్కూల్ విద్యార్థులకు స్వీట్లు, బిస్కెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మాజీ సభ్యుడు జి.సత్యనారాయణ రాజు, పి.వి.జి.కుమార్,తదితరులుపాల్గొన్నారు.

నేడు నాలుగు గ్రామాల్లో జన్మభూమి మా ఊరు


మాడుగుల రూరల్ : మండలంలోని అవురువాడ, కింతలి వల్లాపురం, జాలంపల్లి, ఎల్.పొన్నవోలు నాలుగు గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీఓ, తహసీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

అన్నిబస్సుల్లో వనితా కార్డుల అనుమతి : ఆర్టీసీ ఈడీ జయరావు



స్థానికులతో మాట్లాడుతున్న ఆర్టీసీ అధికారులు

దేవరాపల్లి, జనవరి 4 : గ్రామీణ ప్రాంతాల్లో ఆర్టీసీ బస్సు పాస్ జారీ కౌంటర్ ఏర్పాటు, అన్ని బస్సుల్లో వనిత కార్డుల అనుమతి ఇవ్వాలని ఆర్టీసీ అధికారులను ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.జయరావు ఆదేశించారు. గురువారం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ప్రయాణికులతో ఆయన మాట్లాడారు. ప్రయాణికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనకాపల్లి బస్సుకు తప్ప విశాఖపట్నం వెళ్లే ఇరవై బస్సులకు వనితా కార్డు ఉపయోగపడటం లేదని వెన్నా సన్యాసిగుప్తా ఈడీ దృష్టికి తీసుకు వెళ్లారు. బస్ పాస్‌ల కోసం 25 గాని, 60 కిలోమీటర్లు వెళ్లవలసి వస్తుందని, కాంప్లెక్స్‌లో మరుగుదొడ్లు లేవని ప్రయాణికులు కొల్లి రాంబాబు, పైడితల్లి, సింహాచలంనాయుడు, కల్యాణి, సుధ తదితరులు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. దీనికి స్పందించిన ఆయన బస్‌పాస్ జారీ కౌంటర్‌ను, అన్ని బస్సు సర్వీసులకు వనితా కార్డులు అనుమతించాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ఆయనతోపాటు సెంట్రల్ ట్రాఫిక్ మేనేజర్ కె.బ్రహ్మానందరెడ్డి, ఆర్ఎం, డీఎంలు పాల్గొన్నారు.



శిథిలావస్థలో సామాజిక భవనం

తురువోలు(చీడికాడ),జనవరి 4: మండలంలోని తురువోలు గ్రామంలో ముత్యాలమ్మ పెద్దినాయుడు సామాజిక భవనం శిథిలావస్థకు చేరుకుంది. శ్లాబు పెచ్చులూడి కిందకు పడుతున్నాయి. 20 ఏళ్ల గా గ్రామంలో ఏ శుభకార్యం జరిగినా ఇదే కమ్యూనిటీ హాల్‌ను గ్రామస్థులు వినియోగిస్తున్నారు. శిథిలావస్థకు చేరడంతో గురువారం ఇక్కడ జరగాల్సిన జన్మభూమి కార్యక్రమాన్ని భవనం సమీపాన టెంట్ వేసుకుని నిర్వహించారు. కమ్యూనిటీ హాలు పరిస్థితి చూసి అధికారులు వేదికను మార్చుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ లాలం ధనలక్ష్మి మాట్లాడుతూ గ్రామంలో అన్ని కార్యక్రమాలు నిర్వహణకు వేదికగా ఉన్న కమ్యూనిటీ హాలు ఎప్పుడు కూలిపోతుందో తెలియని పరిస్థితుల్లో ఉన్నామన్నారు. కొత్త భవనం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎంపీపీ కుచ్చు కళావతి, జిల్లా అధికారులను కోరారు. ఈ సందర్భంగా ఎంపీపీ కుచ్చు కళావతి మాట్లాడుతూ కమ్యూనిటీ హాలు నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

చోడవరం
నియోజకవర్గం

చోడవరం - బుచ్చెయ్యపేట - రావికమతం - రోలుగుంట

కోటవీధిలో నాలుగు బోర్లు ఏర్పాటు

చోడవరం టౌన్, జనవరి 4 : పట్టణంలోని కోట వీధిలో నాలుగు మంచినీటి బోర్లు ఏర్పాటు చేస్తు న్నారు. పంచాయతీ నిధుల కోటవీధి రోడ్డు నంబరు ఒకటిలో రెండు, రెండు, మూడవ నెంబరు రోడ్డులో మూడు బోర్లు వేస్తున్నారు.



సంక్షిప్తం



ఎమ్మెల్యే రాజుతో మాట్లాడుతున్న మంత్రి గంటా శ్రీనివాసరావు

ఎమ్మెల్యే రాజుకు మంత్రి గంటా పరామర్శ

చోడవరం, జనవరి 3 : స్థానిక ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజును మంత్రి గంటా శ్రీనివాసరావు గురువారం పరా మర్శించారు. ఎమ్మెల్యే రాజు తల్లి మృతి చెందడంతో మంత్రి ఆయన నివాసానికి వెళ్లి ఎమ్మె ల్యేతో కొద్దిసేపు మాట్లాడి, సంతాపం తెలిపారు.



వృద్ధులకు పండ్లు ఇస్తున్న ఎంపీటీసీ సభ్యురాలు కాంతమ్మ

ఘనంగా కొణతాల జన్మదిన వేడుకులు

కొవ్వూరు (రోలుగుంట), జనవరి 4 : కొవ్వూరులోని వృద్ధాశ్రమంలో మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగా యి. ఈ సందర్భంగా ఎంపీటీసీ సభ్యు రాలుకాంతమ్మ మాట్లాడుతూ మంత్రిగా ఉన్నప్పుడు ఆయన గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేశారని చెప్పారు. అనంతరం యర్రంశెట్టి రాజారావు ఆధ్వర్యంలో వృద్ధులకు పండ్లు, రొట్టెలు, దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో మాజీ వైస్ ఎంపీపీ యర్రంశెట్టి శ్రీనివాసరావు, వై. వెంకటలక్ష్మి, తదిత రులు పాల్గొన్నారు.

చంద్రన్న కానుకలు పంపిణీ

చోడవరం రూరల్, జనవరి4 : మండలంలోని గజపతినగరంలో జెడ్పీ టీసీ సభ్యుడు కసిశెట్టి మత్స్యరాజు లబ్ధి దారులకు గురువారం చంద్రన్న కాను కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మం డల శాఖ అధ్యక్షుడు బొడ్డేడ నాగ గంగాధర్, సర్పంచ్ కసిశెట్టి సత్య వతి, కసిశెట్టి రామునాయుడు తదిత రులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

సాయిసిరీమేక్స్	ఒక్క క్షణం
శ్రీసాయిలక్ష్మి	2 కంట్రీస్
సాయిలక్ష్మి(ఏసీ)	ఎంసీఏ
పూర్ణ	హలో

కుటుంబ వికాసమే లక్ష్యం

» జన్మభూమి సభల ఉద్దేశం అదే
» సీఈఓ జయప్రకాష్‌నారాయణ

చినఅప్పన్నపాలెం (బుచ్చెయ్యపేట), జనవరి 4 : కుటుంబ వికాసమే జన్మభూమి - మాఊరు కార్యక్రమం లక్ష్యమని చోడవరం నియోజకవర్గం కో-ఆర్డినేటర్, జిల్లా పరిషత్ సీఈఓ జయప్రకాష్‌నారాయణ అన్నారు. ఆ యన గురువారం చినప్పన్నపాలెంలో జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో మాట్లా డారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగా హన కల్పించడంతో పాటు అర్హులకు పథకాలు వర్తింపజేయడం ద్వారా సమాజ వికాసం పెంచడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని చెప్పా రు. అనంతరం గ్రామంలోని ఐఎస్ఎల్ నిర్మా ణాలను పరిశీలించారు. వచ్చే నెలాఖరులోగా నూరు శాతం పనులు పూర్తి కావాలని అధి కా రులను ఆదేశించారు. అలాగే కోమళ్లపూడి, పి. భీమవరం గ్రామాల్లోనూ జన్మభూమి సభలు జరిగాయి. ఈ కార్యక్రమాల్లో మండల కో ఆర్డి నేటర్ కేశవ్ పాండ, వైస్ ఎంపీపీ దాడి సూర్య నాగేశ్వరరావు, విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, తహసీల్దార్ శివ, ఏఈఈలు జగన్నాథరాజు, సుబ్బలక్ష్మి, శ్రీవాణి, ఏఓ శైలా జ, సర్పంచులు గేదెల వెంకయ్యమ్మ, పినపోలు రామునాయుడు, సకలా దుర్గవెంకటలక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు అద్రాపు సత్యనారాయణ, గొన్నాబత్తుల శ్రీనివాసరావు,పాల్గొన్నారు.



చినఅప్పన్నపాలెం సభలో మాట్లాడుతున్న జెడ్పీ సీఈఓ జయప్రకాష్‌నారాయణ

పండగలా సభలు

చోడవరం రూరల్, జనవరి 4 : మండ లంలోని ఖండిపల్లి, లక్ష్మీపురం, దామునాపల్లి, నర్సయ్యపేట గ్రామాల్లోనూ జన్మభూమి సభలు జరిగాయి. కార్యక్రమం మొత్తం పండ గలా సాగింది. విద్యార్థినులు ముగ్గులు వేసి, కోలాటాలతో వేదిక వరకూ అధికారులకు స్వాగతం పలికారు. కాగా ఖండిపల్లి సభలో సర్పంచ్ జెట్టి మాణిక్యం మాట్లాడుతూ గ్రామంలో రూ.4 కోట్లతో అభివృద్ధి పనులు చే పడితే కొందరు పని కట్టుకుని విమర్శిస్తున్నా రని ఆవేదన వ్యక్తం చేశారు. లక్ష్మీపురంలో సర్పంచ్ సిరిసోళ్ల ఆదిగణపతినాయుడు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ, అంగన్‌వాడీ భవనాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేసినా.. ఇప్పటికీ పనులు ప్రారంభించలేదని విమర్శిం చారు. పార్టీలతో సంబంధం లేకుండా పింఛన్లు, ఇళ్లు మంజూ రు చేయాలని కోరారు. దామునా పల్లిలో సర్పంచ్ పాతాళం శ్రీను, గ్రామస్తులు తాగునీటి సమస్య పరిష్కరించాలనికోరగా, నర్సయ్యపేటలో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేదని, పారిశుద్ధ్య పనులు చేపట్టకపోవడంతో పాటు తాగునీటి సమస్య ఉందని అధికారు లకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గూనూరు కొండతల్లి, మాజీ ఎంపీపీ గూనూరు పెదబాబు, వైస్ ఎంపీపీ భూతనాధు నానికు మార్, మండల ప్రత్యేకాధికారి పి.వెంకటేశ్వర రావు, ఎంపీడీఓ జీవీ చిట్టిరాజు, తహసీల్దార్ రవి, డిప్యూటీ తహసీల్దార్ రాజా, ఐసీడీఎస్ సీడీపీవో మంగతాయారు, తదితరులు పాల్గొన్నారు.



ఖండిపల్లిలో బాలికల కోలాటం



లక్ష్మీపురం సభలో మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వరరావు

మరుగుదొడ్ల నిర్మాణం తప్పనిసరి : ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ

రోలుగుంట, జనవరి 4 : గ్రామాల్లో ప్రతి కుటుంబం విధిగా మరుగుదొడ్డి నిర్మిం చుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కరుణ అన్నా రు. బుచ్చెంపేటలో జరిగిన జన్మభూమి సభలో ఆమె మాట్లాడారు. మరుగుదొడ్ల నిర్మాణంలో డబుల్ పిట్ పద్ధతి పాటించడం ద్వారా ప్రతి మరుగుదొడ్డికి రెండు గుంతలు తవ్వుతారని, వాటిలో ఒకటి నిండగానే వ్యర్థాలను పక్కనున్న గుంతలోకి మళ్లిస్తారని చెప్పారు. ఏడాదిన్నర తర్వాత గుంతలోని నీరంతా ఇంకిపోయి ఆర్గానిక్ మేన్యూర్‌గా మారి ఎరువుగా తయార వుతుందన్నారు లబ్ధిదారులు ఈ విధంగానే నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. అనంత రం గ్రామ సభలో శాఖల వారీగా నివేదికలు చదివి వినిపించారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అలాగే శరభవరంలో ప్రత్యేకాధి కారి ఆనందరావు ఆధ్వర్యంలో జన్మభూమి సభ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కె. శచీదేవి, సర్పంచులు చీపురుపల్లి వెంకునా యుడు, బోళెం దారావెంకటలక్ష్మి, ఇన్‌చార్జి తహ సీల్దార్ చయనులు, ఆర్ఐలు నాగేశ్వరరావు, గణపతి, వైద్యాధికారి బాపిరాజు, ఏఓ విజేత, ఏపీఎం లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



బుచ్చెంపేటలో ర్యాలీ చేస్తున్న అధికారులు

తాగడానికి నీరు లేదు.. మరుగుదొడ్లు వినియోగించేదెలా..?

టి. అర్జాపురం (రావికమతం), జనవరి 4 : తాగడానికే నీరు లేదని, ఈ పరిస్థితుల్లో మరుగుదొడ్ల వినియోగం ఎలా అని టి.అర్జాపు రం గ్రామస్తులు జెడ్పీ సీఈఓ జయప్రకాష్‌నా రాయణ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. గురు వారం టి.అర్జాపురంలో జన్మభూమి సభ జరి గింది. ఈ సందర్భంగా జెడ్పీ సీఈఓ మాట్లా డుతూ గ్రామస్తులంతా నూరు శాతం మరుగు దొడ్లు నిర్మించి స్వచ్ఛ గ్రామాభివృద్ధికి సహకరి చాలని కోరారు.దీనిపై గ్రామస్తులు స్పందిస్తూ.. 25 ఏళ్ల క్రితం నేలపై నిర్మించిన రక్షిత పథ కాలు శిథిలమై తాగేందుకు నీరు ఉండడం లేదని, ఈ నేపథ్యంలో మరుగుదొడ్లు నిర్మించి వినియోగానికి అవసరమైననీరు ఎక్కడి నుంచి తీసుకురావాలని ప్రశ్నించారు.ఇందుకు స్పందిం చిన ఆయన గ్రామంలో 803 మరుగుదొడ్లు నిర్మించాల్సి ఉండగా, 555 పూర్తి చేశారని, మిగిలిన వాటిని నెలాఖరినాటికి పూర్తిగా నిర్మిస్తే గ్రామానికి ఫిబ్రవరిలో 90 వేల లీటర్ల సామర్థ్యం గల రక్షిత పథకం మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సిద్ధయ్య, సర్పంచ్ ఇల్లపు అచ్చియ్యమ్మ, ఉప సర్పంచ్ సన్యాసినాయుడు, తదితరులు పాల్గొన్నారు. అలాగే మేడివాడ గ్రామంలోనూ జన్మభూమి సభ జరిగింది. ఈ సందర్భంగా ఎంపీటీసీ సభ్యురాలు గొర్లె దేవి ఉపాధి సిబ్బందిని నిలదీశారు. గ్రామంలో పె ద్ద చెరువుకు నీరు చేరే కొండగెడ్డల కాలువల తో పాటు చెరువు ద్వారా సాగు భూములకు నీరందే పంట కాలువల పూడిక తీయాలని మూడేళ్లుగా కోరుతున్నా.. పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కారు బోల్తా.. ఒకరికి గాయాలు

రావికమతం, జనవరి 4 : వేగంగా వస్తున్న కారు అదుపు తప్పి బోల్తా పడడంతో ఒకరికి గాయాల య్యాయి. కొత్తకోట పెట్రోల్ బంకు సమీపంలో గురువారం ఈ సంఘటన జరిగింది. రావికమతం మండలం తట్ట బంద‌కు చెందిన సుందరపు వెంకటర మణ, ఆయన కుమారుడు చంద్రశేఖర్ కారులో నర్సీపట్నం వెళ్లి తిరిగి వస్తు ండగా కొత్తకోట పెట్రోల్‌బంకు సమీ పంలో కారు ముందు చక్రం డిస్క్ స్టక్ అయ్యింది. దీంతో వెనుక చక్రం టైరు పేలిపోవడంతో అదుపు తప్పి పల్టీలు కొట్టింది. కారు నడుపుతున్న చంద్రశేఖ ర్‌కి గాయాలయ్యాయి. పోలీసులు కేసు నమోదు చేయాల్సి ఉంది.

దళిత సమస్యలపై ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు

రావికమతం, జనవరి 4 : మండలంలోని దళితులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ కారం శివాజీకి ఫిర్యాదు చేశామని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కె. గోవిందరావు తెలిపారు. జిల్లా పర్యటనకు వచ్చిన శివాజీకి ఆయన సర్క్యూట్ ఆఫీస్‌లో గురువారం కలిసి బాదనపాడు, బుడ్డిబంద, పి. గదబపాలెం గ్రామాల్లో దళితు లకు చెందిన భూ ఆక్రమణలపై లిఖిత పూర్వ కంగా తెలియజేశామని చెప్పారు. అలాగే కొత్త కోట అరుంధతికాలనీ, 6, 7 వార్డుల్లో దళితు లకు తాగునీటి సమస్య పరిష్కారంలో పంచా యతీ నిర్లక్ష్యంపై కూడా ఫిర్యాదు చేశామ న్నారు.



శివాజీకి వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకుడు గోవిందరావు



'సహజ వనరులను సంరక్షిద్దాం'

రోలుగుంట, జనవరి 4 : సహజ వనరు లను సంరక్షించుకుంటే భవిష్యత్‌లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తవని రోలుగుంట జూని యర్ కళాశాల ప్రిన్సిపల్ బానోతు సుజాత అన్నారు. గురువారం కళాశాల విద్యార్థులు పరిసరాల శుభ్రత, సహజ వనరుల పరి రక్షణపై అగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సహజ వన రులైన బొగ్గు, పెట్రోలు, తదితర వాటిని సంర క్షించుకోకపోతే భవిష్యత్తులో కష్టాలు తప్ప వన్నారు. అనంతరం గ్రామస్తులకు మరుగు దొడ్ల వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సహదేవుడు, గౌరి, ఎర్రిస్వామి, శ్రీనివాస్, పాల్గొన్నారు.

నర్సీపట్నం నియోజకవర్గం

చంద్రన్న బీమాతో పేదలకు చేయూత

గొలుగొండ: చంద్రన్న బీమాతో పేదలకు ఉపయోగమని సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు సుర్ల బాబ్జి అన్నారు. గురువారం నక్కా రాంబాబు (37) మృతి చెందడంతో ఆయన కుటుంబానికి రూ.5వేలు నగదు అందించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రఘురామ్, సీసీ పారుపల్లి జమీలు పాల్గొన్నారు.


బీమా నగదు అందిస్తున్న సుర్ల బాబ్జి

సంక్షిప్తం


ఏఎల్‌పురంలో చిన్నారులకు అన్నప్రాసన చేస్తున్న దృశ్యం

అంగన్‌వాడీ కేంద్రాల్లో సీమంతాలు

కృష్ణాదేవిపేట, జనవరి 4: అంగన్‌వాడీ కేంద్రాల్లో మహిళలకు సీమంతాలు చేయడం అభినందనీయమని ఏఎల్‌పురం సర్పంచ్ లగుడు పద్మ అన్నారు. గురువారం అంగన్‌వాడీ కేంద్రంలో సీమంతాలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ సభ్యులు గొంప రమణమ్మ, లగుడు సీతామహాలక్ష్మి మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో సీమాంతాలు, అన్నప్రసరణ కార్యక్రమాలు నిర్వహించటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు మంగ, విజయకుమారి, ధనలక్ష్మి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత


విద్యార్థులతో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న డీఈవో లింగేశ్వరరెడ్డి

నర్సీపట్నం రూరల్, జనవరి 4: స్వచ్ఛంధ్రప్రదేశ్ నిర్మాణంలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యులు కావాలంటూ జడ్పీ హైస్కూల్ (మెయిన్) విద్యార్థులు గురువారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో డీఈవో బి.లింగేశ్వరరెడ్డి, ఎస్ఎస్ఏ పీవో శివరామ్‌ప్రసాద్, ఎంఈవో సాయిశైలజ పాల్గొన్నారు. పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సాల్మన్‌రాజు, పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.గోపీనాథ్, మండల అధ్యక్షుడు ఎ.వరహాలనాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేటి జన్మభూమి సభలు రద్దు

మాకవరపాలెం, జనవరి 4: నర్సీపట్నం మండలం ధర్మసాగరంలో ముఖ్యమంత్రి చంద్రబాబు గ్రామసభ జరుగుతుండడంతో శుక్రవారం మండలంలో మూడు గ్రామాల్లో జరిగే జన్మభూమి సభలు రద్దు చేసినట్టు ఎంపీడీవో ఉదయశ్రీ తెలిపారు. లచ్చన్నపాలెం, గిడుతూరు, రామన్నపాలెంలో జరిగే సభలను రద్దు చేస్తున్నట్టు తెలిపారు. ఈ గ్రామాల్లో మరొక రోజు సభలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.


గొలుగొండ: చిన్నారికి పౌష్టికాహారం తినిపిస్తున్న మంత్రి అయ్యన్న


గర్భిణులకు సీమంతాలు నిర్వహిస్తున్న చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్‌లు

నియోజకవర్గంలో 90 శాతం సీసీ, తారు రోడ్లు

మంత్రి అయ్యన్నపాత్రుడు

గొలుగొండ, జనవరి 4: నర్సీపట్నం నియోజకవర్గంలో 90 శాతం రోడ్లు సిమెంట్, తారురోడ్లుగా అభివృద్ధి చేసినట్టు రాష్ట్ర ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. గురువారం మండలంలోని కె.ఎల్లవరం, సాలికమల్లవరంల్లో నిర్వహించిన జన్మభూమి-మావూరు కార్యక్రమంలో మాట్లాడారు. కె.ఎల్లవరం పంచాయతీని మూడున్నరేళ్లలో రూ.4.12 కోట్లతో అభివృద్ధి చేశామన్నారు. తాబేలుపణుకు ప్రాంతంలో రూ.13.5కోట్లతో రిజర్వాయర్ నిర్మాణం చేపడుతున్నామన్నారు. రిజర్వాయర్ నిర్మాణం 2019లోగా పూర్తి చేసి సాగు నీరు అందిస్తామన్నారు. వైద్యశిబిరం, ఉద్యానవనం, వ్యవసాయశాఖ, అంగన్‌వాడీ కేంద్రాలు ఏర్పాటుచేసిన స్టాల్స్‌ను మంత్రి అయ్యన్నపాత్రుడు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం ఏఎంసీ చైర్మన్ అడిగర్ల అప్పలనాయుడు, ఎంపీపీ సుర్ల లక్ష్మీనారాయణ, ఇరిగేషన్ డీఈఈ చిన్నంనాయుడు, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ రామస్వామి, ఈఈ పంచాయతీ రాజ్ సంపత్ కుమార్, మండల ప్రత్యేకాధికారి ఆర్. శ్రీనివాసరావు, ఎంపీడీవో ఎంవీ సువర్ణరాజు, ఎంఈవో నాగేంద్ర, కె.ఎల్లవరం సర్పంచ్ జల్లు కొండమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు శెట్టి వరహాలమ్మ, నాయకులు చిటికెల సాంబమూర్తి, కొల్లు రాంబాబు, బెల్లపు కొండలరావు పాల్గొన్నారు.

నర్సీపట్నం టౌన్‌లో..

ప్రజా సమస్యలు పరిష్కరించి, ప్రజలకు జవాబుదారీ పాలనను అందించేందుకే జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ చింతకాయల అనిత అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని రామారావుపేట, పెదబొడ్డేపల్లి ఎస్సీకాలనీ, థెరిస్సాకాలనీ, తదితర ప్రాంతాల్లో జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా రామారావుపేటలో జరిగిన సభలో అనిత మాట్లాడుతూ నాలుగో విడత జన్మభూమిలో పింఛన్లు, రేషన్‌కార్డులు, ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఐదో విడత జన్మభూమిలో సంక్షేమ పథకాలు అందించామన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బహిరంగ మల,మూత్ర విసర్జన చేయరాదన్నారు. అనంతరం గర్భిణులకు సామూహిక సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ సన్యాసిపాత్రుడు, కమిషనర్ సురేంద్ర, డీఈఈ కామేశ్వరరావు, ఏఈఈ శ్రీహరి, టీడీపీ జిల్లా కార్యదర్శి రుత్తల చినరమణ, కౌన్సిలర్లు బోడపాటి సుబ్బలక్ష్మి, రేవు నళినికుమారి, చెరుకూరి సత్యనారాయణ, రుత్తల కృష్ణ, రావాడ నాయుడు, పైల గోవిందరావు, బంగార్రాజు, రాంబాబు, స్వామినాయుడుపాల్గొన్నారు.


మాకవరపాలెం: చందన్న బీమా సొమ్మును అందజేస్తున్న దృశ్యం

కృష్ణాదేవిపేటలో..

జన్మభూమి ద్వారా ప్రజాసమస్యలు పూర్తిస్థాయిలో తీరుస్తామని ఈవోపీఆర్‌డీ వై. త్రిమూర్తులు అన్నారు. గురువారం చోద్యంలో జరిగిన జన్మభూమి సభలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చోద్యం సర్పంచ్ కొప్పోజు లక్ష్మి మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న ఎన్‌టీఆర్ గృహాలు, రేషన్ కార్డులు, చంద్రన్న బీమా, చంద్రకానుకలను ప్రజలు సద్వినియోగపర్చుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై 62 వినతులను అధికారులకు స్థానికులు అందజేశారు. హైస్కూల్ విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు ఎన్.అప్పలనాయుడు, ఉపసర్పంచ్ ఎ. ప్రభాకర్, టీడీపీ నాయకులు దేవాడ శేషు, అప్పలనాయుడు, ధర్మరాజు, ఈవోపీఆర్‌డీ త్రిమూర్తులు, హైస్కూల్ హెచ్ఎం జి.రత్నాజీ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సత్యవతి పాల్గొన్నారు.

మాకవరపాలెంలో..

ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని టీడీపీ మండల అధ్యక్షుడు రుత్తల శేషుకుమార్ అన్నారు. గురువారం భీమబోయినపాలెం, జంగాలపల్లి, కొండలఅగ్రహారం గ్రామాల్లోని జన్మభూమి-మాఊరు సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొండలఅగ్రహారం సభలో రుత్తల శేషుకుమార్ మాట్లాడుతూ జన్మభూమి సభల ద్వారా అర్హులకు సంక్షేమ పథకాలు పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. గ్రామంలో పింఛన్లపై స్పష్టమైన హామీ ఇవ్వాలని సర్పంచ్ అచ్చియ్యమ్మ కోరగా మధ్యాహ్నం భోజనం చేసిన తర్వాత చెబుతామన్న అధికారులు తర్వాత కానరాలేదు. జంగాలపల్లి, భీబీపాలెంలోని సభలు ప్రశాంతంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రుత్తల చిన్నయ్యమ్మ, ఎంపీడీవో ఉదయశ్రీ, తహసీల్దార్ తారకేశ్వరి, తామరం పీఏసీఎస్ అధ్యక్షుడు అల్లు రామునాయుడు, వైఎస్ ఎంపీపీ వెంకటరమణ, డీటీ ప్రసాదరావు, ఈవోపీఆర్‌డీ సత్యనారాయణ, భీబీపాలెం, జంగాలపల్లి సర్పంచ్‌లు తలుపులయ్య, పద్మ పాల్గొన్నారు.

నాతవరంలో..

అర్హులకు సంక్షేమ పథకాలు అందించడానికి ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తుందని జిల్లా పంచాయతీ అధికారిణి వి.కృష్ణకుమారి అన్నారు. గురువారం ఆమె గన్నవరం, వైబీఅగ్రహారంలో ఉపాధిహామీ కూలి అందలేదని గ్రామస్థులు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యను ఆశాఖ అధికారులు దృష్టికి తీసుకెళ్లనున్నట్టు తెలిపారు. అనంతరం రేషన్‌కార్డులు, చంద్రన్న బీమా చెక్కులను ఆమె అందజేశారు. ఎంబీపట్నంలో హైస్కూల్ బాలికలు ప్రదర్శించిన జానపద నృత్యాలు, దేశభక్తి గీతాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు సత్యనారాయణ, ఎంపీపీ సన్యాసిదేముడు, సరపంచ్ సింగంపల్లి జగదాంబ, ఎంపీడీవో యాదగిరేశ్వరరావు పాల్గొన్నారు.


కృష్ణాదేవిపేట: చోద్యంలో నృత్యప్రదర్శన చేస్తున్న విద్యార్థులు


నాతవరం: సభలో మాట్లాడుతున్న డీపీవో కృష్ణకుమారి

సంక్షిప్తం


శివపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులు

మరుగుదొడ్లపై విద్యార్థినుల ర్యాలీ

నర్సీపట్నం టౌన్, జనవరి 4: ఆరుబయట మల, మూత్ర విసర్జన నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని పట్టణంలోని శివపురం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులు గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎం.కామేశ్వరరావు మాట్లాడుతూ, ప్రతిఒక్కరూ మరుగుదొడ్లను నిర్మించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

గ్రామాల్లో మేలుకొలుపు


కృష్ణాదేవిపేటలో మేలుకొలుపు కార్యక్రమంలో కీర్తనలు పాడుతున్న యువత

కృష్ణాదేవిపేట, జనవరి 4: సంక్రాంతికి నెల రోజులు ముందు నుంచి భోగి వరకు గ్రామాల్లో మేలుకొలుపు బృందాలు పర్యటిస్తున్నాయి. తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి ఉదయం ఆరు గంటల వరకు పలు రకాలు భక్తికీర్తనలు పాడుతూ రామాలయానికి చందాలు వసూలు చేస్తారు. ఏఎల్‌పురం, నాగాపురం, పాతకృష్ణాదేవిపేట, జోగంపేట, తదితర గ్రామాల్లో మేలుకొలుపును కొనసాగిస్తున్నారు. ఇందులో సీతారాముల చిత్రపటాన్ని కావిడి బుట్టలో పెట్టుకొని భక్తి సంకీర్తలను పురవీధుల్లో పాడుతూ ఇంటింటి వెళ్లి వారికి తోచిన విధంగా దేముడుకు దక్షిణ రూపంలో చందాలు వసూలు చేస్తున్నారు. ఈ నగదును రామాలయం అభివృద్ధి, పండగల్లో పలు సాంస్కృతిక కార్యక్రమాలకు ఉపయోగిస్తారు.

మహిళల ఆత్మగౌరవంపై ర్యాలీ

నర్సీపట్నం టౌన్, జనవరి 4: మహిళల ఆత్మగౌరవాన్ని బతికించడానికి ప్రతి ఒక్కరూ ముందడుగు వేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ సీహెచ్ అనిత, కమిషనర్ జె.సురేంద్ర అన్నారు. గురువారం బలిఘట్టం మున్సిపల్ కార్యాలయం వద్ద చెంబు శవయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె ప్రతిఒక్కరూ బహిరంగ మల, మూత్ర విసర్జన నిర్మూలనకు కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీఎస్ జానకి, ఆర్‌వో నీలిమ, కౌన్సిలర్లు రుత్తలకృష్ణ, చెరుకూరి సత్యనారాయణ పాల్గొన్నారు.

పాయకరావుపేట నియోజకవర్గం

నక్కపల్లి : ఇటీవల కొరుప్రోలులో నిర్వహించిన జోనల్ క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జడ్పీహెచ్ స్కూల్ హెచ్ఎం పద్మావతి, ఉపాధ్యాయులు అభినందించారు. సెంట్రల్ జోన్ పోటీలకు వీరు హాజరు కానున్నారన్నారు.

ప్రతిభ సాధించిన విద్యార్థులకు అభినందనలు



సంక్షిప్తం



ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

పరిశుభ్రతపై ర్యాలీ

పాయకరావుపేట, జనవరి 4 : ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని కోరుతూ గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఇంటింటికి తిరిగి పరిశుభ్రత పాటించడంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.శైలజ, అధ్యాపకులు కె.శ్రీహరి, భీమసేన, రాజశేఖర్ పాల్గొన్నారు. మంగవరం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు కూడా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మలత, హరికృష్ణ, వీఆర్వో అప్పారావు పాల్గొన్నారు.

కోటవురట్లలో...



మానవహారం నిర్వహిస్తున్న బాలికలు

కోటవురట్ల : వ్యక్తిగత మరుగుదొడ్లు వినియోగించాలని స్థానిక కస్తూర్బా విద్యాలయ విద్యార్థినులు ర్యాలీ నిర్వహించారు. కోటవురట్ల జంక్షన్‌లో మానవహారం చేపట్టారు. బహిరంగ మల విసర్జను నిషేధించాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని విద్యార్థినులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాలయం ప్రత్యేకాధికారి తులసీ, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

నేడు జన్మభూమి సభలు

నక్కపల్లి, జనవరి4 : నక్కపల్లి మండలంలోని బుచ్చిరాజుపేట, న్యాయంపూడి, దోసలపాడు, చందనాడ, పెదదొడ్డిగల్లు, ముకుందరాజుపేట గ్రామాల్లో శుక్రవారం జన్మభూమి- మా ఊరు గ్రామసభలు జరుగుతాయి. ఎంపీడీవో పిడుగు ఉమామహేశ్వరరావు, తహసీల్దార్ రాణీఅమ్మాజీ, ఈవోఆర్‌డీ పీఎస్ కుమార్ బృందాల ఆధ్వర్యంలో గ్రామసభలు జరుగుతాయి.

ఎస్.రాయవం : మండలంలోని గెడ్డపాలెం, భీమవరం, వమ్మవరం గ్రామాల్లో జన్మభూమి సదస్సులు జరుగుతాయని ఎంపీడీవో డీడీ స్వరూపారాణి చెప్పారు.

పాయకరావుపేట : పాయకరావుపేట మండలంలో నాలుగు పంచాయతీల్లో జన్మభూమి గ్రామసభలు నిర్వహించనున్నారు. ఎంపీడీఓ ఎ.ఎ.సాంబశివరావు ఆధ్వర్యంలో పెంటకోట, గోపాలపట్నం గ్రామసభలు జరుగుతాయన్నారు. తహసీల్దారు పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో పాల్తేరు, పాయకరావుపేటలో నిర్వహించనున్నారు.

ప్రజల వద్దకే అధికారులు

» జన్మభూమి సభలో పాయకరావుపేటఎమ్మెల్యే వంగలపూడి అనిత

కోటవురట్ల, జనవరి 4 : సమస్యలు తెలుసుకోవడానికి ప్రజల వద్దకు అధికారులు వచ్చేందుకు జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పాయకరావుపేట ఎమ్మెల్యే వంగలపూడి అనిత అన్నారు. గురువారం కోటవురట్ల మండలంలో పీకేపల్లి, ఆక్సాహెబ్‌పేట, లింగాపురం, తంగేడు గ్రామాల్లో జన్మభూమి గ్రామసభలు జరిగాయి. లింగాపురం గ్రామసభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే అనిత మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తింపు చేస్తున్నామన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న చంద్రబాబునాయుడుకు ప్రజలు అండగా ఉండాలని కోరారు. గ్రామసభలో ఎంపీపీ అయ్యపురెడ్డి వరహాలమ్మ, మండల ప్రత్యేకాధికారి శ్రీధర్, తహసీల్దార్ శ్రీనివాసరావు, టీడీపీ మండలాధ్యక్షుడు లాలం కాశీనాయుడు, ఎంపీడీఓ కల్యాణి పాల్గొన్నారు.

సకాలంలో అందని వైద్యసేవలు

నక్కపల్లి, జనవరి 4 : మండలంలోని



రుణమాఫీ పత్రం అందజేస్తున్న దృశ్యం

కాగిత, అమాలపురం గ్రామాల్లో ఎంపీడీవో పిడుగు ఉమామహేశ్వరరావు, గొడిచెర్ల, జి.జగన్నాథపురం గ్రామాల్లో తహసీల్దార్ రాణీఅమ్మాజీ, డీఎల్‌పురం,గుల్లిపాడు గ్రామాల్లో ఈవోపీఆర్‌డీ పీఎస్ కుమార్ ఆధ్వర్యంలో జన్మభూమి గ్రామసభలు జరిగాయి. గొడిచెర్ల గ్రామంలో సర్పంచ్ నల్లల లక్ష్మీకుమారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో ఆస్పత్రిలో రెగ్యులర్ వైద్యసిబ్బంది లేక రోగులకు సకాలంలో వైద్యసేవలు అందడం లేదని గ్రామస్థులు అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ



లింగాపురం సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిత

వైబోయిన రమణ మాట్లాడుతూ జన్మభూమి సభల ఉద్దేశాన్ని వివరించారు. డీఎల్‌పురం గ్రామంలో నిర్వహించిన సభలో సర్పంచ్ గింజాల లక్ష్మణరావు, ఎంపీటీసీ సభ్యుడు లొడగల చంద్రరావు, జడ్పీ హైస్కూల్ హెచ్ఎం వేమగిరి నూకరాజు పాల్గొన్నారు. అమలాపురం గ్రామంలో సర్పంచ్ సూరకాసుల రామలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామసభల్లో కొత్తగా మంజూరైన రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. రైతులకు రుణమాఫీ ఉపశమన పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు కొప్పిశెట్టి కొండబాబు, ఎంపీపీ లావణ్య, మండల పరిషత్ చీఫ్ అడ్వయిజర్ కళ్లేపల్లి బాబ్జీరాజు, టీడీపీ మండలశాఖ అధ్యక్ష,కార్యదర్శులు కురందాసు నూకరాజు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

టీడీపీ, వైసీపీ వర్గీయుల మధ్య వాగ్వాదం

పాయకరావుపేట : మండలంలో పీఎల్.పురంలో జరిగిన జన్మభూమి గ్రామసభలో టీడీపీ, వైసీపీ వర్గీయుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. పీఎల్ పురం, నామవరం గ్రామాల్లో సర్పంచ్ మాకిరెడ్డి రాజునాయుడు అధ్యక్షతన జరిగిన గ్రామసభలో ప్రత్యేకాధికారి పుష్పమణి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే జన్మభూమి లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాకిరెడ్డి రాజునాయుడు, ఉప సర్పంచ్ పడాల సోమన్నదొర, రామకృష్ణ తదితరులు మాట్లాడుతూ గత ఏడాది జన్మభూమి కార్యక్రమంలో తెలియజేసిన సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కానప్పుడు ఈ సభలు ఎందుకు ప్రశ్నించారు. గ్రామంలో మూడేళ్ళుగా తాగునీటి సమస్య ఉంటే ఇప్పటి వరకు పరిష్కారం కాలేదన్నారు. గ్రామంలో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకుని మూడేళ్ళు కావస్తున్నా బిల్లులు చెల్లించలేదన్నారు. పోలవరం ఎడమ కాలువ తవ్విన మట్టిని అక్రమార్కులు రోజూ తరలించుకుపోతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. దీనిపై స్పందించిన తహసీల్దారు పాండురంగారెడ్డి మాట్లాడుతూ పోలవరం మట్టి తరలిపోకుండా ట్రెంచ్‌లు ఏర్పాటు చేస్తామన్నారు. గ్రామంలో అర్హులకు పింఛన్లు మంజూరు కావడం లేదన్న విషయంపై స్థానిక టీడీపీ, వైసీపీ వర్గీయుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. దీంతో ఎస్ఐ బాబూరావు జోక్యం చేసుకుని శాంతింపజేశారు. మధ్యాహ్నం నామవరంలో సర్పంచ్ పల్లా బాబూరావు అధ్యక్షనత జన్మభూమి సభ జరిగింది. సమావేశం ముగిస్తుండగా ప్రజల సమస్యలు తెలుసుకోండా అధికారులు వెళ్ళిపోతున్నారంటూ ఎంపీటీసీ సభ్యుడు రామాల శ్రీనివాసరావు పలువురు వైసీపీ నాయకులు ఆరోపించారు. ఈ విషయమై



వాగ్వాదం జరుగుతున్న దృశ్యం

ఎస్ఐ బాబూరావుతో వాదనకు దిగారు. తహసీల్దారు పాండురంగారెడ్డి జోక్యం చేసుకుని సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో వివాదం సర్దుమణిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి జి.వెంకటస్వామి, ఈఓ పీఆర్డీ పి.వెంకట నారాయణ, ఎంఈఓ కేవిన్.గాంధీ పాల్గొన్నారు. ఎంపీడీఓ ఎ.ఎ.సాంబశివరావు ఆధ్వర్యంలో పాల్మన్‌పేట, ఈదటం గ్రామాల్లో సర్పంచ్‌లు దోనె నాగార్జున, కిల్లాడ రాంబాబు అధ్యక్షతన గ్రామసభలు జరిగాయి.

ప్రజా సమస్యల పరిష్కారానికే...



రుణమాఫీ పత్రం అందజేస్తున్న ఎంపీపీ

ఎస్.రాయవరం : ప్రజల సమస్యలను పరిష్కరించాలన్న ఉద్దేశంతోనే సీఎం చంద్రబాబునాయుడు జన్మభూమి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని ఎంపీపీ ఏజర్ల వినోద్‌రాజు అన్నారు. మండలంలోని కొరుప్రోలు, గుర్రాజుపేట, పెద ఉప్పలం గ్రామాల్లో ఎంపీడీవో డీడీ స్వరూపారాణి ఆధ్వర్యంలో జన్మభూమి సభలు జరిగాయి. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు బొట్టాలక్ష్మి, సర్పంచ్‌లు పీ వరలక్ష్మి,కురందాసు శ్రీనివాస్, వీర్ల రవిశంకర్, టీడీపీ మండలశాఖ అధ్యక్షుడు నల్లపురాజు వెంకట్రాజు, పలువురు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

నాణ్యతలేని భోజనం పెడుతున్నారు...

» ఎమ్మెల్యేకు విద్యార్థినుల ఫిర్యాదు

కోటవురట్ల, జనవరి 4 : స్థానిక జిల్లాపరిషత్ బాలికోన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకంలో పురుగులు, రాళ్లు ఉంటున్నాయని ఆ పాఠశాల విద్యార్థినులు ఎమ్మెల్యే వంగలపూడి అనితకు ఫిర్యాదు చేశారు. గురువారం లింగాపురం గ్రామసభకు వచ్చిన ఆమెకు విద్యార్థినులు కలిశారు. సాంబారు నీళ్లలాగా, నాణ్యత లేని భోజనం పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో



ఎమ్మెల్యేకు సమస్య చెబుతున్న బాలికలు

వెంటనే స్పందించిన ఎమ్మెల్యే వంగలపూడి అనిత జిల్లా విద్యాశాఖాధికారికి ఫోన్‌లో సమాచారం ఇచ్చి విచారణ చేయాలని సూచించారు.

నేడు మంత్రి అయ్యన్నపాత్రుడు రాక : ఎంపీడీఓ

కోటవురట్ల, జనవరి 4 : మండలంలోని పందూరు గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం జరుగు జన్మభూమి గ్రామసభలో రోడ్లు భవనాల శాఖ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ముఖ్యఅతిథిగా పాల్గొంటారని స్థానిక ఎంపీడీవో బి.కల్యాణి తెలిపారు. మంత్రితోపాటు పాయకరావుపేట ఎమ్మెల్యే వంగలపూడి అనిత కూడా హాజరవుతారని చెప్పారు. అధికారులందరూ సమగ్ర సమాచారంతో హాజరు కావాలని కోరారు.

22,23 తేదీల్లో ఉచిత వైద్య శిబిరాలు

మాలమహానాడు ఏపీ స్టేట్ సెక్రటరీ జనరల్ బోడపాటి శివదత్

పాయకరావుపేట, జనవరి 4 : పాయకరావుపేట, తుని పట్టణాల్లో పేద, మధ్య తరగతి వర్గాల కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్న వాయిస్ ఫర్ ది రైట్ కామన్‌మెన్ గ్రూప్ సంస్థ ఈ నెల 22, 23 తేదీల్లో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తోందని సంస్థ ప్రతినిధి, మాలమహానాడు ఏపీ స్టేట్ సెక్రటరీ జనరల్ బోడపాటి శివదత్ తెలిపారు. గురువారం పాయకరావుపేటలో పోస్టర్‌ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, మధ్య తరగతి వర్గాలకు ఆర్థిక స్తోమత లేని కారణంగా ఆరోగ్య సమస్యలు తలెత్తినపుడు మెరుగైన వైద్య సేవలను పొందలేకపోతున్నారన్నారు. వీరి కోసం తమ సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 22, 23 తేదీల్లో వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. శిబిరంలో హైదరాబాద్, విశాఖకు చెందిన పలువురు వైద్య నిపుణులు పాల్గొని అన్నిరకాలు వైద్య పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేస్తామన్నారు. తుని వీరవరపుపేటలోని పెంటకోట రోడ్డులో ఈ నెల 22, 23 తేదీల్లో రెండ్రోజులపాటు నిర్వహించే ఉచిత వైద్య శిబిరంలో చికిత్స పొందేందుకు ముందుగా అన్ని వివరాలతో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. శుక్రవారం నుంచి ఈ నెల 19వ తేదీ వరకు ఉచితంగా రిజిస్ట్రేషన్ చేస్తామన్నారు. పూర్తి వివరాలకు 98494 68432, 70136 03417, 99595 51922 సెల్ ఫోన్ నంబర్లను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బోడపాటి కాంతం, దిబ్బ శ్రీను, బర్రే నాగసత్యనారాయణ, బర్రే మధు, ఎం.శ్రీను, జి.దుర్గశ్రీను పాల్గొన్నారు.

ఎలమంచిలి నియోజకవర్గం

ఎలమంచిలి - అచ్యుతాపురం - మునగపాక - రాంబిల్లి

పట్టణంలో స్వచ్ఛతా ర్యాలీ

ఎలమంచిలి, జనవరి 4 : పట్టణంలోని వంద లాది మంది విద్యార్థులు గురువారం స్వచ్ఛతా ర్యాలీ చేపట్టారు. గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళా శాల ప్రిన్సిపాల్ మాల్యాద్రి ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ అధికారులు రాజశేఖర్, ఆడారి పూర్ణ జగన్నాథరావు పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.



ర్యాలీలో పాల్గొన్న విద్యార్థినులు

సంక్షిప్త వార్తలు



వినతిపత్రం ఇస్తున్న నేతలు

సెజ్‌లో కాలుష్యంపై మంత్రికి ఫిర్యాదు

అచ్యుతాపురం, జనవరి 4 : సెజ్ లోని కర్మాగారాల వల్ల విపరీతమైన కాలుష్యం ఏర్పడుతుందని ఢిల్లీలోని పర్యావరణ మంత్రి హర్షవర్ధన్ రెడ్డికి ఫిర్యాదు చేసినట్టు వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ తెలి పారు. కర్మాగారాలు మురుగు నీటి శుద్ధి ప్లాంట్ ఏర్పాటు చేయకపోవడంతో తాగునీరు కలుషితమవుతోందన్నారు. అలాగే వ్యర్థాలు సముద్రంలో కలవడం వల్ల మత్స్య సంపద నశించి మత్స్యకా రులు జీవనోపాధి కోల్పోతున్నారని పేర్కొన్నారు. దీనిపై చర్యలు తీసుకోవా లని కోరారు. ఆయనతో పాటు ఎంపీ విజయసాయి రెడ్డి, గుడివాడ అమర్ నాథ్, తదితరులు ఉన్నారు.

సీపీఎం జీపు జాత

అచ్యుతాపురం,జనవరి 4 : అచ్యు తాపురంలో ఈనెల 6వ తేదీ నుంచి జరిగే సీపీఎం మహాసభలను విజయ వంతం చేయాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు గురువారం నుంచి జీపు జాత ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యుడు జి. కోటేశ్వరరావు మాట్లాడుతూ ఈనెల 6 నుంచి 8వ తేదీ వరకు అచ్యుతాపు రంలో మహాసభలు జరుగుతాయని తెలిపారు. సభల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై చర్చిస్తామని చెప్పారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రొంగలి రాము, కర్రి అప్పారావు, వెంకన్న, కె. సోమునా యుడు తదితరులు పాల్గొన్నారు.



అచ్యుతాపురం రూరల్, జనవరి 4 : మండలంలోని చీమలాపల్లి ప్రాథమికో న్నత పాఠశాల విద్యార్థులు గురువా రం వివిధ రంగులతో ఆంధ్రప్రదేశ్ మ్యాప్ రూపొందించారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా గ్రామానికి వస్తున్న అధికారులకు, ప్రజాప్రతినిధు లకు స్వాగతం పలుకుతూ ఈ మ్యాప్ గీసారు. ఇది సుమారు 15 అడుగుల వెడల్పు, 15 అడుగుల పొడుగుతో ఉంది



అచ్యుతాపురంలోని ఆవసోమవరంలో గర్భిణీలకు కానుకలు అందజేస్తున్న ఎమ్మెల్యే రమేష్‌బాబు



అచ్యుతాపురంలోని చీమలాపల్లిలో మాట్లాడుతున్న మండల ప్రత్యేక అధికారి మిల్టన్



ఎలమంచిలిలో బాధిత కుటుంబానికి చంద్రన్న బీమా నగదు అందజేస్తున్న ఎమ్మెల్యే పంచకర్ల

కుటుంబ వికాసమే జన్మభూమి లక్ష్యం

ఎమ్మెల్యే రమేష్‌బాబు

ఎలమంచిలి జనవరి 4 : కుటుంబ వికా సమే జన్మభూమి - మాఊరు కార్యక్రమం లక్ష్య మని ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు అన్నారు. గురువారం ఆయన మున్సిపాలిటీలోని అగ్నిమాపకకాలనీ, యర్రవరం వార్డుల్లో జరిగిన జన్మభూమి సభల్లో మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడంతో పాటు అర్హులకు పథకాలు వర్తింపజేయడం ద్వారా సమాజ వికాసం పెంచడమే కార్యక్రమం ఉద్దేశమని చెప్పారు. పట్టణవాసుల తాగునీటి సమస్య పరిష్కారా నికి రూ. 80 కోట్లతో నిర్మించతలపెట్టిన మెగా రక్షిత పథకం ప్రాజెక్టు ప్రతిపాదనలు తుది దశకు చేరుకున్నాయని తెలిపారు. అలాగే పట్టణ ప్రజలకు అపార్ట్‌మెంట్ల తరహాలో ఇళ్ల నిర్మించి ఇస్తామని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ రమాకుమారి, మున్సి పల్ కమిషనర్ వేగి సత్యనారాయణ, తహసీ ల్దారు అప్పలరాజు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ కొఠారు సాంబ, కౌన్సిలర్ సన్యాసిరావు, పాము సంజీవరావు, తదితరులు పాల్గొన్నారు. అలాగే గుండ్రుబిల్లి, లక్కవరం గ్రామాల్లోనూ జన్మ భూమి సభలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల పరిషత్ ముఖ్య సలహాదారుడు కొలు కులూరి విజయ్‌బాబు, ఎంపీడీఓ సందీప్, తహసీల్దారు అప్పలరాజు, పాల్గొన్నారు.

సమస్యలు లేని గ్రామాలే ధ్యేయం

అచ్యుతాపురం రూరల్, జనవరి 4 : సమస్యల్లేని గ్రామాలే ప్రభుత్వ లక్ష్యమని



మామిడివాడలో ముగ్గు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రమేష్‌బాబు



మడుతూరులో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ చలపతిరావు

ఎమ్మెల్యే రమేష్‌బాబు అన్నారు.ఆవసోమవరం, మడుతూరు, చీమలాపల్లి గ్రామాల్లో జరిగిన జన్మభూమి సభల్లో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వాల పాల నలో ప్రజలు ప్రభుత్వ కార్యా లయాలు, అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చే యాల్సి వచ్చేదని, ఇప్పుడు అధికారులే గ్రామా లకు వచ్చి సమస్యలు పరిష్కరిస్తున్నారని తెలి పారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి ప్రసాద్, ఎంపీపీ శ్రీనివాసరాజు, జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరావు, మండల ప్రత్యేకాధి కారి మిల్టన్, ఎంపీడీఓ బలరాం, తహసీల్దార్ రవికుమార్, ఏఓ రంగాచారి, వైద్యాధికారిణి హేమలత, డ్వాక్రా ఈఓ పద్మ, సర్పంచ్ మామిడి శివఅప్పారావు, పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు మేలు : ఎమ్మెల్సీ

మడుతూరు (అచ్యుతాపురం), జనవరి 4 : పార్టీలకు అతీతంగా అన్ని వర్గాలవారికి మేలు చేయడానికే జన్మభూమి కార్యక్రమాన్ని చంద్రబాబునాయుడు రూపొందించారని ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు అన్నారు. మడుతూరులో జరిగిన జన్మభూమి సభలో ఆయన మాట్లాడారు. సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి పాలన సాగిస్తున్నార న్నారు. ఇళ్ల స్థలాలతో పాటు గృహ నిర్మాణా నికి కూడా నిధులు మంజూరు చేస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకా ధికారి మిల్టన్, తహసీల్దార్ రవికుమార్, స ర్పంచ్ శనివాడ జువ్వాలనాయుడు, ఎంపీటీసీ సభ్యుడు మోటూరు సంజీవి తదితరులు, పాల్గొన్నారు.

జన్మభూమితో పల్లెల్లో పండగ

జన్మభూమి సభలతో పల్లెల్లో పండగ వాతా వరణ ఏర్పడుతోంది. మహిళలకు ముగ్గుల పోటీతో పాటు విద్యార్థులు క్రీడా పోటీలు, నిర్వహించి బహుమతులు అందజేస్తున్నారు. అలాగే స్వచ్ఛభారత్‌పై ర్యాలీలు నిర్వహిస్తు న్నారు. గురువారం కూడా హరిపాలెం, చీమ లాపల్లి గ్రామాల్లో సందడి నెలకొంది. అచ్యుతా పురంలో గురుకుల పాఠశాల బాలికలు ఓడీఎఫ్‌పై ర్యాలీ నిర్వహించారు.

రాష్ట్రాభివృద్ధికి సహకరించండి

రాంబిల్లి, జనవరి 4 : గ్రామాల్లో అభివృద్ధి, ప్రజా సంక్షేమమే తెలుగుదేశం ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు అన్నారు. మండలంలోని మూలజంప, గోకివాడ, మామిడివాడ గ్రామాల్లో జరిగిన జన్మభూమి మాఊరు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కె. అనిత, మండల ప్రత్యేకాధికారి పి. శంకరరావు, తహసీల్దార్ ఆదిమహేశ్వరావు, ఎంపీడీఓ నిర్మల, ఎలమంచిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ డి.రంగనాయకులు, దినబాబు, తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంక్ నిర్వహణపై ఆరోపణ

మునగపాక, జనవరి 4 : వాడ్రాపల్లి గ్రామంలో మంచినీటి పథకాలు ప్రజలకు ఉపయోగపడకుండా సర్పంచ్‌కు ఉపయో గపడేలా ఏర్పాటు చేసుకున్నారని పలు వురు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను తప్పు పట్టారు. వాడ్రాపల్లిలో జన్మభూమి సభ జ రిగింది. ఈ సందర్భంగా పలువురు పథ కాల నిర్వహణ పట్ల ఆరోపణలు చేశారు. పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీలోనూ, తాగునీటి పైపులైన్ల కనెక్షన్లు ఇవ్వడం లోనూ అధికారులు ఒత్తిడికి లొంగి అర్హులకు అన్యాయం చేస్తున్నారని ఆరో పించారు.



మాయాబజార్ నాటకంలో ఓ సన్నివేశం



సురభి నాటక నిర్వాహకుడు నాగేశ్వరరావును సన్మానిస్తున్న స్థానికులు

మునగపాక, జనవరి 4 : మునగపాకలో సురభి నాటక ప్రదర్శనలో భాగంగా గురువారం రాత్రి మాయాబజార్ ప్రదర్శించారు. మల్లాది వెంకటకృష్ణశర్మ రచించిన ఈ నాటకానికి మనో హర్ దర్శకత్వం వహించారు. కళారంగంపై పక్షులు విహరించడం, వర్షం నీను, కలలో అభిమా న్యుడు, శశిరేఖ ఆకాశంలో విహరించే సన్నివేశాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కాగా అంతకుముందు మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ జన్మదిన వేడుకలను కళావేదికపై నిర్వహించారు.

అనకాపల్లి నియోజకవర్గం

మరుగు దొడ్లపై అవగాహన ర్యాలీ

కశింకోట, జనవరి 4 : ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించాలంటూ తాళ్లపాలెం, బంగారయ్యపేటలలో సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల విద్యార్థినులు ర్యాలీ జరిపారు. మార్కెట్ కమిటీ చైర్మన్ కాయల మురళి, ప్రిన్సిపాల్ మాణిక్యం, ఉపాధ్యాయిని వహిదాసుల్తానా పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థినులు

సంక్షిప్తం



జి.భీమవరం సర్పంచ్‌కు సత్కారం

కశింకోట, జనవరి 2 : జన్మభూమిని సమర్థవంతంగా నిర్వహించి రాష్ట్ర స్థాయిలో 15వ స్థానం సాధించినందుకు జి.భీమవరం సర్పంచ్ ద్వారపురెడ్డి ఆదియ్యమ్మను, ఎంపీటీసీ సభ్యుడు హనుమంతు సత్తిబాబును ఎమ్మెల్యే పీలా, ఎంపీపీ పంచదార్ల లక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు మలసాల కాసులమ్మ, టీడీపీ నాయకులు మలసాల రమణరావు, కాయల మురళి, వేగి గోపీకృష్ణ, సిదిరెడ్డి శ్రీను, ద్వారపురెడ్డి సత్తిబాబు గురువారం సత్కరించారు. ఎంపీ క్యాంప్ కార్యాలయంలోనూ ఆదియ్యమ్మను ఎంపీ ముత్తంశెట్టి సోదరుడు మహేష్, టీడీపీ నాయకులు బుదిరెడ్డి చిన్నా తదితరులు అభినందించారు.

పోలీసు బందోబస్తుతో జన్మభూమి సభలా..?

కొత్తూరు, జనవరి 4 : పోలీసు బందోబస్తు నడుమ జన్మభూమి సభలు నిర్వహించడం తగదని సీపీఐ గ్రేటర్ విశాఖ కార్యవర్గ సభ్యుడు వై.ఎన్.భద్రం అన్నారు. గురువారం ఇక్కడ జరిగిన పార్టీ సమావేశంలో మాట్లాడారు. గత జన్మభూమి సభల్లో అర్జీలకు ఇంతవరకు సమాధానం లేదని, గ్రామ సభలను అధికార పార్టీ ప్రచార సభలుగా మార్చిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో తాకాశి వెంకటరావు, కోన లక్ష్మణ్, శంకరరావు, అబ్బులు పాల్గొన్నారు.

ప్రతి పల్లెల్లో ఎల్ఈడీ లైట్ల వెలుగులు

తాళ్లపాలెం(కశింకోట) : ప్రతి గ్రామాన్ని విద్యుద్దీకరణ చేయడమే ధ్యేయమని ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ అన్నారు. తాళ్లపాలెంలో గురువారం ఎల్ఈడీ లైట్లు వేసే కార్యక్రమాన్ని పరిశీలించారు. నియోజకవర్గంలో ఎల్ఈడీ వెలుగులు అందిస్తున్నామన్నారు. ఒక ఎల్ఈడీ బల్బును పంచాయతీరాజ్ శాఖ మంత్రి నారా లోకేష్ ద్వారా కేవలం రూ.150కే అందిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ప్రజా ప్రతినిధులు, టీడీపీనాయకులు, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

వెంకటేశ్వర- ప్రాజెక్టు
రాజా - ఒక్క క్షణం
షిర్డీసాయి- నీ ప్రేమే నా ప్రాణం
పర్తిసాయి : ఎంసీఏ
రామచంద్ర : 2 కంట్రీస్
సత్యనారాయణ స్క్రీన్ 1 : హలో
సత్యనారాయణ 2 : మళ్ళీ రావా

మీ చేతుల్లోనే ఆర్టీసీ ప్రగతి

కార్మికుల సమావేశంలో సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆపరేషన్స్) జయరావు

అనకాపల్లి టౌన్, జనవరి 4 : ఆర్టీసీ ఆదాయం పెంపునకు కృషి చేయాలని సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆపరేషన్స్) జి.జయరావు కార్మికులకు, ఉద్యోగులకు సూచించారు. అనకాపల్లి డిపో, ఆర్టీసీ కాంప్లెక్స్‌ను గురువారం అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిపో ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం ఆయన ఉద్యోగులు, కార్మికులతో సమావేశమయ్యారు. రాష్ట్ర విభజన అనంతరం సంస్థలో చోటు చేసుకున్న పరిణామాలను వివరించారు. ఆర్టీసీ ఆదాయం పెంపునకు పలు సూచనలు చేశారు. అంతేకాకుండా భవిష్యత్ కార్యాచరణను వివరించారు. ఆర్టీసీ ఆదాయం పెంపునకు మరింత కృషి చేయాలన్నారు. ప్రైవేటు వాహనాలకంటే ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణమే సురక్షితమన్న భావన ప్రయాణికుల్లో కలిగిస్తే తప్పక ఆదరిస్తారన్నారు. ఆయన వెంట చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ (ఆపరేషన్) బ్రహ్మానందరెడ్డి, డిప్యూటీ సీటీఎం సుధాకర్, ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సుదేశ్‌బాబు, ఆర్.వెంకటరావు, సుధాబిందు, వెంకటరావు, అనకాపల్లి డిపో మేనేజర్ వి. ప్రవీణ ఉన్నారు



డిపోను పరిశీలిస్తున్న ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జయరావు

మరుగుదొడ్ల నిర్మాణంలో తుమ్మపాల భేష్

80 శాతం పూర్తి కావడంతో పంచాయతీ సిబ్బందికి ఆర్డీవో ప్రశంసలు



పంచాయతీ కార్యాలయంలో సమావేశమైన ఆర్డీవో సూర్యకళ

తుమ్మపాల, జనవరి 4 : మరుగుదొడ్ల నిర్మాణాలు 80 శాతం పూర్తి చేసిన తుమ్మపాల పంచాయతీ సిబ్బందిని ఆర్డీవో సూర్యకళ గురువారం అభినందించారు. పంచాయతీ కార్యాలయంలో మరుగుదొడ్ల నిర్మాణాలకు సంబంధించి నిర్వహించిన సమీక్షలో మాట్లాడారు. 80 శాతం మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేసిన పంచాయతీ సిబ్బందికి 'బి' గ్రేడును ప్రకటిస్తున్నట్లు చెప్పారు. 'ఏ' గ్రేడులో నిలిచేందుకు మరింత అంకిత భావంతో పనిచేయాని సూచించారు. గ్రామంలో మరుగుదొడ్డి లేని ఇల్లు ఉండకూడదని, దీనిపై గ్రామస్థుల్లో మరింత అవగాహన పెంచాలని కోరారు. తొలుత జడ్పీ హెచ్ స్కూల్, ఎంపీపీ స్కూల్ విద్యార్థులు ఉపాధ్యాయులతో పాటు పంచాయతీ శాఖల సిబ్బంది కలిసి గ్రామంలో మరుగుదొడ్లపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. సర్పంచ్ చదరం మహాలక్ష్మినాయుడు, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, టీడీపీ నాయకులు కొణతాల శ్రీనివాసరావు, వార్డు సభ్యులు కంకణాల ఆదిమూర్తి, దేవర వెంకట అప్పారావు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ మంత్రి కొణతాల జన్మదిన వేడుకలు

అనకాపల్లిటౌన్, జనవరి 4 : పట్టణంలోని రింగ్ రోడ్డులో ఉన్న మాజీ మంత్రి కొణతాల క్యాంపు కార్యాలయం వద్ద గురువారం కొణతాల రామకృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. అభిమానులు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం కొణతాల సోదరుడు, వర్తక సంఘం కార్యదర్శి కొణతాల లక్ష్మీనారాయణ (పెదబాబు) ఆధ్వర్యంలో జరిగింది. జన్మదిన కేక్‌ను మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మలసాల కిశోర్ కట్ చేశారు. అనంతరం పెదబాబు, కిశోర్‌లు పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. ఆయన అభిమాని కాంగ్రేగుల చందు ఎన్టీఆర్ వైద్యాలయంలో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. కొణతాల అభిమానులు పీలా నాగశ్రీను, పిళ్లా హర శ్రీనివాసరావు, చిన్ని వల్లభ నారాయణ, సకల గోవింద, ఆళ్ల రామచంద్రరావు, డీవీ కృష్ణరావు, పిళ్లా కొండయ్యనాయుడు, పెతకంశెట్టి జగన్మోహన్, బుద్ద రాజేష్, కర్రి సత్యనారాయణ, ఒమ్మి గంగునాయుడు, వేగి రామకోటి, మజ్జి ప్రకాశరావు, దాడి నాగరాజు, మడగల శ్రీనివాసరావు, పీలా రాముడు, సిరసపల్లి ఆదిబాబు, మాధురినాయుడు పాల్గొన్నారు.



మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న కొణతాల రామకృష్ణ సోదరుడు పెదబాబు

విషాదంలో నక్షత్ర కుటుంబీకులు

తిరుమల తిరుపతిలో తొక్కిసలాట
ఏడాది యవసున్న పాప మృత్యువాత
ఘటన అనంతరం పూర్తిగా టీటీడీ స్పందించలేదని తల్లిదండ్రులు ఆవేదన



నక్షత్రతో తల్లిదండ్రులు (పాత చిత్రం)

అనకాపల్లిటౌన్, జనవరి 4 : తిరుమల తిరుపతి దేవస్థానం అధికారుల నిర్లక్ష్యం కారణంగా తన కుమార్తె ప్రాణాలు కోల్పోయిందని ఆమె తల్లిదండ్రులు తోట నూకరత్నం, నూక అప్పారావులు గురువారం ఇక్కడ కన్నీరుమున్నీరుగా విలపించారు. స్థానిక లక్ష్మీదేవిపేటకు చెందిన ఈ దంపతులు డిసెంబరు 28న తన కుమార్తె నక్షత్రతో తిరుమల తిరుపతి వేంకటేశ్వర స్వామి దర్శనం కోసం వెళ్లారు. అక్కడ జరిగిన తొక్కిసలాటలో నక్షత్ర ఊపిరాడక అక్కడికక్కడే మృతిచెందింది. కుమార్తె పుడితే స్వామి దర్శనానికి వెళ్తామని మొక్కుకున్నట్లు తల్లిదండ్రులు తెలిపారు. డిసెంబరు 22వ తేదీతో నక్షత్రకు ఏడాది పూర్తయ్యిందన్నారు. పుట్టుతల తీయించేందుకు తిరుపతి వెళ్లామని, అనుకొని ప్రమాదంలో తన కుమార్తె మృత్యువాత పడిందని వాపోయారు. ఈ సంఘటన జరిగిన తర్వాత టీటీడీ అధికారులు అంబులెన్స్ ఏర్పాటు చేసి, గుట్టుచప్పుడు కాకుండా వెళ్లిపోవాలని చెప్పారన్నారు. తర్వాత ఏ ఒక్కరూ పరామర్శించలేదని ఆరోపించారు.

ఘనంగా లూయీస్ బ్రెయిలీ జయంతి



విభిన్న ప్రతిభావంతులకు సత్కారం

అనకాపల్లి/ నెహ్రూచౌక్, జనవరి 4 : లూయీస్ బ్రెయిలీ జయంతి సందర్భంగా విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని విభిన్న ప్రతిభావంతులను ఘనంగా సత్కరించారు. వివిధ రంగాల్లో ప్రతిభావంతులైన వారిని గుర్తించి సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు వీరుయాదవ్ సత్కారం అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్.పూర్ణచంద్రరావు, ప్రవీణ దంపతులు, పలకా రవి, పీలా శ్రీను, కొణతాల ప్రసాద్, చంటి, కోటి పాల్గొన్నారు. అలాగే, ఉడ్‌పేటలో గురువారం ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో దివ్యాంగులకు దుస్తులు పంపిణీ చేశారు. ఆమ్ ఆద్మీ జిల్లా కన్వీనర్ డాక్టర్ సీతల్, అనకాపల్లి పార్టీ కన్వీనర్ కొణతాల హరినాథ్‌బాబులు చేతుల మీదుగా అందజేశారు. ఇక్కడి జీవీఎంసీ బాలుర హైస్కూల్‌లో బ్రైట్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో లూయీస్ బ్రెయిలీ జయంతిని నిర్వహించారు. పాఠశాల ఇన్‌చార్జ్ వై.సత్యం బ్రెయిలీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆళ్ళ శివశంకర్, హెచ్ఎం డీవీఎస్ శర్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కశింకోటలో బ్రెయిలీకి నివాళి

కశింకోట : దివ్యాంగుల జీవితాల్లో వెలుగు నింపిన మహనీయుడు లూయీస్ బ్రెయిలీ అని నాన్ రెసిడెన్షియల్ స్పెషల్ ట్రైనింగ్ సెంటర్ (ఎన్ఆర్ఎస్టీసీ) ఉపాధ్యాయులు బీవీ రమణమ్మ, ఏవీ వరలక్ష్మి అన్నారు. కశింకోటలో గురువారం నిర్వహించిన బ్రెయిలీ జయంత్యుత్సవంలో మాట్లాడారు.

రబీలోనూ చోడి సాగు ప్రయోజనకరం

చౌడుపల్లి, (చింతపల్లి) జనవరి 4: ఆదివాసీ రైతులు రబీలోనూ చోడి సాగు చేపట్టాలని ఎస్‌ఆర్‌డీవో ప్రతినిధి రవికుమార్ అన్నారు. చౌడుపల్లి పంచాయతీ కేంద్రంలో శ్రీచోడి సాగుపై సదస్సు ఏర్పాటు చేశారు. గిరి రైతులు ఖరీఫ్‌లోనే చోడి సాగు చేపడుతున్నారన్నారు. రబీలోనూ ఈ పంటను సాగు చేసుకోవడం చాలా మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఆర్‌డీవో ప్రతినిధులు మురళీకృష్ణ, భానుశంకర్, భాస్కరరావు పాల్గొన్నారు.

సంక్షిప్తం...


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

విద్యా క్యాలెండర్‌ను పాటించాలి

చింతపల్లి జనవరి 4: ఉపాధ్యాయులు విద్యా క్యాలెండర్‌ను విధిగా పాటించాలని ఎంఈవో పనసల ప్రసాద్ తెలిపారు. మండల విద్యా శాఖ కార్యాలయంలో ఏపీటీఎఫ్ క్యాలెండర్‌ను స్టేట్ కౌన్సెలర్ బొడు గంగరాజు, ఎంఈవో ప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ, ఉపాధ్యాయులకు ఉపయోగకరంగా సంఘాల నాయకులు క్యాలెండర్లు, డైరీలను రూపొందించి అందజేయడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు లోచలి చిట్టినాయుడు, దేపూరు శశి, నాయకులు గంగాధర్, శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

'జన్మభూమితో ప్రజలకు ఒరిగిందేమి లేదు'

జి.మాడుగుల, జనవరి 4: జన్మభూమి కార్యక్రమం ద్వారా ప్రజలకు ఒరిగిందేమీ లేదని మాజీ ఎంపీపీ మత్స్యరాస వెంకటగంగరాజు అన్నారు. గురువారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ, టీడీపీ ప్రభుత్వం నిర్వహిస్తున్న జన్మభూమి ద్వారా గిరిజనులకు ఎటువంటి ప్రయోజనం లేదని పేర్కొన్నారు. గతంలో దరఖాస్తులు పెట్టుకున్నా పరిష్కారం కాలేదన్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలకే ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

అవినీతి కాంట్రాక్టర్లపై చర్యలకు డిమాండ్

అరకు రూరల్, జనవరి 4: సుంకరమెట్ట పంచాయతీలో మరుగుదొడ్ల అవినీతికి పాల్పడిన కాంట్రాక్టర్లు కె. కనకరాజు, వెంకటశ్రీధర్ అల్లు, సుంకరమెట్ట వీఆర్‌పీ ప్రసాద్, సుధాకర్‌పై క్రిమినల్ కేసులు పెట్టాలని.. గిరిజన సంఘం రాష్ట్ర కార్యాదర్శి కిల్లో సురేంద్ర డిమాండ్ చేస్తున్నారు. దీనికి సంబంధించి సుంకరమెట్టలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో నోడల్ అధికారి, తహసీల్దార్ ఉప్పాడ అరుణకు వినతిపత్రం అందించారు. సుంకరమెట్ట పంచాయతీలో వ్యక్తిగత మరుగుదొడ్ల లబ్ధిదారులు 69 మంది కి సంబంధించిన రూ.6 లక్షల 55వేల 500 సంబంధిత కాంట్రాక్టర్లు స్వాహా చేశారని ఫిర్యాదు చేశారు. ఈ విషయమై స్పందించిన ఆమె మరుగుదొడ్ల ప్రోత్సాహకాలు రికవరీ చేయిస్తామని హామీ ఇచ్చారని వారు తెలిపారు.

మన్యంలో 'గణిత మేళా'

మూడో వారంలో రెండు రోజుల నిర్వహణ.. 8న లెక్కల టీచర్లతో సమావేశం

గిరి విద్యార్థులు లెక్కల్లో పట్టుకు గిరిజన సంక్షేమ శాఖ కసరత్తు


ఉపాధ్యాయుల చర్చ నిర్వహిస్తున్న డీడీ విజయకుమార్, ఏజెన్సీ డీఈవో జ్యోతికుమారి

పాడేరు, జనవరి 4: సైన్స్ ఫెయిర్ తరహాలోనే ఈ నెల మూడో వారం పాడేరులో రెండు రోజుల పాటు 'గణిత మేళా'ను నిర్వహించాలని అధికారులు నిర్ణయించారు. ప్రధానంగా గణితంలో ఉపాధ్యాయులు, విద్యార్థులకు మంచి పట్టు రావాలనే లక్ష్యంతోనే దీనిని నిర్వహించాలని గిరిజన సంక్షేమ విద్యాశాఖ చర్యలు చేపడుతుంది. అందుకు 20 మంది గణిత ఉపాధ్యాయులతో ఒక కోర్ టీమ్‌ను ఏర్పాటు చేసి, గత రెండు రోజులుగా స్థానిక పీఎంఆర్‌సీ భవనంలో వర్క్‌షాప్ తరహాలో చర్చను నిర్వహించారు. సుమారుగా ఏడు అంశాలపై గణిత మేళాను నిర్వహించాలని సూచనప్రాయంగా నిర్ణయించారు. దీనిపై ఈ నెల 8న ఏజెన్సీ వ్యాప్తంగా ఉన్న గణిత ఉపాధ్యాయులతో ఓ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి, దానిపై పక్కా ప్రణాళిక రూపొందించాలని భావిస్తున్నారు. ఏజెన్సీలో గత ఏడాది నాలుగు వేల మంది పదో తరగతి విద్యార్థులు పరీక్షలు రాస్తే, వారిలో 1100 మంది ఫెయిల్ అయ్యారు. సుమారు 500 మంది విద్యార్థులు కేవలం లెక్కలు సబ్జక్టునే తప్పారు. దాన్ని గుర్తించిన గిరిజన సంక్షేమ శాఖ డీడీ విజయకుమార్, గణితంపై ఉపాధ్యాయులకు, విద్యార్థులకు మంచి పట్టు వచ్చేలా చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. అందుకు ఐటీడీఏ పీవో రవి పట్టన్‌శెట్టి సైతం అంగీకరించారు. దీంతో ఒక సందడి వాతావరణంలో గణితంపై వివిధ అంశాలుగా ఉపాధ్యాయులు, విద్యార్థులకు సులభతరంగా ఉండేలా రెండు రోజులు పాటు ఒక ప్రత్యేక మేళాను నిర్వహించాలని నిర్ణయించారు. ఇందుకు సంబంధించి రెండు రోజులుగా కసరత్తు చేస్తున్నారు. గిరిజన సంక్షేమ విద్యా శాఖ ఉప సంచాలకులు విజయకుమార్, ఏజెన్సీ డీఈవో జ్యోతికుమారి, పీఎంఆర్‌సీ అధికారులు, గణిత ఉపాధ్యాయులు ఇందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నారు.

జన్మభూమిని వ్యతిరేకిస్తే అభివృద్ధిని అడ్డుకున్నట్టే..

పాడేరు ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి



కిటుమల జన్మభూమి-మా ఊరు గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఈశ్వరి

కిటుముల (చింతపల్లి), జనవరి 4: జన్మభూమిని వ్యతిరేకిస్తే అభివృద్ధిని అడ్డుకున్నట్టేనని పాడేరు ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అన్నారు. కిటుముల పంచాయతీ కేంద్రంలో సర్పంచ్ లక్ష్మి అధ్యక్షతన ఎంపీడీవో రహ్మాన్ బృందం గురువారం జన్మభూమి మన ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ, జన్మభూమి మా ఊరు కార్యక్రమాలకు అన్నిశాఖ అధికారులు వచ్చి ప్రభుత్వ పథకాలు ప్రజలకు ఏ విధంగా అందుతున్నాయి..? ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుని పారదర్శకవంతమైన పాలన అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారన్నారు. కొంత మంది నాయకులు వారి ఉనికి చాటుకునేందుకు జన్మభూమిని బహిష్కరించాలని ఆదివాసీలను రెచ్చగొడుతున్నారని, ఈ విధంగా చేయడం వల్ల ప్రజలకే అధికంగా నష్టం కలుగుతుందని చెప్పారు.

అంజలి శనివారం ఐదు కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి రూ.2.75 కోట్లతో టెండర్ల ప్రక్రియ పూర్తయిందని ఎమ్మెల్యే తెలిపారు. అంజలి శనివారం గ్రామపంచాయతీలో రహదారి నిర్మించాలంటూ కొంత మంది నాయకులు జన్మభూమిని అడ్డుకున్నారని, వాస్తవానికి ప్రభుత్వం రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేసిందని చెప్పారు. టీడీపీ ఉపాధ్యక్షుడు ఎంవీవీఎస్.ప్రసాద్ మాట్లాడుతూ, ప్రభుత్వ అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు పార్టీకి కొండంత బలాన్నిస్తున్నాయన్నారు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించేందుకు ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారన్నారు. అనంతరం అర్హులైన లబ్ధిదారులకు చంద్రన్నకానుక, ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు, రేషన్,జాబ్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కవడం మచ్చమ్మ, ఎంపీటీసీ సభ్యులు బేరా సత్యనారాయణ పడాల్, లోచల సత్యనారాయణ, పార్టీ సీనియర్ నాయకులు చల్లంగి లక్ష్మణరావు, బొడు రామ్మూర్తి, కిముడు లక్ష్మయ్య, పెదిరెడ్ల బేతాళుడు, ఏటీడబ్ల్యూవో చంద్రశేఖరావు, ఎంఈవో ప్రసాద్, పీఆర్, టీడబ్ల్యు, ఆర్‌డబ్ల్యుఎస్, ఆర్అండ్‌బీ జేఈలు జ్యోతిబాబు, సాగర్, రఘు, భరత్, జీసీసీ మేనేజర్ మల్లేశ్వరరావు, హెచ్‌డబ్ల్యువో వినాయకరావు, సీడీపీవో నీలవేణి, ఏవో నవీన్ జ్ఞానమణి, ఏపీఎం రాజశేఖర్‌రావు, ఏపీవో లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం: ఎంపీడీవో

జి.మాడుగుల, జనవరి 4: పరిసరాలు పరిశుభ్రతతోనే వ్యాధులు దరి చేరవని ఎంపీడీవో ప్రేమాకర్ అన్నారు. మండల కేంద్రంలోని గురుకుల సంక్షేమ పాఠశాల, కళాశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులతో గురువారం స్వచ్ఛభారత్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతీ విద్యార్థి స్వచ్ఛభారత్ కార్యక్రమంపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. గ్రామాలకు వెళ్లినప్పుడు తల్లిదండ్రులకు దీనిపై అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే ప్రతీ ఒక్క కుటుంబం వ్యక్తిగత మరుగుదొడ్డను నిర్మించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పాడి పంతులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలి

చౌడుపల్లి (చింతపల్లి), జనవరి 4: గిరిజనులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస పాత్రుడు సూచించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ క్యాంప్-2 విద్యార్థులు చౌడుపల్లి గ్రామంలో పరిసరాలు, పాఠశాల ఆవరణను శుభ్రం చేశారు. చెత్తాచెదారాన్ని తొలగించి, బ్లీచింగ్ చల్లారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులకు దూరంగా ఉండవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీయూపీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లోచలి చిట్టినాయుడు పాల్గొన్నారు.

గిరిజన నేత కోటేశ్వరరావు అరెస్టు తగదు

అనంతగిరి, డిసెంబరు 4: జీకే వీధి మండలం గిరిజన సంఘం నాయకుడు కోటేశ్వరరావు అరెస్టు సరికాదని మండల గిరిజన సంఘం నాయకుడు గంగరాజు అన్నారు. స్థానిక గిరిజన సంఘం కార్యాలయం వద్ద గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గిరిజనుల కోసం పోరాడే వ్యక్తులపై సంఘ విద్రోహులుగా, మావోయిస్టులుగా ముద్రవేసి కేసులు నమోదు చేయడం పోలీసులకు తగదన్నారు. ఇటువంటి చర్యలు మానుకోకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు.

బహిరంగ మలమూత్ర విసర్జనతో అనారోగ్యం



సభలో మాట్లాడుతున్న శ్రీరామ్మూర్తి

కొయ్యూరు: జనవరి 4: బహిరంగ మలమూత్ర విసర్జనతో అనారోగ్యకరమని జడ్పీటీసీ సభ్యుడు జి.శ్రీరామ్మూర్తి అన్నారు. మండలంలో బకులూరు, బాలారం, పి.మాకవరం, కినపర్తి పంచాయతీల్లో గురువారం జన్మభూమి కార్యక్రమం తహసీల్దారు రమాదేవి, ఎంపీడీవో ఇమ్మానుయేలు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళల గౌరవాన్ని కాపాడేందుకు వీలుగా ప్రభుత్వం స్వచ్ఛభారత్‌లో భాగంగా ప్రతీ ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్డి మంజూరు చేసిందన్నారు. ప్రతీ ఒక్కరూ గడువులోపు వాటి నిర్మాణాలు పూర్తి చేసేందుకు చర్యలు ముమ్మరం చేయాలని కోరారు. ముందుగా బకులూరు పంచాయతీలో గత 16 ఏళ్లుగా మూడు గ్రామాలకు చెందిన సుమారు 350 మంది అటవీ భూమిని సాగు చేస్తున్నామని, సర్వే నిర్వహించినా పట్టాలివ్వలేదని, ఇప్పటికైనా పట్టాలు ఇప్పించే చర్యలు చేపట్టాలని ప్రజలు కోరారు. పి.మాకవరం పంచాయతీలో వీఆర్వో సక్రమంగా విధులకు హాజరుకానందున ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు తెలిపారు. అనంతరం ఎంపీపీ జి.సత్యనారాయణ,చింతపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ డి.చిట్టిబాబు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. అలాగే మండల ప్రత్యేకాధికారి కె.పార్వతమ్మ మాట్లాడుతూ, గిరిజన సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు కె.రామ్మూర్తి, వైవరహాలబాబు, సీనియర్ నేతలు పొత్తూరు దేముడు, లోతా భీమరాజు, మార్కెట్ కమిటీ డైరక్టర్ గోవిందు, నాలుగు పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు సభ్యులు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్ ర్యాలీ

దేవరాపల్లి, జనవరి 4: స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల (మెయిన్) విద్యార్థులు గురువారం ర్యాలీ నిర్వహించారు. బహిరంగ మలవిసర్జన రహిత గ్రామం, ప్రతి ఇంటిలో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని నినాదాలు చేశారు. ర్యాలీ ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీదేవి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పొంగలిపాక ఆదర్శ గ్రామం



వాకపల్లిలో రేషన్‌కార్డు అందజేస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీలు

రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు : ఎంపీపీ

దేవరాపల్లి : రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు అన్నారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా మండలంలోని వాకపల్లి, వెంకటరాజపురం, మారేపల్లి గ్రామాల్లో జన్మభూమి గ్రామసభలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో మంజూరైన రేషన్‌కార్డులు, రుణమాఫీ, డ్వాక్రా రుణాల మాఫీ ఉపశమన పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గ్రామంలో గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి జరుగుతుందని అన్నారు. జడ్పీటీసీ సభ్యురాలు గాలి వరలక్ష్మి మాట్లాడుతూ, పట్టుదల, కార్యదీక్షతో ప్రజల గురించి శ్రమ పడుతున్న చంద్రబాబునాయుడుకు ప్రజలు సహకరించాలని కోరారు.

జన్మభూమిలో ప్రత్యేక అధికారి రవిప్రకాష్

పొంగలిపాక (మాడుగుల రూరల్), జనవరి 4 : నియోజకవర్గంలో మాడుగుల మండలం పొంగలిపాక గ్రామం ఆదర్శవంతంగా ఉందని జన్మభూమి నియోజకవర్గ ప్రత్యేక అధికారి ఎ.రవిప్రకాష్ అన్నారు. గురువారం పొంగలిపాక గ్రామంలో జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థుల సహకారంతో పెద్దలు గ్రామాన్ని అభివృద్ధి చేయడం సంతోషకరమన్నారు. మద్యపానం, ధూమపానం నిషేధించడంతోపాటు చుట్ట, బీడీ, సిగరెట్‌లకు కూడా స్వస్తి చెప్పి శుభ్రం అవార్డు, నిర్మల్ గ్రామ పురస్కార్ అవార్డు, ఆదర్శ గ్రామం పలు అవార్డులను దక్కించుకుని ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుందన్నారు. ప్రభుత్వ పథకాలు అమలు, గ్రామంలో 30 డ్వాక్రా సంఘాల ద్వారా రూ.2.3 కోట్లు బ్యాంకులో టర్నోవరు చేయడం గర్వించదగిన విషయమాన్నరు. ఇక్కడ పండించే కాయగూరలకు మార్కెట్ సదుపాయం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మహిళల ఆర్థికాభివృద్ధికి కుటీర పరిశ్రమల ఏర్పాటు కోసం తాను కృషి చేస్తానని చెప్పారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి కె.శైలజ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికే జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నారని చెప్పారు. చంద్రన్న సరుకులను పంపిణీ చేశారు. ఉరవకొండ గిరిజనులకు పట్టాలు ఇచ్చినప్పటికీ పాసు పుస్తకాలు, ఆన్‌లైన్ సమస్యలు ఉన్నాయని, పోడు వ్యవసాయానికి గిరిజనులకు పట్టా భూములు ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు ఎల్.రామారావు, ఎస్ఐ ఆర్.ధనుంజయ్, సర్పంచ్ దాసరి కొండబాబు, ఉపసర్పంచ్ నాయని సత్యనారాయణ, ఎంపీటీసీ ఉండూరు దేముడు పాల్గొన్నారు. మండలంలోని వమ్మలి, వి.జె.పురం గ్రామాల్లో ఎంపీడీవో ఎస్.డేవిడ్‌రాజ్ బృందం ఆధ్వర్యంలో జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నందారపు యశోధ, సన్యాసిరావు,తదితరులు పాల్గొన్నారు.



పొంగలిపాకలో మాట్లాడుతున్న రవిప్రకాష్

ప్రజల భాగస్వామ్యంతోనే జన్మభూమి విజయవంతం

తురువోలు(చీడికాడ), జనవరి 4: ప్రజల భాగస్వామ్యంతోనే జన్మభూమి విజయవంతం అవుతుందని జన్మభూమి ప్రత్యేక అధికారి బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి ఎ.ఎస్.ప్రకాష్ అన్నారు. తురువోలు, అప్పలరాజుపురం గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన జన్మభూమితో గ్రామాల్లో మౌలిక సదుపాయాలు, వ్యక్తిగత పథకాలు అందించేందుకు దోహదపడుతుందన్నారు. జిల్లాలో ఉన్న 134 మంది పేద విద్యార్థులు విదేశీ చదువులకు రూ.10లక్షలు చొప్పున రూ.13.4 కోట్లు కేటాయించామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు లాలం ధనలక్ష్మి, చుక్క అప్పలనాయుడు, ఎంపీపీ కుచ్చు కళావతి, మండల ప్రత్యేక అధికారి టి.సత్యనారాయణ, తహసీల్దార్ పి.భాగ్యవతి, ఎంపీడీవో ఆర్.ఎం.గ్లాడ్స్, ఎంపీటీసీ సభ్యురాలు రెడ్డి గోపయ్యమ్మ, షేక్ చిన్నసాహెబ్‌లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ బి.చైతన్య, డిప్యూటీ తహసీల్దార్ జె.కె.ఆర్.ఆచార్యులు, టీడీపీ జిల్లా కార్యదర్శులు లాలం శివకుమార్, కోనాం జలాశయం చైర్మన్ గండి ముసలినాయుడు, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి రెడ్డి సన్యాసినాయుడు, నీటి సంఘం అధ్యక్షుడు బి.శ్రీరామ్మూర్తి, పంచాయతీ కార్యదర్శి ఎన్.రమేష్, రాజేంద్రప్రసాద్‌తోపాటు వివిధ మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. అంతకు ముందు విద్యార్థులకు మంజూరైన స్కాలర్‌షిప్ పత్రాలను ఎంపీపీ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు అందజేశారు. మండలంలోని తురువోలు గ్రామంలో జన్మభూమిలో భాగంగా పాఠశాల విద్యార్థులు చేసిన థింసా నృత్యం అందరినీ ఆకట్టుకోగా, స్వచ్ఛభారత్‌పై చేసిన ప్రదర్శన గ్రామస్థులను మరింతగా ఆకట్టుకుంది.



ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎంపీపీ పుష్పవతి



ఎ.కోడూరులో మాట్లాడుతున్న ఎంపీపీ పుష్పవతి

ఎ.కోడూరు(కె.కోటపాడు), జనవరి4 : ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ సబ్బవరపు పుష్పవతి అన్నారు. మండలంలోని ఎ.కోడూరు, సూరెడ్డిపాలెం గ్రామాల్లో నిర్వహించిన జన్మభూమి గ్రామసభలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమన్నారు. సంక్రాంతి సరుకులను పంపిణీ చేస్తూ పేదల కళ్లల్లో ఆనందాన్ని నింపిన ఘనత టీడీపీకే దక్కుతుందన్నారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి సరుకులు, రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భగా గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. మేడిచర్లలో నిర్వహించిన జన్మభూమిలో మాజీ ఎమ్మెల్యే పూడి మంగపతిరావు మాట్లాడుతూ అర్హులకు పింఛన్లు మంజూరు చేయడంలో ప్రభుత్వం విఫలమయిందన్నారు. రైవాడ జలాశయ కమిటీ చైర్మన్ బొడ్డు తాతయ్యబాబు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే అర్హులకు పింఛన్లు పంపిణీ జరుగుతుందని తెలిపారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే అనర్హులకు కూడా పింఛన్లు మంజూరు చేశారని తెలిపారు. ఎ.భీమవరంలో తహసీల్దార్ బి.వి.రాణి ఆధ్వర్యంలో గ్రామసభ జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సీహెచ్.సుబ్బలక్ష్మి, సర్పంచ్‌లు లెక్కల అక్కమ్మ, సూరెడ్డి కన్నంనాయుడు, తర్రా నారాయణరావు, పూడి కృష్ణమ్మ, ఎంపీటీసీ సభ్యులు బొడ్డు ఉమాదేవి, పూడి నారాయణమూర్తి, టీడీపీ నాయకులు లెక్కల మల్లేశ్వరరావు, బొడ్డు అక్కునాయుడు, అధికారులు పాల్గొన్నారు.

రుణమాఫీ సొమ్ము అందక రైతుల ఇబ్బందులు : వైసీపీ

మాడుగుల రూరల్, జనవరి 4 : రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన మూడో విడత రుణమాఫీ సొమ్ము బ్యాంకు ఖాతాల్లో జమకాక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వైసీపీ మండల రైతు సంఘం నాయకులు దండి సన్యాసయ్య దొర(బాల), పలువురు ఆరోపించారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ 3వ విడతగా మంజూరు చేసిన రుణమాఫీ సొమ్ము రైతుల ఖాతాల్లో జమాకాలేదని అన్నారు.

రుణమాఫీ సొమ్ము ఎప్పుడు బ్యాంకు ఖాతాలో జమవుతుందోనని రైతులు ఎదురు చూస్తున్నారని చెప్పారు. జన్మభూమి కార్యక్రమం ముగింపులోగా రుణమాఫీ సొమ్ము అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రలోభాలు పెడుతుందని ఆరోపించారు. లేకుంటే జన్మభూమిలో రైతులు నిలదీస్తారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కర్రి గణేష్, అల్లంకి సంజీవి, కాటిపాము గోవిందరావు, లెక్కల నానాజీ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



రుణమాఫీ పత్రం చూపిస్తున్న వైసీపీ నేతలు

సంక్షిప్తం



వస్త్రాలు కొనుగోలు చేస్తున్న దృశ్యం

కోనాం సంతకు సంక్రాంతి కళ

కోనాం(చీడికాడ), జనవరి 4: మండలంలోని కోనాం గ్రామంలో గురువారం జరిగిన సంతకు సంక్రాంతి కళ సంతరించుకుంది. సాధారణంగా సంక్రాంతికి ముందుగా రెండుమూడు రోజుల్లో జరిగే సంత కిటకిటలాడేది. ఈ ఏడాది పది రోజుల ముందుగా సంతలో కొనుగోలుదారులతో కిటకిటలాడింది. చీడికాడ, పాడేరు, అనంతగిరి, హుకుంపేట మండలాలకు చెందిన 80 గిరిజన గ్రామాలకు ఏకైక సంత కోనాం కావడంతో అధిక శాతం గిరిజనులు తరలివచ్చారు. ఏజెన్సీలో పండే గుమ్మడికాయలు, చిక్కుడు, అల్లం విక్రయాలు అధికంగా జరిగాయి.



మాట్లాడుతున్న సీడీసీ చైర్మన్ మజ్జి తాతబాబు

చెరకు తరలింపుపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

ఎం.కె.వల్లాపురం (మాడుగుల రూరల్), జనవరి 4 : గోవాడ సుగర్ ఫ్యాక్టరీ పరిధిలో చెరకు కాటాల నుంచి ఫ్యాక్టరీకి సకాలంలో చెరకు తరలించాలని సీడీసీ చైర్మన్ మజ్జి తాతబాబు అన్నారు. గురువారం ఎం.కె.వల్లాపురం చెరకు కాటా వద్ద ప్రస్తుతం చెరకు తోలకాలు, పర్మిట్లు పలు అంశాలపై పరిస్థితులను ఫ్యాక్టరీ సీడీవో ఇ.ఎం.కె.రెడ్డికి మజ్జి తాతబాబు వివరించారు. అనంతరం సీడీసీ చైర్మన్ తాతబాబు విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుతం చెరకు తోలకాలపై రైతులు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని అన్నారు. చెరకు తోలకాలు, పర్మిట్లు సకాలంలో అందజేసి రైతులకు చేయూతనివ్వాలని చెప్పారు. చెరకు తోలకాలు వేగవంతం కావడంతో కాటాల నుంచి గోవాడ సుగర్ ఫ్యాక్టరీకి చెరకు సరఫరా చేసే లారీల సంఖ్య కూడా పెంచాలని లేకుంటే త్వరితగతిన చెరకు సరఫరా కాక క్రషింగ్‌కి అంతరాయంతోపాటు చెరకు కాటాలు వద్ద ఎండిపోయే అవకాశం ఉందన్నారు. సమావేశంలో డైరెక్టర్లు నాయుడు, పేరపు కొండబాబు, తదితరులు పాల్గొన్నారు..

సినిమా గైడ్

సాయిసిరీమేక్స్	ఒక్క క్షణం
శ్రీసాయిలక్ష్మి	2 కంట్రీస్
సాయిలక్ష్మి(ఏసీ)	ఎంసీఏ
పూర్ణ	హలో

రక్తదాన శిబిరానికి విశేష స్పందన

చోడవరం టౌన్, జనవరి 4 : పట్టణంలోని ప్రేమ సమాజం నూతన భవనంలో గురువారం జరిగిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. విశ్వనాథ్ టైప్ ఇనిస్టిట్యూట్, ఫోరం ఫర్ బెటర్ చోడవరం ఆధ్వర్యంలో ఏ.ఎస్. రాజా బ్లడ్ బ్యాంకు సౌజన్యంతో నిర్వహించిన ఈ శిబిరంలో 56 మంది రక్తదానం చేశారు. అనంతరం నిర్వాహకులు రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేశారు.


రక్తదాతకు పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది


రికార్డులు పరిశీలిస్తున్న సర్వశిక్షాభియాన్ డీడీ పార్వతీదేవి

అక్రమాలు జరిగితే సహించేది లేదు

- మెనూ ప్రకారం భోజనం పెట్టాల్సిందే
- సర్వశిక్షాభియాన్ డీడీ పార్వతీదేవి

రోలుగుంట, జనవరి 4 : ప్రభుత్వం రూపొందించిన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించకపోతే చర్యలు తప్పవని సర్వశిక్షాభియాన్ డిప్యూటీ డైరెక్టర్ పార్వతీదేవి హెచ్చరించారు. గురువారం ఆమె రోలుగుంట కేజీబీవీని సందర్శించిరికార్డులు పరిశీలించారు. విద్యాలయంలో జరుగుతున్న అక్రమాలపై గతంలో రోలుగుంటకు చెందిన రామారావు మాస్టారు ఫిర్యాదు చేయడంతో ఆమె విచారణ చేపట్టారు. బాలికలకు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా.. లేదా.. విద్యాలయం నిర్వాహణ ఎలా ఉంది, విద్యార్థినులకు అందిస్తున్న మౌలిక సదుపాయాలు తదితర అంశాలపై ఆరాతీశారు. అనంతరం బాలికలతో ప్రత్యేకంగా సమావేశమై సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. విచారణపై నివేదిక ఉన్నతాధికారులకు అందిస్తామని ఆమె చెప్పారు. కాగా విద్యాలయంలో మెనూ ప్రకారం పాటించడం లేదని, మౌలిక సదుపాయాలులో కూడా నిర్లక్ష్యంగా ఉంటున్నారని కమిటీ సభ్యులు ఆరోపించారు.


సీసీ రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగు నీరు

కొండపాలెంలో
సీసీ రోడ్డుపై మురుగు

కొండపాలెం (బుచ్చెయ్యపేట), జనవరి 4 : కొండపాలెం గ్రామంలో డ్రైనేజీలు లేకపోవడంతో సీసీ రోడ్లపై మురుగు నీరు ప్రవహిస్తోంది. దీంతో దోమలు వ్యాప్తి చెంది ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. అంతే కాదు రాకపోకలకు కూడా అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా రామాలయం వీధిలో పరిస్థితి మరీ దారుణంగా ఉంది. కాలువ లేకపోవడంతో ఇళ్లల్లోని వాడుక నీరంతా రోడ్డుపైనే ఉంటోంది. దీంతో రహదారి దుర్గంధపూరితంగా మారి దుర్వాసన వస్తోంది. తక్షణమే పాలకులు, అధికారులు స్పందించి డ్రైనేజీల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

బీఎన్ రోడ్డులో వంతెన పనులు ప్రారంభం

బుచ్చెయ్యపేట, జనవరి 4 : భీమునిపట్నం-నర్సీపట్నం (బీఎన్) రోడ్డులో బూదిరెడ్లపాలెం వద్ద వంతెన నిర్మాణ పనులు ఎట్టకేలకు ప్రారంభమయ్యాయి. 2014లో వచ్చిన భారీ వర్షాలకు ఇక్కడి వంతెన దెబ్బతినడంతో రోడ్డుపై రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. ఈ నేపథ్యంలో నూతన వంతెన నిర్మించాలని వాహనచోదకులు పలుమార్లు చేసిన వినతులకు స్పందించిన ప్రభుత్వం గత ఏడాది రూ. 34 లక్షలు మంజూరు చేసి, టెండర్లు ఖరారు చేసింది. దీంతో కాం ట్రాక్టర్ పనులు ప్రారంభించారు. ముందుగా సైడ్ డైవర్షన్ రోడ్డు ఏర్పాటు చేశారు. కాగా నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేస్తామని ఆర్అండ్బీ అధికారులు తెలిపారు.


వంతెన పనుల కోసం వేసిన డైవర్షన్ రోడ్డు


స్వామి మందిరం

వరాహ లక్ష్మీ నరసింహస్వామికి ప్రత్యేక పూజలు

అంభేరుపురం (చోడవరం రూరల్), జనవరి 4 : మండలంలోని అంభేరుపురం గ్రామంలోని పామువారి వీధిలో వరాహ లక్ష్మీనరసింహస్వామి విశేష ఆరాధన పూజ బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. అరటి బొందలు, వరి పనలతో స్వామి మందిరం ఏర్పాటు చేసి అందంగా అలంకరించారు. అనంతరం భక్తులు పూజలు జరిపి, భక్తి గీతాలు, భజనలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో అంభేరుపురం, నర్సాపురం, జి. జగన్నాథపురం, వెంకన్నపాలెం, రాయపురాజుపేట, వాడ్రాపల్లి గ్రామాలకు చెందిన 200 మంది అప్పన్న భక్తులతో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

లక్ష్మీపురంలో 'చెంబు' శవయాత్ర

లక్ష్మీపురం (చోడవరం రూరల్), జనవరి 4 : మండలంలోని లక్ష్మీపురం, ఖండిపల్లి, లక్కవరం గ్రామాల్లో గురువారం బహిరంగ మల విసర్జన మానాలంటూ పాఠశాలల విద్యార్థులు నిచ్చెనపై పాడెకట్టి చెంబు శవయాత్ర నిర్వహించారు. గ్రామాల్లోని వీధుల్లో తిరుగుతూ బహిరంగ విసర్జన మానాలని, రోగాలు దరి చేయకుండా పరిశుభ్రత పాటించాలని వినూత్నంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.


చెంబుకి శవయాత్ర నిర్వహిస్తున్న విద్యార్థులు

మరుగుదొడ్ల నిర్మాణాలపై ర్యాలీలు


చోడవరంలో ర్యాలీ చేస్తున్న జూనియర్ కళాశాల విద్యార్థులు

చోడవరంటౌన్, జనవరి 4 : జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ మోహనరావు ఆధ్వర్యంలో ప్రధాన రహదారుల్లో ఐఎస్ఎల్ నిర్మాణాలు, స్వచ్ఛ భారత్ నినాదాలు చేస్తూ.. ర్యాలీ జరిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్. కో ఆర్డినేటర్లు జి. రాంబాబు, ఎ.మురళీ, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు కూడా కళాశాల నుంచి నర్సయ్యపేట గ్రామంలో జరిగే జన్మభూమి కార్యక్రమం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఐ. విజయ్బాబు, వైస్ ప్రిన్సిపాల్ దుడ్డు శ్రీనివాసరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్లు ఆడారి అర్జున, అప్పారావు, పద్మ, తదితరులు పాల్గొన్నారు.


శిబిరం వద్ద బారులు తీరిన రోగులు

650 మందికి వైద్య పరీక్షలు

సీతయ్యపేట (బుచ్చెయ్యపేట), జనవరి 4 : సీతయ్యపేట ఉన్నత పాఠశాలలో గురు వారం సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం జరిగింది. అనిల్ నీరుకొండ ఆస్పత్రి వైద్యులు 650 మంది రోగులకు వైద్య పరీక్షలు చేసి, 150 మందికి వివిధ శస్త్ర చికిత్సకు ఎంపిక చేశారు. శిబిరాన్ని ఉన్నత పాఠశాల హెచ్ఎం కోటేశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు గోకివాడ కోటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు వజ్రపు శ్రీను, డేగెల అచ్చింనాయుడు, సమరసత సేవా ఫౌండేషన్ చోడవరం ఇన్చార్జి చారి, మండల కన్వీనర్ గోకివాడ పోతురాజునాయుడు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం


అధ్యాపకులు, విద్యార్థుల ర్యాలీ

పరిశుభ్రతపై ర్యాలీ

వడ్డాది (బుచ్చెయ్యపేట), జనవరి 4 : పరిశుభ్రతతో అంటువ్యాధులను అదుపు చేయవచ్చునని స్థానిక జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకరరావు చెప్పారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా కళాశాల విద్యార్థులు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలపై గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహిరంగ మలవిసర్జన రహిత సమాజంతో అంటువ్యాధులను అరికట్టవచ్చునన్నారు. అర్హులంతా ఐఎస్ఎల్ నిర్మాణాలు చేపట్టి, స్వచ్ఛాంధ్రప్రదేశ్ సాధనకు సహకరించాలని కోరారు.


భవిత కేంద్రంలో బ్రెయిలీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

ఘనంగా బ్రెయిలీ జయంతి

చోడవరం టౌన్, జనవరి 4 : స్థానిక భవిత కేంద్రంలో దివ్యాంగులు, వారి తల్లి దండ్రులసమక్షంలో గురువారం లూయిస్ బ్రెయిలీ జయంతివేడుకలునిర్వహించారు. రీసోర్స్ ఉపాధ్యాయుడు బీశెట్టి రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా స్థానిక ప్రాథమిక పాఠశాల హెచ్ఎం టివి.రమణ, వైఎన్వివిఎన్. మురళీ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ భవిత కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలు దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రీసోర్స్ ఉపాధ్యాయులు టి. సరస్వతిదేవి, తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతులకు బోనస్

సీతయ్యపేట (బుచ్చెయ్యపేట), జనవరి 4 : విశాఖ డెయిరీ పథకాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ మాజీ సభ్యుడు గోకివాడ కోటేశ్వరరావు తెలిపారు. గురువారం ఆయన సీతయ్యపేట గ్రామంలో వంద మంది రైతులకు రూ.1.50 లక్షల బోనస్, పశు దాణా గిన్నెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు వజ్రపు శ్రీను, డెయిరీ మేనేజర్ గణేష్కుమార్, సూపర్వైజర్ అప్పారావు, ఎంపీసీఎస్ అధ్యక్షుడు తాళ్లపురెడ్డి అప్పలనాయుడు, నందారపు రాజు, కరణం నాగేశ్వరరావు, కార్యదర్శి పిల్లా నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.